సాహిత్య కుసుమం

S.E.P. - 2024

I Semester Telugu Textbook for B.A. (General)

ప్రధాన సంపాదకులు

ఆచార్య కె. ఆశాజ్యోతి

అధ్యక్షులు, తెలుగు అధ్యయన శాఖ

బెంగళూరు విశ్వవిద్యాలయం

జ్ఞానభారతి ప్రాంగణం

బెంగళూరు - 560 056

సాహిత్య కుసుమం

S.E.P.-2024

I Semester Telugu Textbook for B.A. (General)

ప్రధాన సంపాదకులు

ఆచార్య కె. ఆశాజ్యోతి

అధ్యక్షులు, తెలుగు అధ్యయన శాఖ

బెంగళూరు విశ్వవిద్యాలయం

జ్ఞానభారతి ప్రాంగణం

బెంగళూరు - 560 056

SAAHITYA KUSUMAM: A Prescribed Telugu Textbook for I Semester B.A. (General) Degree Classes, Chief Editor: Prof. K. Asha Jyoti, Chairperson, Department of Studies in Telugu, Bangalore University; Published by Bangalore University, Bengaluru; pp.x + 98

© బెంగళూరు విశ్వవిద్యాలయం

ప్రథమ ముద్రణ: 2024

ప్రధాన సంపాదకులు:

ఆచార్య కె. ఆశాజ్యోతి

అధ్యక్షులు, తెలుగు అధ్యయన శాఖ

బెంగళూరు విశ్వవిద్యాలయం

జ్ఞానభారతి, బెంగళూరు-560056

ప్రకాశకులు :

నిర్దేశకులు

ప్రసారాంగ, మరియు ముద్రణాలయ విభాగం

బెంగళూరు విశ్వవిద్యాలయం

జ్ఞానభారతి, బెంగళూరు - 560056

ముద్రణ:

బెంగళూరు విశ్వవిద్యాలయం, జ్ఞానభారతి ప్రాంగణం, బెంగళూరు-560056

ఉపాధ్యక్షులవారి మాట

కర్ణాటక ప్రభుత్వం యొక్క కొత్త రాష్ట్రీయ విద్యా విధానం-2024 అభ్యాస ఫలితాలు మరియు విజయాల సమతుల్యతను నొక్కి చెబుతుంది. కళలు మరియు శాస్త్రాలు, వాణిజ్యం, స్వచ్ఛమైన విద్యా కార్యకలాపాలు, వృత్తిపరమైన విద్య మరియు పాఠ్యేతర కార్యకలాపాల మధ్య పరిపూర్ణమైన సంబంధం ఉండాలనేది దీని ప్రధాన ఆకాంక్ష. విద్యా వ్యవస్థలో మరియు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో భాషలు కీలక పాత్ర పోషిస్తాయని కొత్త విద్యా విధానం గుర్తించింది. మారుతున్న ప్రాంతీయ, జాతీయ మరియు ప్రపంచ దృగ్విషయాలకు అనుగుణంగా విద్యా నమూనాను రూపొందించడం దీని ప్రాథమిక లక్ష్యం. సమకాలీన సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులను బలమైన వ్యక్తులుగా తీర్చిదిద్దాలనేది ఆశ.

బెంగళూరు విశ్వవిద్యాలయం పాఠ్యాంశాలు, పాఠాల అభ్యాసం మరియు అభ్యాసం యొక్క మూల్యాంకనంలో ఆవిష్కరణలను అవలంబించింది. విద్యార్థులను చురుగ్గా ఉండేలా ప్రోత్సహించడానికి, విద్యావ్యవస్థలో పురోగతికి పూర్తి స్వేచ్ఛ, సమానత్వంగా స్వీకరించడానికి ప్రోత్సహించింది. భావవ్యక్తీకరణ నైపుణ్యాలతో పాటు వివిధ విభాగాల అనుసంధానం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించడం, తెలుగు గ్రంథాలు నాలుగు మరియు నాలుగు సంవత్సరాల మల్టీడిసిప్లినరీ డిగ్రీ కోర్సులలో కమ్యూనికేషన్‌తో పాటు భాష, సాహిత్యం, సంస్కృతి మరియు విలువలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

B.A. (General) డిగ్రీ కోర్సుల మొదటి నాలుగు సెమిస్టర్లలో భాష మరియు సాహిత్యం బోధించేటప్పుడు విషయ ప్రధానమైన పాఠ్య గ్రంథాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ పాఠ్య గ్రంథాలు తయారు చేయడానికి పూనుకొనడం జరిగింది. సంబంధిత కోర్సులకు పాఠ్య రచన చేస్తున్నప్పుడు మానవీయ విలువలు, సామాజిక సమస్యలపై అవగాహన కలిగించే సాహిత్యం కంటే అంశాలను దృష్టిలో ఉంచుకుని పాఠ్య రచన రూపొందించే ప్రయత్నం జరిగింది. భాషా అధ్యయనంలో విద్యార్థుల నైపుణ్యానికి ప్రాధాన్యత ఉంటుంది. పాఠ్య ప్రణాళికా సంఘం నిర్ణయంతో, సంపాదకుల కృషితో పాఠ్య గ్రంథాలను సిద్ధం

చేసింది. ప్రస్తుతం మొత్తం ప్రణాళికకు ఎడిటర్-ఇన్-చీఫ్‌గా పని చేస్తున్న తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులు ఆచార్య కె. ఆశాజ్యోతి గారు. వివిధ డిగ్రీలకు, ఐచ్ఛిక తెలుగు, ఓపెన్-ఛాయిస్ తెలుగును సిద్ధంచేశారు. తెలుగేతరులకు తెలుగు నేర్పే ప్రయత్నం జరుగుతోంది. ఆచార్య ఆశాజ్యోతిని మరియు అధ్యయన మండలి సభ్యులు ఆచార్య ఎం.రామనాథం నాయుడు, ఆచార్య వై. రెడ్డిశ్యామల, ఆచార్య, ఎన్.వి. కృష్ణారావు, డా॥ డి.కె. ప్రభాకర్‌లను అభినందిస్తున్నాను.

రాష్ట్రీయ విద్యా విధానంలో రూపొందించిన ఈ పాఠ్య గ్రంథాలను తక్షణమే ముద్రించి తీసుకురావడం హర్షణీయం. ప్రసారాంగ సంచాలకులు ఆచార్య సి. నాగభూషణ మరియు బెంగళూరు విశ్వవిద్యాలయ ముద్రణాలయ సిబ్బందిని అభినందిస్తున్నాను.

ప్రొ॥ డా॥ జయకర ఎస్.ఎం.
ఉపాధ్యక్షులు
బెంగళూరు విశ్వవిద్యాలయం
బెంగళూరు-560056

సంచాలకులవారి మాట

అధ్యయన మండలి మరియు పరిశీలనా సంఘం సిఫారసుల మేరకు కొత్త రాష్ట్రీయ విద్యా విధానానికి అనుగుణంగా స్నాతకోత్తర తరగతుల కోసం బెంగళూరు విశ్వవిద్యాలయం భాషా పాఠాలు, ఐచ్ఛిక తెలుగు మరియు శిక్షణ తెలుగు పాఠ్య పుస్తకాలను తెలుగు అధ్యయన శాఖ సిద్ధం చేసింది.

ప్రస్తుతం బి.ఏ., (జనరల్) తెలుగు భాషా పాఠ్యపుస్తకం తయారుచేసి ప్రచురణకు పంపడమైంది. దీని తయారీలో మార్గదర్శకత్వం వహించిన అధ్యయన మండలి (బోర్ట్ ఆఫ్ స్టడీస్) అధ్యక్షులు ఆచార్య కె. ఆశాజ్యోతిగారు మరియు మోడరేటర్‌గా వ్యవహరించిన అధ్యయన మండలి సభ్యులు ఆచార్య ఎం. రామనాథం నాయుడు, ఆచార్య వై. రెడ్డి శ్యామల, ఆచార్య, ఎన్.వి.కృష్ణారావు, డా॥ డి.కె. ప్రభాకర్ లకు ధన్యవాదాలు. ప్రచురణ ప్రతిని సిద్ధం చేసి విద్యార్థులకు నేర్చుకునే అవకాశం కల్పించిన సంపాదకులకు, తమ విలువైన రచనలను ఉపయోగించుకోవడానికి అనుమతినిచ్చిన రచయితలందరికీ నా ధన్యవాదాలు. ఈ రచనను ఇంత వేగంగా ముద్రించడానికి అనుమతించిన ఉపకులపతి ఆచార్య జయకర ఎస్.ఎం. గారికి మరియు ముద్రణాలయ సిబ్బందికి నా ధన్యవాదాలు,

ఆచార్య సి. నాగభూషణ
సంచాలకులు, ప్రసారాంగ & ప్రచురణాలయం
బెంగళూరు విశ్వవిద్యాలయం, బెంగళూరు-560056

ఆచార్య కె. ఆశాజ్యోతి
శాఖాధ్యక్షులు, తెలుగు అధ్యయన శాఖ
బెంగళూరు విశ్వవిద్యాలయం
జ్ఞానభారతి, బెంగళూరు – 560056

ముందుమాట

బెంగళూరు విశ్వవిద్యాలయం డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం బి.ఏ., (జనరల్) కోర్సు చేస్తూ, తెలుగు రెండవ భాషగా ఎన్నుకున్న విద్యార్థులకు తెలుగు పాఠ్యాంశాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. పాఠ్య ప్రణాళికా సంఘం విద్యార్థుల కోసం నిర్దేశించిన ప్రాచీన సాహిత్యం, ఆధునిక కవిత్వం మొదటి సెమిస్టర్‌లోని పాఠ్యాంశాలు. పైన సూచించిన కోర్సు విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పాఠ్యపుస్తకం "సాహిత్య కుసుమం".

ఈ "సాహిత్య కుసుమం"లోని మొదటి భాగమైన 'ప్రాచీన సాహిత్యం'లో నన్నయ ఆంధ్రమహాభారతంలోని 'యయాతి చరిత్ర', తిక్కన ఆంధ్రమహాభారతం లోని 'శల్యసారథ్యం', ఎర్రన ఆంధ్రమహాభారతంలోని 'సావిత్రి సత్యవంతుని వివాహం' గురించి సంక్షిప్తంగా పరిచయం చేయడం జరిగింది. రెండవ భాగమైన 'ఆధునిక కవిత్వం'లో గుర్రం జాషువా గారి 'శ్మశానవాటి', 'శిశువు' అనే కవితా ఖండికలు, వేదుల సత్యనారాయణశాస్త్రి గారి 'కాంక్ష', ఆరాధన', శివసాగర్‌గారి "నరుడో భాస్కరుడా', 'నాచెల్లీ చెంద్రమ్మ', జయప్రభ రచించిన 'చూపులు', 'పైటని తగలెయ్యాలి', 'అమ్మమ్మ స్వగతం' అనే కవితలను పరిచయం చేయడం జరిగింది. ఈ పాఠ్యాంశాలతో పాటు వ్యాకరణంలో భాగంగా సంధులను పొందుపరచడం జరిగింది.

ఆచార్య కె. ఆశాజ్యోతి
శాఖాధ్యక్షులు, తెలుగు అధ్యయన శాఖ
బెంగళూరు విశ్వవిద్యాలయం
జ్ఞానభారతి, బెంగుళూరు – 560056

సాహిత్య కుసుమం

విషయ సూచిక

బి.ఏ. (జనరల్) సెమిస్టర్ – 1

I. ప్రాచీన కవిత్వం

1. యయాతి చరిత్ర – శ్రీనాథుడు 1
2. శల్యసారథ్యం – తిక్కన 22
3. సావిత్రి సత్యవంతుని వివాహం – ఎర్రన 39

II. ఆధునిక కవిత్వం

1. శ్మశానవాటి, శిశువు – గుర్రం జాషువా 57
2. కాంక్ష, ఆరాధన – వేదుల సత్యనారాయణశాస్త్రి 63
3. నరుడో భాస్కరుడా, నా చెల్లీ చెంద్రమ్మ–శివసాగర్ 68
4. చూపులు, పైటని తగలెయ్యాలి – జయప్రభ 85
5. అమ్మమ్మ స్వగతం – జయప్రభ 87

సంధులు

అకార సంధి, ఇకార సంధి, ఉకార సంధి, యడాగమ సంధి, ఆమ్రేడిత, గసడదవాదేశ సంధి, ద్విరుక్తటకార సంధి మరియు త్రికసంధులు 91

I. ప్రాచీన సాహిత్యం

1. యయాతి చరిత్ర

(ఆంధ్రమహాభారతం-ఆది పర్వము-తృతీయాశ్వాసము 97వ పద్యం నుండి 202వ పద్యం వరకు)

కవి పరిచయం:

నన్నయ తెలుగు సాహిత్యానికి శ్రీకారం చుట్టిన ఆదికవి. సంస్కృతంలో వేదవ్యాస ప్రణీతమయిన మహాభారతాన్ని తెలుగులోనికి అనువాదాన్ని ప్రారంభించిన ఋషికల్పుడు. క్రీ.శ.11వ శతాబ్దంలో రాజమహేంద్రవరం రాజధానిగా వేంగీదేశాన్ని పాలించిన రాజరాజ నరేంద్రుని ఆస్థానకవి. అవిరళ జపహోమతత్పరుడు. నిత్యసత్యవచనుడు, ఉభయ భాషా కావ్యరచనా శోభితుడు, సనాతన ధర్మాన్ని, భారతీయ సంస్కృతిని పునరుద్ధరించడానికి వ్యాస భారతానువాదాన్ని మొదలు పెట్టిన మహాకవి.

నారాయణభట్టు తోడ్పాటునందించగా నన్నయభట్టు మహాభారత రచనకు ఉపక్రమించాడు. భారతంలోని 18 పర్వాలలో నన్నయ ఆది, సభాపర్వాలను, అరణ్యపర్వంలో కొంతభాగాన్ని రచించగా, మిగిలిన దానిని తిక్కన, ఎఱ్ఱన పూర్తిచేశారు. భారతానువాదం చేసిన ఈ ముగ్గురు కవులను 'కవిత్రయం' అంటారు.

నన్నయ భారతానువాదభాగంతోపాటు ఇంద్ర విజయం, చాముండికా విలాసం అనే కావ్యాలను, 'ఆంధ్రశబ్దచింతామణి' అనే వ్యాకరణ గ్రంథాన్ని, 'లక్షణసారం' అనే ఛందో గ్రంథాన్ని రచించాడని ప్రతీతి. కాని వీనిలో 'ఆంధ్ర శబ్దచింతామణి' తప్ప తక్కినవి దొరకడం లేదు.

నన్నయకు 'ఆదికవి, వాగనుశాసనుడు' అనే బిరుదులు ఉన్నాయి. ప్రసన్న కథాకవితార్థయుక్తి, అక్షరరమ్యత, నానారుచిరార్థసూక్తి నిధిత్వము అనేవి తన

కవితాగుణాలుగా నన్నయ చెప్పుకున్నాడు. నన్నయ కవిత్వంలో 'ఉభయ వాక్ప్రౌఢి' ఉంటుందని శ్రీనాథుడు మెచ్చుకున్నాడు.

ప్రస్తుత పాఠ్యభాగమైన 'యయాతి చరిత్ర' నన్నయ రచించిన మహాభారతం-ఆది పర్వం-తృతీయాశ్వాసం నుండి గ్రహింపబడింది. వర్ణాశ్రమ ధర్మాలను సంరక్షిస్తూ పుణ్యవర్తనుడై భూమండలాన్ని ఏలిన ఆ యయాతి మహారాజు బ్రాహ్మణోత్తముడైన శుక్రుడి కూతురైన దేవయానిని భార్యగా ఎట్లా చేసికొన్నాడో తెలియజేసేదే ఈ పాఠ్యాంశం.

యయాతి మహారాజు చరిత్రము

తే. వర్ణధర్మముల్ గాచుచు వసుధ యెల్ల
ననఘచరితుఁ డై యేలిన యయ్యయాతి
భూసురోత్తమ! భార్గవపుత్త్రి యైన
దేవయానిని దా నెట్లు దేవిఁ జేసె? 97

తే. విపులతేజంబునను దపోవీర్యమునను
జగదనుగ్రహనిగ్రహశక్తియుక్తుఁ
డయినయట్టి యయాతికి నలిగి యేమి
కారణంబున శాపంబు కావ్యుఁ డిచ్చె? 98

వ. మఱియు నస్మద్వంశకరం డయిన యయాతిచరితంబు విన వలతుం జెప్పు
మని యడిగిన వానికి వైశంపాయనుం డిట్లనియె. 99

క. మనుజాధిప! వృషపర్వుం
డను దానవపతికి శుక్రుఁ డాచార్యుం డై
యనిమిషవిరోధులకుఁ బ్రియ
మొనరించుచు వివిధ విధినయోపాయములన్. 100

క. దేవాసుర రణమున గత
జీవితు లగు నసురవరులఁ జెచ్చెర మృతసం
జీవని యను విద్యఁ బున
ర్జీవులఁగాఁ బ్రతిదినంబుఁ జేయుచు నుండెన్. 101

వ. దాని నెఱింగి దేవతలెల్ల నతి భీతు లై యసురుల నోర్వ నోపక శుక్రువలన
మృతసంజీవని వడసి తేనోపునట్టి మహాసత్త్వుం డెవ్వం డగునో యని విచారించి
బృహస్పతిపుత్త్రుండయిన కచునికడకుం జని యిట్లనిరి. 102

క. పోరను మృతసంజీవని,
కారణమున నిహతు లయ్యుఁ గా రసురవరుల్
వారల నోర్వఁగ మన కతి
భారము దుర్వారవీర్యబలయుతు లగుటన్. 103

క. మనపక్షంబున వా ర
ద్దనుజులచే నిహతు లయ్యుఁ దగ మృతసంజీ
వని లేమిఁ జేసి యమసా
దనమున కరుగుదురు వీర్యదర్పితు లయ్యున్. 104

క. కావున మృతసంజీవనిఁ
దేవలయును శుక్రువలన ధృతిఁ బడసి తప
శ్శ్రీవిభవ! దాని బలమునఁ
గావంగావలయు సురనికాయబలంబున్. 105

క. బాలుండవు, నియమవ్రత
శీలుండవు, నిన్నుఁ బ్రీతిఁ జేకొని, తద్వి
ద్యాలనాదానముఁ గరు
ణాలయుఁ డై చేయు నమ్మహాముని నీకున్. 106

వ. 'దుహితృస్నేహంబునం జేసి యద్దేవయాని పలుకులు శుక్రుం డతిక్రమింపండు
గావున నీనేర్చువిధంబున దాని చిత్తంబు వడసి శుక్రు నారాధించిన నీ కిష్టసిద్ధి
యగు'నని దేవతలు ప్రార్థించి పంచినం, గచుండును దేవహితార్థంబు వృషపర్వు
పురంబునకుం జని యచ్చట వేదాధ్యయనశీలుం డయి సకలదైత్యదానవ
గణోపాధ్యాయుం డయి యున్న శుక్రుం గని నమస్కరించి యి ట్లనియె. 107

క. ఏను గచుం డనువాఁడ, మ
హానియమసమన్వితుఁడ, బృహస్పతిసుతుఁడన్,

మానుగ వచ్చితి నీకును
భానునిభా! శిష్యవృత్తిఁ బని సేయంగన్. 108

వ. అనిన నమ్మునికుమారుని సుకుమారత్వంబును, వినయ ప్రియవచన మృదుమధురత్వంబును, ననవరత నియమవ్రత ప్రకాశిత ప్రశాంతత్వంబునుం జూచి శుక్రుం డతిస్నేహంబున 'వీనిం బూజించిన బృహస్పతిం బూజించిన యట్ల' యని యభ్యాగతపూజల వాని సంతుష్టుంగాఁ జేసి శిష్యుంగాఁ జేకొని యున్నంత, నక్కచుండు. 109

సీ. పని యేమి పంచినఁ బదపడి చేసేద
నకనక తన్ బంచిన యాక్షణంబ
చేయుచు నిజగురు చిత్తవృత్తికిఁ గడు
ననుకూలుఁ డై వినయంబుతోడ
మనమునఁ జెయ్వుల మాటలభక్తి నే
కాకారుఁ డై, మఱి యంతకంటె
దేవయానికి సువిధేయుఁ డై ప్రియహిత
భాషణములఁ బుష్పఫలవిశేష

ఆ. దానములను సంతతప్రీతిఁ జేయుచు,
నివ్విధమునఁ బెక్కులేండ్లు నిష్ఠ
గురుని గురుతనూజఁ గొలిచి యయ్యిరువుర
నెమ్మి వడసెఁ దనదునేర్పుపేర్మి. 110

వ. ఇట్లు గురుశుశ్రూషాకౌశలంబునఁ గచుండు శుక్రునకుం బ్రియశిష్యుం డై యున్న నెఱింగి, దానవులు సహింపనోపక బృహస్పతితోడి యలుకనక్కచు నొక్కనాఁడు హోమధేనువులం గాచుచు వనంబున నేకతంబ యున్న వాని వధియించి, విశాల సాలస్కంధంబున బంధించి చని; రంత నాదిత్యుం డస్తగిరి శిఖరగతుంగుడు మగుడి హోమధేనువు లింటికి వచ్చిన, వానితోడన కచుండు రాకున్న, దేవయాని తనమనంబున మలమల మఱుంగుచుం బోయి తండ్రి కిట్లనియె. 111

ఉ. వాఁడిమయూఖముల్ గలుగువాఁ డపరాంబుధిఁ గ్రుంకె, ధేనువుల్
నేఁ డిట వచ్చె నేకతమ, నిష్ఠమెయిన్ భవదగ్నిహోత్రముల్
పోఁడిగ వేల్వఁగాఁ బడియెఁ బ్రొద్దును బోయెఁ, గచుండు నేనియున్
రాఁడు, వనంబులోన మృగరాక్షసపన్నగబాధ నొందెనో! 112

కచుండు దానవహతుం డై మృతసంజీవనిచే బ్రదుకుట

వ. అనిన విని శుక్రుండు దనదివ్యదృష్టి నసురవ్యాపాదితుం డైన కచుం గని, వానిం దోడ్కొని తేర మృతసంజీవనిం బంచిన, నదియును బ్రసాదం బని యతి త్వరితగతిం జని, విగతజీవుం డయిన కచు నప్పుడ సంజీవితుం జేసి తోడ్కొని వచ్చినం జూచి శుక్రుండును దేవయానియు సంతసిల్లి యున్నంతఁ, గొన్నిదినంబులకు వెండియు నొక్కనాఁడు. 113

క. అడవికిఁ బువ్వులు దేరఁగ
వడి నరిగినకచునిఁ జంపి, వారక దనుజుల్
పొడవు సెడఁ గాల్చి, సురతోఁ
దడయక యబ్బూది శుక్రుఁ ద్రావించి రొగిన్. 114

వ. శుక్రుండును సురాపానమోహితుం డయి యున్నఁ, దొల్లింటియట్ల దేవయాని గచుం గానక దుఃఖిత యై 'నేఁడును గచుండు రాక మసలె; నసురులచేత నిహతుండ య్యెఁ గావలయు' నని శోకించిన దానిం జూచె శుక్రుండి ట్లనియె. 115

క. వగవక సంజీవని పెం
పగణిత గర్వమున నసురు లా కచుతోడం
బగఁ గొని చంపెద; రాతఁడు
సుగతికిఁ జనుఁగాక; యేల శోకింపంగన్? 116

వ. అనిన దేవయాని యి ట్లనియె. 117

మ. మతిలోకోత్తరుఁ డైన యంగిరసుమన్మం, డాశ్రితుం, డాబృహ
స్పతికింబుత్త్రుఁడు, మీకు శిష్యుడు, సురూప బ్రహ్మచర్యాశ్రమ

వ్రత సంపన్నుఁ, డకారణంబ దనుజవ్యాపాదితుం డైన న
చ్యుతధర్మజ్ఞ! మహాత్మ! యక్కచున కే శోకింప కె ట్లుండుదున్. 118

వ. 'వానిం జూచి కాని కుడువనొల్ల' నని దేవయాని యేడ్చుచున్నఁ, బెద్దయుం బ్రొద్దునకుఁ బ్రసన్నుం డై శుక్రుండు దనయోగదృష్టిం జూచి లోకాలోక పర్యంతభువనాంతరంబునఁ గచుం గానక సురాసమ్మిశ్ర భస్మ మయుం డై తనయుదరంబున నున్న యక్కచుం గని, సుర సేసిన దోషంబును, నసురులు సేసిన యపకారంబును నెఱింగి. 119

ఆ. మొదలి పెక్కు జన్మములఁ బుణ్యకర్మముల్,
పరఁగఁ బెక్కుసేసి పడయఁబడిన
యట్టి యెఱుక జనుల కాక్షణ మాత్రన
చెఱుచు మద్యసేవ సేయ నగునె? 120

క. భూసురు లాదిగఁ గల జను
లీసుర సేవించిరేని యిది మొదలుగఁ బా
పాసక్తిఁ బతితు లగుదురు;
చేసితి మర్యాద; దీనిఁ జేకొనుఁడు జనుల్. 121

వ. అని శుక్రుండు సురాపానంబు మహాపాతకంబుగా శపియించి, తన యుదరంబున నున్న కచు నప్పుడ సంజీవితుం జేసిన, నంద యుండి కచుండు శుక్రున కి ట్లనియె. 122

క. తనువును జీవము సత్త్వం
బును బడసితి నీ ప్రసాదమున; నీయుదరం
బనఘా! వెలువడు మార్గం
బొనరింపుము నాకు భూసురోత్తమ! దయతోన్. 123

వ. అనిన 'నాయుదరంబుభేదిల్లినంగాని యిమ్మునికుమారుండు వెలువడ నేరం; డుదరభేదనంబున మూర్ఛితుండ నయిన నన్ను సంజీవితుంజేయ వలయు' నని శుక్రుండు కచునకు సంజీవని నుపదేశించిన. 124

క. ఉదరభిదాముఖమున న
భ్యుదయముతో నిర్గమించె బుధనుతుఁడు కచుం
డుదయాద్రిదరీముఖమున
నుదితుం డగు పూర్ణహిమమయూఖుఁడ పోలెన్. 125

వ. అంత 126

తే. విగతజీవుఁ డై పడియున్న వేదమూర్తి
యతనిచేత సంజీవితుఁ డై వెలింగె
దనుజమంత్రి యుచ్చారణదక్షుచేత
నభిహితం బగు శబ్దంబునట్ల పోలె. 127

వ. ఇట్లతిప్రయత్నంబునఁ గచుండు శుక్రువలన సంజీవని వడసి పెద్దకాలం బుండి, యొక్కనాడు శుక్రుచేత ననుజ్ఞాతుం డయి దేవలోకంబునకుం బోవుచుండి, దేవయాని కతిప్రియపూర్వకంబునం జెప్పిన, నదియును దద్వియోగదుఃఖిత యై కచున కి ట్లనియె. 128

ఉ. 'నీవును బ్రహ్మచారివి, వినీతుఁడ, వేనును గన్యకన్; మహీ
దేవకులావతంస! రవితేజ! వివాహము నీకు నాకు మున్
భావజశక్తి నైనయది; పన్నుగ నన్నుఁ బరిగ్రహింపు సం
జీవనితోడ శుక్రుదయఁ; జేయుము నాకుఁబ్రియంబు'నావుడున్. 129

క. ఆ కచుఁ డత్యంతవిషా
దాకులుఁ డై 'లోకనింద్య మగు నర్థము నీ
వాకునకుఁ దెచ్చు టుచితమె?
నాకు సహోదరివి నీవు నాచిత్తమునన్. 130

క. గురులకు శిష్యులు పుత్త్రులు
పరమార్థమ లోకధర్మపథ మిది; దీనిం
బరికింపక యీ పలుకులు
తరుణీ! గురుపుత్త్రి! నీకుఁ దగునే పలుకన్. 131

వ. అనిన నా కచునకు దేవయాని కరం బలిగి 'నీవు నా మనోరథంబు విఫలంబుగాఁ జేసిన వాఁడవు: నీకు సంజీవని పని సేయకుండెడు' మని శాపం బిచ్చినఁ, గచుం 'డేను ధర్మపథంబుఁ దప్పనివాడను; నీ వచనంబున నాకు సంజీవని పనిచేయదయ్యేనేనియు నాచేత నుపదేశంబు గొన్నవారికిఁ బనిసేయుంగాక; మఱి నీవు ధర్మ విరోధంబు దలంచితివిగావున నిన్ను బ్రాహ్మణుండు వివాహంబు గాకుండెడు' మని దేవయానికిఁ బ్రతిశాపం బిచ్చి తత్క్షణంబ. 132

క. దేవగురునందనుం డమ
రావాసంబునకు నరిగి యమరులకును సం
జీవని యుపదేశించి, సు
ధీవినుతుఁ డొనర్చుచుండె దేవహితంబుల్. 133

వ. ఇట వృషపర్వుకూతురు శర్మిష్ఠయను కన్యక యొక్కనాడు కన్యకాసహస్రపరివృత యయి దేవయానీ సహితంబు వనంబునకుం జని, యొక్క సరోవర తీరంబునఁ దమతమ పరిధానంబులు పెట్టి జలక్రీడ లాడుచున్న, నవి సురకరువలిచేతం బ్రేరితంబు లయి కలిసిన నొండొరులం గడవఁ గొలను వెలువడు సంభ్రమంబున నక్కన్యకల న్యోన్యపరిధానంబులు వీడ్వడం గొని కట్టునెడ దేవయానిపుట్టంబు శర్మిష్ఠ గట్టిన, మఱి దాని పరిధానంబు దేవయాని పుచ్చుకొనక రోసి శర్మిష్ఠం జూచి యి ట్లనియె. 134

క. లోకోత్తరచరితుం డగు
నా కావ్యతనూజ: నీకు నారాధిత; నేఁ
బ్రాకట భూసురకన్యక;
నీకట్టిన మైల గట్ట నేర్తునె చెపుమా. 135

వ. అనిన శర్మిష్ఠ యి ట్లనియె. 136

క. మా యయ్యకుఁ బాయక పని
సేయుచు దీవించి ప్రియము సెప్పుచు నుండున్

మీయయ్య: వెండి మహిమలు
నా యొద్దన పలుక నీకు నానయు లేదే? 137

వ. 'నాకట్టిన పుట్టంబు నీకుం గట్టంగాదు గా కేమి' యని గర్వంబున నెగ్గులాడి దేవయాని నొక్క నూతం ద్రోచి, శర్మిష్ఠ కన్యకాసహస్రపరివృత యయి క్రమ్మఱి వచ్చి నిజనివాసంబున నుండెబీ నంత. 138

యయాతి నూతంబడిన దేవయాని నుద్ధరించుట

ఉ. ఆనహుషాత్మజుం డగు యయాతి యధిజ్యధనుస్సహాయుఁ డై
యానతశాత్రవుండు మృగయారసలోలనిబద్ధబుద్ధిఁ ద
త్కానన మెల్లఁ గుమ్మఱి నికామధృతశ్రముఁ డేగుదెంచె నం
దానలినాక్షి యున్న విపినాంతర కూపతటంబునొద్దకున్. 139

సీ. చనుదెంచి, యమ్మహాజనపతి జల మపే
క్షించి, యచ్చో విశ్రమించి, చూచి,
తత్కూపమున విలసత్కూలఘనవల్లి
యన్నిష్టసఖి నూఁదియున్న దాని,
గురుకుచయుగముపైఁ బరువడిఁ దొరఁగెడు,
కన్నీరు పూరించుచున్న దానిఁ,
దనసమీపమునకు జనుల యాగమనంబు
పన్నుగాఁ గోరుచునున్న దాని,

ఆ. వరుణదేవుతోడఁ గర మల్గి జలనివా
సంబు విడిచి భూస్థలంబువలని
కరుగుదేర నున్న వరుణేంద్రుదేవియ
పోనిదాని దేవయానిఁ గనియె. 140

వ. కని 'నీ వెవ్వరిదాన? విట్లేల యేకతంబ యివ్విపినాంతరకూపంబున నున్న దాన?' వనిన విని దేవయాని యెప్పుడుం దమ విహరించుచున్న యవ్వనంబునకు మృగయావినోదార్థంబు యయాతి వచ్చుటంజేసి తొల్లియుఁజూచినది కావున నాతని నెఱింగి యిట్లనియె. 141

తరలము.
అమరసన్నిభ! యేను ఘోరసురాసురాహవభూమి న
య్యమరవీరులచేత మర్దితు లైన దానవులన్ గత
భ్రములఁగాఁ దన విద్యపెంపునఁ బ్రాప్తజీవులఁ జేసి య
త్యమితశక్తిమెయిన్ వెలింగినయట్టి భార్గవుకూఁతురన్. 142

వ. 'దేవయాని యనుదానఁ బ్రమాదవశంబున నిన్నూతం బడి వెలువడ నేరకున్నదానను; న న్నుద్ధరించి రక్షింపు' మనిన నవ్విప్రకన్యకయందుఁ దద్దయు దయాళుం డై. 143

చ. జలధివిలోలవీచి విలసత్కలకాంచి సమంచితావనీ
తలవహనక్షమం బయిన దక్షిణహస్తమునం దదున్నమ
ద్గళదురుఘర్మవారికణక్రమకరాబ్జము వట్టి నూతిలో
వెలువడఁ గోమలిం దిగిచె విశ్రుతకీర్తి యయాతి ప్రీతితోన్. 144

వ. ఇట్లు దేవయాని నుద్ధరించి నిజపురంబున కరిగె; నిట దేవయానియు శర్మిష్ఠ సేసిన యెగ్గువలన విముక్తయయి తన్ను రోయుచు వచ్చుదాని ఘూర్ణిక యను పరిచారికం గని 'యేను వృషపర్వుపురంబు సొర నొల్ల; శర్మిష్ఠ చేత నా పడిన యవమానంబు మదీయ జనకున కెఱింగింపు' మని పంచిన, నదియును నతిత్వరితగతిం జని తద్వృత్తాంతం బంతయు శుక్రునకుం జెప్పిన, శుక్రుండును నాక్షణంబ వచ్చి కోప ఘూర్ణిత బాష్ప పూరితనయన యై యున్న దేవయానిం గని యిట్లనియె. 145

క. అనుపమ నియమాన్వితు లై
యనునదక్షిణలఁ గ్రతుసహస్రంబులు సే
సినవారికంటె నక్రో
ధనుఁడ గరం బధికుఁ డంద్రు తత్త్వవిధిజ్ఞుల్. 146

క. అలిగిన నలుగక, యెగ్గులు
పలికిన మఱి విననియట్ల ప్రతివచనంబుల్

వలుకక, బన్నము వడి యెడఁ
దలఁపక యు న్నతఁడె చూవె ధర్మజ్ఞుఁ డిలన్. 147

వ. 'కావున బుద్ధి గలవారికిఁ గ్రోధంబు గొనియాడం దగదుబీ శర్మిష్ఠ రాచకూఁతురు; గొండుక యది; దానితోడి దేమి ర' మ్మనిన దేవయాని యిట్లనియె. 148

క. కదు ననురక్తియు నేర్పును
గడఁకయు, గలవారి నుఱక కడవఁగ నెగ్గుల్
నొడివెదు వివేకశూన్యుల
కడ నుండెదు నంతకంటెఁ గష్టము గలదే. 149

వ. 'ఈవృషపర్వుపురం బేను జొరనొల్ల; నెట యేనియుంబోదు' ననిన శుక్రుండు 'నాకు నీవ గతివి, నీతోడ నేనును వత్తు' ననుచుఁగూతుం బట్టువఱుచుచున్నంత, నంతయుఁజారులవలన నెఱింగి వృషపర్వుండు శుక్రునొద్దకు వచ్చి నమస్కరించి యిట్లనియె. 150

ఉ. దేవతలన్ జయించుచు నతిస్థిరసంపదలం ద్వదీయవి
ద్యావిభవంబు పెంపునన దానవు లుద్ధతు లైరి; కానినాఁ
డీ వనరాశిలోఁ జొరరె యింతకు నంతకకోపు లైన య
ద్దేవపతాకినీపతుల దివ్యనిశాతమహాయుధాహతిన్. 151

క. వారణ ఘోటక భాండా
గారంబులు మొదలుగాఁగఁ గల ధనములతో
సూరినుత! యిందఱము నీ
వారకములు గాఁగ మమ్ము వగవుము బుద్ధిన్. 152

శర్మిష్ఠ దాసి యై దేవయానిం గొలుచుట

వ. 'ఈ దేవయాని కెద్ది యిష్టంబు దానిన యిత్తు, నడుగు' మనిన దేవయాని సంతసిల్లి 'యట్లేని శర్మిష్ఠ గన్యకా సహస్రంబుతో నాకు దాసి గావలయు, నిదియ నా కిష్టంబు; దీనిన యిచ్చునది' యనిన వృషపర్వుం డప్పు డక్కూఁతు

రావించి, కన్యకాసహస్రంబుతో దేవయానికి దాసిగా నిచ్చి శుక్రునకు మనఃప్రియంబు సేసిన, శర్మిష్ఠయు నగ్గురువచనంబునఁ గన్యకాసహస్రంబుతో నిత్యంబును దేవయానిం గొలుచుచుండ; నంత నొక్కనాఁడు. 153

క. వనకేళీ కౌతుకమునఁ
జనియెను శర్మిష్ఠఁ దొట్టి సఖులెల్ల ముదం
బునఁ గొలిచిరాఁగ విభవము
దన కమరఁగ దేవయాని తద్వనమునకున్. 154

వ. ఇట్లరిగి యవ్వనంబునఁ గన్యకలుం దానును బుష్పాపచయంబు సేయుచు, విమలజలప్రవాహ విలసితం బైన యొక్కసెలయేటి కెలన, నవవికచ కుసుమ సుకుమార కోరక నికర భరిత సహకార కురవక వకుళాశోక తమాల సాల చ్ఛాయా శీతల సికతాతలంబున నిష్టవినోదంబుల నున్న యవసరంబున. 155

సీ. అంగనాజనుల యుత్తుంగ సంగత కుచ
        కుంకుమ చందన పంకములయు
వారివ ధమ్మిల్లభారావకలిత ది
        వ్యామోద నవపుష్పదామములయు
వారివ ముఖ సకర్పూరతాంబూలాది
        వాసిత సురభి నిశ్వాసములయు
వారివ పరిధాన చారుధూపములయు
        విలసిత సౌరభావలులు దాల్చి

తే. యనిలుఁ డను దూత వోయి తోడ్కొనుచు వచ్చె
దేవయానిపాలికి మృగతృష్ణఁ జేసి
కాననంబునఁ గ్రుమ్మరువాని వీరు
నతిపరిశ్రాంతుఁ డైన యయాతి నంత. 156

క. తరళనయనాబ్జదళములు
నెరయఁగఁ బై మున్న చల్లి నృపసుతుఁ బూజిం

చిరి నవకుసుమమయాలం
కరణ విశేషముల నచటి కాంతలు ప్రీతిన్. 157

యయాతిమహారాజు దేవయానిని వివాహం బగుట

వ. అయ్యయాతియుఁ దత్ప్రదేశంబున సుఖోపవిష్టుం డై దేవయానిం దొల్లి యెఱింగినవాఁ డై యతిశయరూప లావణ్యగుణసుందరి యయిన శర్మిష్ఠ నెఱుంగ వేఁడి, ‘మీ రెవ్వరివారలు మీకులగోత్ర నామంబు లెఱుంగ వలతుం జెప్పుం’ డనిన నారాజునకు దేవయాని యిట్లనియె. 158

తే. నన్ను మున్న యెఱుంగు; దిన్నాతి నాకు
దాసి, వృషపర్వుఁ డను మహాదానవేంద్రు కన్య;
నాయొద్ద నెప్పుడుఁ గదలకుండు
ననఘ! మఱి దీని శర్మిష్ఠ యండ్రు జనులు. 159

ఉ. నిగ్రహ మేది నన్నుఁ దరణిప్రభ! కూపము వెల్వరించునాఁ
డుగ్రమయూఖసాక్ష్యముగ నున్నతదక్షిణపాణిఁ జేసి భూ
పాగ్రణి! నాదు దక్షిణకరాగ్రము వట్టితి కాన మున్న పా
ణిగ్రహణంబు సేసి; తది నీయెడ విస్మృతిఁ బొందఁ బాడియే. 160

ఉ. ‘నన్ను వివాహ మై నహుషనందన! యీలలితాంగిఁ దొట్టి యీ
కన్నియలందఱున్ దివిజకన్యలతో నెన యైనవారు నీ
కున్నతిఁ బ్రీతి సేయఁగ నృపోత్తమ! వాసవుఁ బోలి లీలతో
నిన్నరలోకభోగము లనేకము లందుము నీవు’ నావుడున్. 161

వ. ‘క్షత్రియకన్యకల బ్రాహ్మణులు వివాహం బగుదురు గాక; యధర్మోత్తరంబుగా క్షత్రియులు బ్రాహ్మణకన్యకల వివాహం బగుదురే? నీపలుకులు ధర్మ విరుద్ధంబులు; మఱియు సర్వవర్ణాశ్రమధర్మంబులు సంకరంబులు గాకుండ రక్షించుచున్న యేన యిట్టి యధర్మంబున కొడంబడితినేని జగత్ప్రవృత్తి విపరీతం బగు’ ననిన నయ్యయాతికి దేవయాని యిట్లనియె. 162

క. 'వెలయఁగ ధర్మాధర్మం
బులు నడపుచు నిఖిలలోకపూజ్యుండై ని
ర్మలుఁ డగు శుక్రుఁడు పంచిన
నలఘుభుజా! నను వివాహ మగుదే?' యనినన్. 163

వ. 'అమ్మహాముని వచ్చి యిది ధర్మవిరుద్ధంబు గా దని చెప్పెనేని నిన్ను వివాహం బగుదు'నని యయాతి యొడంబడిన దేవయాని యప్పుడ శుక్రు రావించిన. 164

క. తనదివ్యతేజమున న
వ్వన మెల్ల వెలుంగుచుండ వచ్చెను భృగునం
దనుఁడు నిజనందనకుఁ బ్రియ
మొనరింపఁగదలఁచి దానియొద్దకుఁ బ్రీతిన్. 165

క. అతిసంభ్రమమున నవనీ
పతి విహితోత్థానుఁ డై తపశ్శక్తిఁ బ్రజా
పతినిభుఁ డగు భార్గవునకు
నతిభక్తిం బ్రణమితోత్తమాంగుం డయ్యెన్. 166

వ. మఱియు దేవయానియు శర్మిష్ఠయుం గన్యకాసహస్రంబును నత్యంతభక్తితోఁ గ్రమంబున నమస్కరించి; రంత దేవయాని శుక్రున కిట్లనియె. 167

ఆ. ఇన్నరేంద్రుచేత మున్న గృహీత మై?
యున్న నాకరంబు గ్రన్న నింక
నొరున కర్హమగునె పరిణయ విషయ మై
ధరఁ బరిగ్రహింపఁ బరమమూర్తి!. 168

వ. 'కావున నాకు నీ జన్మంబునఁ బతి యయాతియ: యితండును భవద్వచనంబున నన్ను వివాహం బగుదు ననియె; నిందు ధర్మవిరోధంబు లేకుండు నట్లుగాఁ బ్రసాదింపవలయు' ననిన శుక్రుండు గరుణించి 'యయాతికి నీకును నయిన యీ వివాహంబునం దపక్రమదోషంబు లేకుండెడు' మని వరంబిచ్చి యయ్యిరువురకుం బరమోత్సవంబున వివాహంబు సేసి, శర్మిష్ఠం జూపి 'యిది వృషపర్వుని కూఁతురు; దీనికిం బ్రియంబున నన్నపాన భూషణాచ్ఛాదన మాల్యానులేపనాదుల సంతోషంబు సేయునది; శయన విషయంబునఁ బరిహరించు నది' యని పంచి, కూఁతు నల్లునిం బూజించిన; నయ్యయాతియు శుక్రుని వీడ్కొని దేవయానిని శర్మిష్ఠను గన్యకా సహస్రంబును దోడ్కొని నిజపురంబునకుం జని యంతఃపురరమ్య హర్మ్యతలంబున దేవయాని నునిచి, తదనుమతంబున నశోకవనికాసమీపంబున నొక్క గృహంబునందుఁ గన్యకాసహస్రంబుతో శర్మిష్ఠ నునిచి, దేవయానియందు సుఖోపభోగపరుం డై యున్నఁ; గొండొకకాలంబునకు దేవయానికి యదుతుర్వసు లను కొడుకులు పుట్టి; రంత శర్మిష్ఠ సంప్రాప్తయౌవనయు ఋతుమతియు నై యాత్మగతంబున. 169

చ. అసదృశయౌవనం బిది యనన్యధనం బగు నొక్కొ! నాకు ని
క్కుసుమ సముద్గమంబును నగోచర దుర్గమ దుర్గవల్లరీ
కుసుమ సముద్గమం బగు నొకో! పతిలాభము లేమిఁ జేసి; యొ
ప్పెసఁగఁగ దేవయాని పతి నేమి తపం బొనరించి కాంచెనో! 170

క. పతిఁబడసి సుతులఁ బడయఁగ
నతివలు గోరుదురు; గోరినట్టుల తనకుం
బతిఁ బడసి సుతులఁ బడసెను;
సతు లీభార్గవికి భాగ్యసంపద నెనయే. 171

తరువోజ.

ఈ రాజునంద నా హృదయంబు దవిలి యెప్పుడు నుండు; న న్నీతఁడు గరము కారుణ్యమునఁ బ్రీతిగలయట్లు సూచుఁ; గమలాక్షి భార్గవకన్య దా నెట్లు గోరి యీతనిఁ దనకును బతిఁ జేసికొనియె నటుల యేను గోరి లోకైక భారధురంధరుఁ బరహితు ధర్మపరు నహుషాత్మజుఁ బతిఁ జేసికొందు. 172

యయాతి శర్మిష్ఠకుఁ బుత్రదానంబు సేయుట

వ. అని విచారించుచున్న యవసరంబున దాని పుణ్యస్వరూపంబు సన్నిహితం బైన య ట్లొక్కనాఁడు యయాతి యశోకవని కాలోకనతత్పరుండై

వచ్చువాఁడేకతంబ యున్న శర్మిష్ఠం గనిన, నదియును సంభ్రమ వినయావనత
యై తనవలన నమ్మహీపతి ప్రసన్నచిత్తుం డగుట యెఱింగి కరకమలంబులు
మొగిచి యిట్లనియె. 173

ఉ. నీలగళోపమాన! కమనీయగుణోన్నతిఁ జెప్పఁ జాలు న
న్నేలిన దేవయానికి నరేశ్వర! భర్తవు గాన నాకునుం
బోలఁగ భర్త వీవ; యిది భూనుత! ధర్మపథంబు; నిక్కువం;
బాలును దాసియున్ సుతుఁడు నన్నవి వాయనిధర్మముల్ మహిన్. 174

వ. 'అద్దేవయానిం బరిగ్రహించినప్పుడ తద్ధనం బగుట నేనును భవత్పరిగ్రహంబ
కావున నన్నుం గరుణించి నాకు ఋతుకాలోచితంబుఁ బ్రసాదింపవలయు'
ననిన నయ్యయాతి యిట్లనియె. 175

క. లలితాంగి! శయన మొక్కడు
వెలిగా రుచిరాన్నపాన వివిధాభరణా
దుల శర్మిష్ఠకు నిష్టము
సొలయక చేయు మని నన్ను శుక్రుఁడు పంచెన్. 176

వ. 'ఏ నమ్మహామునివచనంబున కప్పు డొడంబడితి; నెట్లు బొంకనేర్తు' ననిన
శర్మిష్ఠ యిట్లనియె. 177

క. చను బొంకఁగఁ బ్రాణాత్యయ
మున, సర్వధనాపహరణమున, వధ గావ
చ్చిన విప్రార్థమున, వధూ
జన సంగమమున, వివాహసమయములందున్. 178

వ. 'ఈ యేనింటియందు నసత్యదోషంబు లేదని మునివచనప్రమాణంబు గలదు;
నీవు వివాహసమయంబున నొడంబడితివి కావున నసత్య దోషంబునం బొంద'
పనిన నయ్యయాతి యొడంబడి శర్మిష్ఠకు నభిమతం బొనరించె; నదియుఁ
దత్సమాగ మంబున గర్భిణి యై కొడుకుం గనిన విస్మయపడి దేవయాని
దానికడకు వచ్చి యిట్లనియె. 179

తే. బాల వయ్యు నత్యుత్తమశీలవినయ
గౌరవాన్విత వై నిర్వికారవృత్తి
నున్న నీ కున్నయునికిన సన్నుతాంగి!
సుతుఁడు పుట్టుట యిది గడుఁజోద్య మయ్యె. 180

వ. అది యె ట్లని యడిగిన శర్మిష్ఠ లజ్జావనతవదన యయి యి ట్లను: 'నెందేనినుండి
యొక్క మహాముని నిఖిల వేదవేదాంగపారగుండు వచ్చి ఋతుమతినై యున్న
నన్నుం జూచి నాకుఁ బుత్రోత్పత్తిఁ బ్రసాదించె' ననిన విని దేవయాని నిజ
నివాసంబునకుం జనియె; శర్మిష్ఠయు నయ్యయాతివలనఁ గ్రమంబున
ద్రుహ్యును పూరు లనంగా ముప్వురు గొడుకులం బడసి యున్నంత,
నొక్కనాఁడు. 181

సీ. కరువలిచేఁ దూలుకపిల జటాలియ
కరమొప్పు శిఖలుగాఁ గనకరత్న
మయజాల భూషణామలదేహదీప్తుల
తేజంబుగాఁ బ్రవిదీప్యమాన
యాగశతంబుల నర్చితం బైన మూఁ,
డగ్నులు ప్రత్యక్ష మైన యట్లు
దనమ్రోల శర్మిష్ఠతనయులు గ్రీడించు
చుండంగ నున్న యయ్యుర్విజేని

ఆ. కడకు నేఁగుదెంచెఁ గన్యలు దనుజాధి
రాజసుతయుఁ దోడరాఁగ నొప్పి
దేవి దేవయాని దేవేంద్రుదేవియ
పోలె నెంతయును విభూతి మెఱసి. 182

వ. ఇట్లరుగుదెంచి యధికతేజస్విలయి యయాతి ప్రతిబింబంబులుం బోని యబ్బా
లకులంజూచి 'యిక్కుమారు లెక్కడి వా? రెవ్వరికొడుకు?లని యయాతి నడిగి
య లబ్ధప్రతివచనయై 'మీ తల్లిదండ్రులెవ్వ'రని యక్కుమారుల నడిగిన. 183

క. తరుణప్రదేశినులు మా
సరముగ వారలు యయాతి శర్మిష్ఠలఁ జూ
పిరి తండ్రియుఁ దల్లియు నని
కర మనురాగిల్లెఁ గన్యకానివహంబున్. 184

వ. ఇట్లు ద న్నెఱుంగకుండ యయాతి శర్మిష్ఠవలన లబ్ధసంతానుం డగుట యప్పు డెఱింగి. 185

చ. పతివిహితానురాగమున భార్గవపుత్త్రి యయాతిచేత వం
చిత యయి, వాఁడు దానవికిఁ జేసిన నెయ్య మెఱింగి, కోపదు:
ఖిత యయి, తండ్రిపాలి కతిభేదమునం జని, దీర్ఘనేత్రని
ర్గతజలధారలం గడిగెఁ గాంత తదీయ పదాబ్జయుగ్మమున్. 186

శుక్రుఁడు యయాతికి శాపం బిచ్చుట

వ. అయ్యయాతియు దానిం బట్టువఱచుచుఁ దోడన చని శుక్రుం గని నమస్కరించి యున్న, నద్దేవయాని గద్గద వచన యై 'యధర్మంబున ధర్మంబు గీడ్పఱిచి యిమ్మహీశుం డాసురంబున నాసురియం దనురక్తుం డై పుత్త్రత్రయంబు వడసి నాకవమానంబు సేసె' ననిన విని శుక్రుండు యయాతి కలిగి 'నీవు యౌవన గర్వంబున రాగాంధుండ వై నాకూఁతున కప్రియంబు సేసితివి కావున జరాభార పీడితుండవు గమ్మని శాపం బిచ్చిన నయ్యయాతి శుక్రున కిట్లనియె. 187

క. ఋతుమతి యై పుత్త్రార్థము?
పతిఁ గోరిన భార్యయందుఁ బ్రతికూలుం డై
ఋతువిఫలత్వము సేసిన
యతినికి మఱి భ్రూణహత్య యగు నండ్రు బుధుల్. 188

క. దానికి భీతుఁడ నై య
మ్మానవతీ ప్రార్థనం గ్రమం బొనరఁగ సం
తానము వడసితి నెదలో,
దీనికి నలుగంగఁ దగునె దివ్యమునీంద్రా! 189

వ. 'ఏ నిర్దేవయానియందు విషయోపభోగతృప్తుండఁ గాను, జరాభారంబుఁ దాల్పనోప' నని ప్రార్థించిన విని వానికి శుక్రుండు గరుణించి 'యట్లేని నీముదిమి నీకొడుకులయం దొక్కరునిపయిం బెట్టి వానిజవ్వనంబు నీవు గొని రాజ్యసుఖంబు లనుభవింపుము; నీవు విషయోపభోగ తృప్తుండ వైన మఱి నీముదిమి నీవ తాల్చి, వాని జవ్వనంబు వానికి నిచ్చునది; నీ ముదిమిఁ దాల్చిన పుత్త్రుండ రాజ్యంబున కర్హుండును, వంశకర్తయు నగు' ననిన నయ్యయాతి శుక్రు వీడ్కొని దేవయానీసహితుం డై తనపురంబునకు వచ్చి శుక్రుశాపంబున జరాభారంబుఁ దాల్చిన, వానికి. 190

క. తల వడఁకఁ దొడఁగె, నింద్రియ,
ముల గర్వ మడంగె, నంగములు వదలె, వళీ
పలితంబు లయ్యె, వగరును
దలయేరును నుక్కిసయును దరికొనుదెంచెన్. 191

యయాతి యదుప్రముఖులకు శాపం బిచ్చుట

వ. ఇట్లు జరాక్రాంతు డైన యయాతి గొడుకులనెల్లరావించి 'నాకు విషయసుఖతృప్తి లేకున్నయది గావున మీయందొక్కరుండు నా ముదిమి గొని తన జవ్వనంబు నా కిచ్చునది' యనిన విని యదు తుర్వసు ద్రుహ్యానులు దండ్రి కిట్లనిరి. 192

ఆ. తగిలి జరయు రుజయు దైవవశంబున
నయ్యెనేని వాని ననుభవింత్రు
గాక యెఱిఁగి యెఱిఁగి కడఁగి యూరెంటిఁ జే
కొందురయ్య యెట్టి కుమతు లైన. 193

క. నరలు గల కాము నైనను,
దరుణులు రోయుదురు డాయ; ధనపతి యయ్యుం
బురుషుఁడు దుర్వారజరా
పరిభూతి నభీష్టభోగబాహ్యుఁడ కాఁడే. 194

వ. అని యొడంబడ కున్న నలిగి యయాతి 'యదువంశంబునవారు రాజ్యంబున కయోగ్యులుగాఁ, దుర్వసు వంశంబునవారు ధర్మాధర్మవివేకశూన్యు లై సంకీర్ణవర్ణ

కిరాతులకు రాజులుగా, ద్రుహ్యువంశంబునవారు డుపప్లవసంతార్యం బైన దేశంబునకు రాజులుగా, జరాదూషకుం డగుట ననువంశంబునవారు ముదియు నంతకు నుండక జవ్వనంబునన పంచత్వంబున కరుగు వారునుంగా శాపంబిచ్చి, యానలువురకుం గొండుక వాని శర్మిష్ఠాపుత్త్రుఁ బూరం బిలిచి యడిగిన, వాఁడు దండ్రి కోరినయట్ల చేసిన నవయౌవనుం డై యయాతి యభిమతసుఖంబులు సహస్రవర్షంబు లనుభవించి తృప్తుం డై, పూరుజవ్వనంబు వానిక యిచ్చి, తన జరాభారంబుఁ దాన తాల్చి నిజాజ్ఞావిధేయ చతురంత మహీతల బ్రహ్మక్షత్త్రాది వర్ణముఖ్యుల నెల్ల రావించి మంత్రిపురోహిత సామంత పౌరజన సమక్షంబున సకలక్షోణీ చక్రసామ్రాజ్యంబునకుఁ బూరు నభిషిక్తుం జేసిన సర్వప్రకృతిజనంబు లారాజున కిట్లనిరి. 195

మ. అవిచారం బని పల్క నోడెదము ధర్మాభిజ్ఞ! నీయగ్రసం
భవుఁ డత్యున్నతశక్తియుక్తుఁడు మహీభారప్రగల్భుండు భా
ర్గవదౌహిత్త్రుఁడు పాత్త్రుఁ డీయదుఁడు లోకఖ్యాతుఁ డుండంగ నీ
భువనేశత్వభరంబుఁ బూన్పఁ దగునే పూరున్ జఘన్యాత్మజున్. 196

వ. అనిన వారల కయ్యయాతి యిట్లనియె. 197

క. యదుఁ డగ్రతనూజుఁడు నా
హృదయ సముద్భవుఁడు దానయిన మద్వచనం
బిది యేది యని కడు దు?
ర్మదుఁ డై చేయక కృతావ మానుం డయ్యెన్. 198

క. తనయుండు దల్లిదండ్రులు
పనిచినపని సేయఁడేని, పలు కెడలోఁ జే
కొనఁడేని, వాఁడు తనయుం
డనఁబడునే? పితృధనమున కర్హుం డగునే? 199

క. పూరుఁడు గొండుక యయ్యును
భూరిగుణజ్యేష్ఠుఁడును సుపుత్త్రుఁడు నవనీ
భారసహిష్ణుఁడు నాతఁడ
కోరినకార్యంబు దీర్చి కుశలుం డగుటన్. 200

వ. 'నా జరాభారంబుఁ దాల్చిన పుత్త్రుండ రాజ్యంబున కర్హుండును వంశకర్తయు నగు; శుక్రవచనంబును నిట్టిద' యని యయాతి ప్రకృతిజనంబుల నొడంబఱిచి, పూరు నఖిల భూభారధురంధరుం జేసి, యదుప్రభృతులఁ బ్రత్యంత భూములకు రాజులం జేసి, తాను వేదవేదాంగపారగు లయిన బ్రాహ్మణులతోడం దపోవనంబునకుం జని, యందుఁ గందమూల ఫలాశనుం డై వన్యంబులయిన ఫలంబుల హవ్యకవ్యంబుల నగ్నిభట్టారకుం బితృదేవతలం దనుపుచు, వానప్రస్థ విధానంబుఁ దప్పక శిలోంఛవృత్తి నతిథిభుక్తశేషం బుపయోగించుచు, నియతాత్ముం డై జితారిషడ్వర్గుండును నయి సహస్ర వర్షంబులు దపంబు సలిపి సర్వసంగ విముక్తుం డై, సర్వద్వంద్వంబులును విడిచి ముప్పది యేండ్లు నిరాహారుం డయి, యొక్కయేఁడు వాయుభక్షకుం డయి, పంచాగ్నిమధ్యంబున నిల్చి, యొక్కయేఁడు నీటిలో నేకపాదంబున నిలిచి. మహాఘోరతపంబు సేసి, దివ్య విమానంబున దేవ లోకంబునకుం జని, యందు దేవర్షిగణపూజితుం డై బ్రహ్మలోకంబునకుం జని, యందు బ్రహ్మర్షిగణపూజితుడై యనేక కల్పంబు లుండి, క్రమ్మఱ నింద్రలోకంబునకు వచ్చిన నింద్రుండు వానిం బూజించి యిట్లనియె. 201

ఆ. 'కొడుకుజవ్వనంబుఁ గొని నీవు నిజరాజ్య
భూరిభరము వానిఁ బూన్చునప్పు
డతని కెద్ది గఱపి' తని యడిగిన హరి
కయ్యయాతి యిట్టు లనుచుఁ బలికె. 202

I. ప్రాచీన సాహిత్యం

2. శల్యసారథ్యము - తిక్కన

(ఆంధ్రమహాభారతం-కర్ణ పర్వము-ద్వితీయాశ్వాసము 1వ పద్యం నుండి 87వ పద్యం వరకు)

కవి పరిచయం:

తిక్కన కవిత్రయంలో ద్వితీయుడైనా కవిత్వంలో మాత్రం అద్వితీయుడైన కవి. తిక్కన 13వ శతాబ్దమునకు చెందినవాడు. నెల్లూరును పరిపాలించిన మనుమసిద్ధి ఆస్థానంలో ఆస్థాన కవిగా, మంత్రిగా ప్రసిద్ధికెక్కాడు. తిక్కన యజ్ఞం చేసి 'సోమయాజి' అయ్యాడు. మనుమసిద్ధి తాత భాస్కరుడు గుంటూరు విభుడు. తండ్రి కొమ్మన దండనాథుడు తల్లి అన్నమ్మ. ఇతని శిష్యుడు కేతన రచించిన దశకుమార చరిత్రలో తిక్కనకు సంబంధించిన పలు అంశాలు ఉన్నాయి. తిక్కన పెదనాన్న కుమారుడు ఖడ్గతిక్కన. సంస్కృతంలో వేదవ్యాసుడు 'జయ' అనే పేరుతో రచించిన మహాభారతాన్ని నన్నయ, తిక్కన, ఎఱ్ఱనలు తెలుగులోనికి అనువదించారు. మహాభారతంలో మొత్తం 18 పర్వాలున్నాయి. అందులో విరాట పర్వం నుండి స్వర్గారోహణ పర్వం వరకు తిక్కన 15 పర్వాలను ఒంటిచేతి మీదుగా అనువాదం చేశాడు.

తిక్కన భారతానువాదంతోపాటు నిర్వచనోత్తర రామాయణం రచించాడు. దానిని మనుమసిద్ధికి అంకితం చేశాడు. దీనితోపాటు విజయసేనం, కవిసార్వభౌమ ఛందస్సు, కృష్ణశతకం కూడా తిక్కన రచనలుగా పేర్కొనబడుతున్నాయి.

తిక్కనకు కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడు అనేవి బిరుదులు.

తిక్కన తన భారతానువాదాన్ని హరిహరనాథునికి అంకితం చేశాడు.

తిక్కన కవిత్వంలో తెలుగుదనం మూర్తీభవిస్తుంది. తిక్కన రసాభ్యుచిత బంధాన్ని శ్రీనాథుడు అనుకరించాడు. సందర్భోచిత పదప్రయోగం, వర్ణనా సామర్థ్యం, చిత్తవృత్తి ప్రకటనం, పాత్రపోషణా నైపుణ్యం, తెలుగు నుడికారాల సొంపు, అల్పాక్షరాలలో అనల్పార్థస్ఫూర్తి తిక్కనలో కనిపిస్తాయి. తిక్కనది నాటకీయ శైలి.

కర్ణుడు కోరి తనకు సారథిగా తెచ్చుకున్న శల్యుడు ఏ విధంగా కర్ణుని పతనానికి కారణమయ్యాడో తెలిపేదే "శల్యసారథ్యం" అనే ప్రస్తుత పాఠ్యభాగం.

*****

క. శ్రీ నిష్పాదన నిపుణ! కృ
పా నిరతిశయార్ద్రభావ! భావాతీతా!
భాను సహస్ర ప్రభ ర
మ్యానంత వపుః ప్రకాశ! హరిహరనాథా! 1

శల్యుఁడు కర్ణునుత్సాహంబువకు విఘ్నకరంబు లగువాక్యంబులు సెప్పుట.

వ. దేవా! వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె; నట్లు దనసుతుండు సూత సుతు కోర్కి దీర్పంబూని యతి ప్రయత్నంబు సేయుట యాకర్ణించి యాంబికేయుండు. 2

ఆ. 'ఎట్లు ప్రియ మొనర్చె? నట్లు సంప్రార్థితుం,
డైన మద్ర నాథుఁ డంతఁ గోరి
తేరు గడప నతని తెచ్చికొన్నట్టి య,
వ్వీరుఁ డేమి భంగి విక్రమించె? 3

వ. అని యడిగిన సంజయుం డిట్లనియె నట్లు రథిసారథులు విలసిల్లి వందిమాగధ ప్రస్తూయమాను లగుచుఁ దనవలనను గౌరవంబునం గనుంగొనుటయుఁ గురురా జయ్యంగరాజు నుద్దేశించి. 4

చ. గురుఁడును భీష్ముఁడున్ నరునకు ఒకవైరికి సగ్గలంబు వీ
రిరువురు వారి నిద్దఱ నహీన పరాక్రమ లీల గీటడం

తురు ధ్రువమంచు నాత్మఁ బరికతోషముఁ బొందుదు; నట్లు గాక ని
ర్భర బల శౌర్యముల్ మెఱయ గ్రక్కున నావని నిర్వహింపుమీ! 5

తే. బాడుదల నొందెఁ బట్టుము పాండు తనయ
ముఖ్యు వీరు వా రన నేల? మునుము పట్టి
వైరివర్గంబు నెల్లను బారి సమరి
సైన్యయుతముగ నద్భుత కజయము గొనుము. 6

వ. నడవు మనుటయు, నమాటఁ గైకొని కర్ణుండు శల్యునిం దేరు నడవు మనిన
నతండట్ల చేసె: నప్పుడు శంఖ భేరీ ప్రముఖ తూర్యనాదంబులు రోదసీ
గహ్వరంబు విహ్వలంబు గావించె: నివ్విధంబునం జని చని గర్వాగ్రహ
విధేయుండగు రాధేయుం డమద్రపతి కిట్లనియె. 7

శా.'నారాచాదిమహోగ్ర బాణ పటలీక నానావిధోల్లాసముల్
సైరింపన్ ధృతి లేక పాండుతనయుల్ సంభ్రాంతి నొందంగ, వి
స్మేరంబై ఖచర వ్రజంబు వొగడన్ మెచ్చంగ నీ చూడ్కి దు
ర్వారో దగ్రత నేఁడు సూపెద భుజావష్టంభసంరంభి నై'. 8

సీ. అన విని మద్రరా జాతని కిట్లను,
సత్య పరాక్రముల్ శౌర్యఘనులు
భుజ వీర్య మహితులు భూరి తేజోధను,
లఖిలాస్త్ర విత్తము లార్యు లమర
పతికైన రణమున భయము పుట్టింపంగ,
నోపుదు రప్పాండు భూపతనయు
లేల వారల నింత దూలవోఁ బలికెద,
విప్పుడు వల్క రావె చెట్లు నీకు.

తే. గాండివ జ్యా నినాదమ్ము గ్రమ్మి కర్ణ
విదళనము సేసినను భీము గద మెఱుంగు
లొలసి చూడ్కులు మిఱుమిట్లు గొలిపినను భ
యంబు పెల్లున నపుడు వా యడఁగుఁ గాక. 9

వ. అని వెండియు, 10

చ. 'నరుని శరంబులన్ రథ గణంబులు గూలఁగ, భీము నుల్లస
త్పరిఘమున గజ వ్రజము భగ్నముగాఁ బెఱ తమ్ములున్ యుధి
ష్ఠిరుఁడును దాఁకినం జలము డించి దొరల్ గలఁగంగఁ జూచియుం
దిరమయి నీవు నాలుకకుఁ దెచ్చిన మాటగదా వినందగున్. 11

క. అను పలుకులు వినియుం దా,
వినని చెవులు సేసి, మద్రకవిభుతో రాధా
తనయుఁడు 'నా చేతి బరువు,
గనుఁగొనియెద విపుడ' యనియె గండ మరంగన్.' 12

వ. ఇట్లు సంగరోత్సాహ దీప్తుండై నడతెంచు నతిని నుపలక్షించి. 13

చ. కురుబల ముబ్బి యార్చెఁ, బటు ఘోటక హేషిత నిస్వనంబులుం
గరివర బృంహిత ధ్వనులు గాఢములై విలసిల్లె, నెత్తురుల్
గురిసె, నభంబు మ్రోయఁ బిడురేగుల్ మొరసెం, బొరి నుల్క లెల్లెడం
దొరఁగెఁ బ్రదీప్ర మారుతము ధూళిఁ గడున్ వడిఁ జల్లె భూవరా! 14

వ. మఱియు బహువిధోత్పాతంబులు గౌరవులకు నాశం బగుటం దెలుపుచుం
దోఁచెఁ: దోఁచిన నవి యెల్ల సరకు గొనక వారు దైవమోహితులు గావున
శల్య సహితుం డైన కర్ణుం గనుంగొని కుంతీనందను లతనిచే నిర్జింపఁ
బడుదుర కాఁ దలంచి సంతోషించి రతండు భీష్మద్రోణుల దోర్వీర్యంబులు
పాండు తనయులచేతఁ గోలుపోయెనని మనంబున వారల మెచ్చక ముంగలియై
మెఱసి సడచుచుండి పార్థపరాక్రమస్మరణంబునం గ్రోధంబు జనియించి
యూర్పులు సందడింప మాన దర్పోన్మాదంబున మద్రపతి కిట్లనియె. 15

మ.'అరదం బెక్కి శరాసనంబు గొని తెంపారంగ నేనేచి సం
గర సంక్రీడకుఁ జొచ్చినం దృణ సముంగాఁ గొందు, నద్దేవతా
వరునైనన్ గురు నాపగాతనయుఁ జావం జూచుటన్ వైరుల్
తురు చెండాడెద నుగ్రతం దలలు, నా దోర్దర్పముం జూడుమీ! 16

వ. అని పలికి, యనంతరంబ గాంగేయ కుంభసంభవులంతటిమానుసులు నిట్లు
రిత్త సావు సత్తురే యని యుగ్గడించి మఱియు నిట్లనియె. 17

ఉ. వారల లోకవీరుల న, వధ్యుల గీటడcగించి పల్వురన్
వారల యట్ల యెందు ననివార్యు లనం జను మేదినీశులం
బోర వధించి, రౌద్రమునc బొంగి క్రమాగత మృత్యువొక్కొ నాc
గా రణకేళికిం గడcగు గాండివి నేన యెదిర్చి యోర్చెదన్. 18

ఉ. పాండు నృపాగ్రనందనుcడుc బావనియుం గవలుం జలంబుమై
నొండొరు మూదలించుకొని యొక్కటc దాcకినc దీవ్ర విస్ఫుర
త్కాండ విదారితాంగకులc గా నొనరించి యలంచి లీలమై
గం డడcగింతుc బోక పెనcగం గల చంద మెఱింగి చెండుదున్. 19

క. అని పలికి వెండియును ని
ట్లను, భీష్ముండు దెగిన ద్రోణుc దతులిత దివ్యా
స్త్రనిచయము దోర్విలాసం
బును జాలం గనిగియుండె భూనుత మగుచున్. 20

సీ. ద్రోణుండు బహుదివ్య బాణదీప్తుcడు భుజా,
బలశాలి శౌర్య సంపన్న హృదయుc
దక్షిణ విక్రముc డతిరథ శ్రేష్ఠుc; డ,
వ్వీరుండు పార్థుచేc బోరc బడిన
ధార్తరాష్ట్రుల యేపు దఱిcగెc; దదాప్త సై
నికులు గం డడcగిరి; నీ వెఱుంగ
నైనను రాము కృపాతిశయంబునc,
గనిన యీ రథమును గార్ముకాది

ఆ. దారుణాస్త్ర శస్త్ర తతులును గలిమి నే,
నతనిc దొడరి దివిజు లడ్డపడినc
గూల్తు, నెల్లభంగిc గురురాజు మన్నన,
యప్పు దీర్తుc బ్రాణ మాసపడక. 21

వ. అనిన విని శల్యుండు కర్ణున కి ట్లనియె. 22

చ. వినిన జనంబు లీతc డవివేకి యనన్ వల దింత రజ్జు ల
ర్జును బలశౌర్య సంపదలు సూచి యెఱుంగమె మున్ను? నిన్ను నా
తనిc గలనన్ జగం బెఱుcగదా యతc డద్భుత విక్రమోజ్జ్వలుం
డెనయుదె నీవు పౌరుషవిహీనుcడ వద్దివిజేంద్రనందనున్. 23

సీ. రాత్రిమైc దాcకి క్రూరతc బోర మగcటిమి
వాసిన అంగారుపర్ణుకంటె,
ఘోషయాత్రా విధిc గురురాజుc జెఱ పట్టి
మాన మేదిన చిత్రక సేనుకంటె,
ఖాండవోద్యానంబుc గాన నేరక సిగ్గు
వడి చన్న నిర్జర ప్రభునికంటెం
గ్రీడాకిరాతుc డై కోడంబునకుc గాcగc
బెనcగి చిక్కిన త్రిలోచనునికంటె

ఆ. నెక్కు డైన వీరుcతడే నర్జునునితోడc
బొడుతు నొడుతు నవినc బోలుc గాక;
వినుము సూతతనయ మనబోcటు లాతనిc
జెఱుతు మనుట నోరిచేటు గాదె.? 24

చ. నృపుcడును భీషుcడుం గృపుcడు నీవు గురుండును దత్సుతుండు ను
గ్రపు బలమేచి తో నడవcగాc బెనుదాడిగc బోయి మత్స్య నా
థుపసులc బట్టి యద్దొరలుతోc జెడి పాఱితి కర్ణ! యప్డు క
య్యపు బలుపాడె, డిప్డు మన యర్జును నమ్ములు ద్రుప్పు వట్టెనే. 25

ఉ. ముందరియట్లు గాదు, జనముల్ దెగడన్ వెఱc బాఱ నేcడు సం
క్రందనసూతి మార్కొని తిరంబయి పోరెద; దాcపc బ్రాణముల్,
నిందకుc జాల నింక నను నిక్కపుcబల్కులు పల్కు టొప్పు: దా
నం దుదిc జచ్చినం జను; మొనన్ నరుc దాcకుట రిత్త వోవునే? 26

వ. అనవుడు నలుక వొడమిన నడంచికొని రాధేయుండు మద్రపతి కిట్లనియె,27

చ. 'నరునకుఁ బూని పల్కితి వినం జవిమాలిన దొడ్డ పల్కు లే
నరగలి లేక బెట్టదరినప్పుడు సూడుము నన్ను నాతనిం
దిరమయి బాహుశక్తియును ధీరతయున్ వెరవుం జలంబు నె
వ్వరిదెసఁ గాంచె తెక్కుడుగ వారి నుతింపుము మాను మంతకున్.'28

వ. అనుటయు 'నట్ల చేసెద నని పలికి శల్యుం డూరకుండెఁ, 'దేరువో ని' మ్మని
రాధేయుండు దఱిమి పలికిన నమ్మద్రేశ్వరుండును దురంగంబుల సత్వరంబుగా
నడపె, నివ్విధంబునం జని మనమొన సొచ్చి సైనికులు సంతసిల్లి వారలం
గలయం గనుంగొని కర్ణుం డిట్లనియె. 29

సీ. వలను శోభిల్ల నెవ్వాఁడైన వీఁడె య,
రుజునుఁ డని నా కిప్డు సూపెనేనిఁ
బసదనం బేనిచ్చు భంగి యందఱకును
వివరించి చెప్పెద వినుఁదు మీరు
వొగడంగఁ దగు రథ్యకముల తోడి సౌవర్ణ
రథములు వలసిన, రయము లావుఁ
బొలుపును గలుగు కాంభోజ హయంబుల
వలసినఁ బేర్చు సత్త్వంబునందుఁ
తే. బరిణతములగు సుందర కరివరముల
వలసినను జారులావణ్యవతుల వలసి
నను, మహాగ్రామములు వలసినను, గోర్కి
కెక్కు డమ్మేటి మగని కే నిచ్చువాఁడ. 30

క. మఱి యొక్కటి సెప్పెద ని
ద్దఱు కృష్ణులఁ జంపి వారి ధనములు నా కి
త్తఱిఁ దద్రథ మిదియే యని
యెఱిఁగించిన యతని కిత్తు నేను ముదమునన్. 31

వ. అని పలికి శంఖం బొత్తిన దుర్యోధనుం డనుజ సహితంబుగాఁ బ్రమోదంబు
నొందె; నప్పుడు నిస్సాణాది తూర్య నిస్వనంబులు దిక్కులం బిక్కటిల్లె; మన
యోధవరులును వరూధినియు మబ్బునఁ బేర్చి యార్చిన నినదంబులు
నింగిముట్టె; నయ్యెడఁ బ్రహసభాసుర ముఖుండై మద్రవిభుండు రాధేయున
కిట్లనియె. 32

ఉ. ఎవ్వరు సూప నేల? సరు నిప్పుడ కాంచెదు రిత్త వారికిం
గ్రొవ్వన నుజ్జ్వలార్థములు గొండని యీ వల దిట్టు లిచ్చినన్
నవ్వు జనంబు, మిక్కిలి ధనంబులు గల్గినఁ జేయరాదె నీ
కెవ్విధి నైన సద్వ్యయము లెందు సపాత్రపు టీవి యొప్పునే. 33.

వ. అని యంత నిలువక. 34

క. కొలఁది యెఱుంగక కృష్ణులఁ
గలన గెలుతు ననియె దీవు, గంటిమే సింగం
బుల నెత్తటి నైనను నే
పొలమున నేనియును నక్క పోరి గెలువఁగన్. 35

ఉ. అగ్గి సొరం దలంచునటు లర్జును నెక్కటి దాఁకఁ గోర్కి నీ
కెగ్గిది మాను; మీ పలుకు లెవ్వరుఁ జెప్పఁగ లేరు; రూపఱ
గ్రుగ్గఁగఁ గాలమయ్యె నొకొ! నా వచనంబు లొకింత కర్ణము
ల్దగ్గర నిచ్చి యోధులు బలంబులుఁ దోడుగఁ బోరు టొప్పగున్. 36

ఆ. ఏను ధార్తరాష్ట్ర హిత మాచరించుట
కై పెనంగి చెవుల కప్రియంబు
లైన నినిమాటలాడితి; నాబుద్ధి
విని దురాగ్రహంబు విడువవలయు. 37

చ. అనవుడు నల్గి సూతసుతుఁ డాతని కిట్లను 'మద్బలంబు న
మ్మిన నను నిత్తెఱంగునకు మేకొన కుండఁగ మాన్ప వజ్రహ

స్తునకు వశంబుగా ద నినఁ జొప్పడునే నిను బోఁటి కాప్తిఁజె
ప్పిన క్రియఁ జెప్పి నీవు వెఱపించిన నే వెఱ పెక్కు వాఁడనే. 38

వ. అనుటయు నతని నగ్గలంబు కోపింపం జేయుటకై శల్యుండు మఱియు
నిట్లనియె. 39

తే. 'ఇప్పుడే నీకు బుద్ధులు సెప్ప నేల?
నరుఁడు గాండీవ గుణ నిక్వణంబు సెలఁగఁ
గదిసి నీ మెయి బలుతూపుగములు నిగుడఁ
జేసి నిను బుద్ధిమంతునిఁ జేయుఁగాక!' 40

వ. అని యంతం దనివోక యతండు. 41

సీ. 'రోష మహాటోప భీషణ హరి తోడ
సమరంబునకు హరిణము గడంగి,
దాన ధారాభీల దంతావళము తోడ
సంగ్రామమునకు శశంబు గడఁగి,
చండ స్వభావోగ్ర పుండరీకము తోడ
నాజికి సారమేయంబు గడఁగి,
దారుణ తుండాతి ఘోర గృధ్రము తోడఁ
గలహంబునకు నురగంబు గడఁగి,
ఆ. యడరునట్లు గాదె యస్త్రకళా సము
జ్జ్వలుఁడు పార్థుతోడ సంగరమున
కీవు గడఁగి యడరు టెల్ల రాధేయ నీ
కేట్టిబలము నమ్మ నెందుఁ గలదు. 42

వ. అనియె ని వ్విధంబున నధిక్షేపింపంబడి కర్ణుండు గోపించి కెంపారు కన్నుల
నాశల్యు నాలోకించి. 43

క. గుణవంతుల గుణములు ని
ర్గుణుఁ డెఱుఁగమి దెల్ల; మీవు గుణహీనుఁడ నీ

గుణ మితనియందుఁ గల దని
గణుతింపఁగ నైపుణంబు గలదే నీకున్? 44

సీ. అర్జును నస్త్రవిద్యా ప్రమాణంబు నా
యెఱిఁగిన యంత నీ వెఱుఁగ వతని
కొలఁదియు వనమాలి కొలఁదియుఁగాంచి నా
కొలఁదియు నెఱిఁగి వారల మదీయ
దివ్యాస్త్ర బలమునఁ దెగటార్ప నగునని
యే నిశ్చయించితి; నెట్టు లనివఁ
గడుఁ బెద్దకాలంబు గంధ పుష్పాదులు
నర్చించుచున్నాఁడ ననుదినంబు
ఆ. దొనఁ గరంబు భక్తి నునిచిన నున్నది
యహిమయంబు దారుణాస్త్ర: మింత
యంత యనక యెదిరి నాహుతి గొను దాన
జిష్ణు నోర్తు నొండెఁ గృష్ణు నోర్తు. 45

వ. భార్గవాస్త్రంబున నొక్కనిం బొరివుత్తు నట్లుఁగాక యాదవ పాండవ నివహంబు లోనం గృష్ణార్జునులయందు లక్ష్మీ విజయంబులు సుప్రతిష్ఠితంబులై యుండు; నయ్యిరువురం బొదివి పెనంగం గనుటకంటె మేలునుం గలదే? వారల గరుడ కపి ధ్వజంబులుఁ జక్ర గాండీవంబులు బెండు మానుసులకు భీషణంబులు గాని నాకుఁ బరితోషణంబులు వేవురు గోవిందులుఁ బది వేవురు పార్థులుఁ బన్నినం బోరెద; నీవు మహాయుద్ధ కోవిదుండవు గామింజేసి వెఱచఱచి కాఱు లఱచెద వక్కడి పక్షపాతంబునఁ బ్రేలెదవో యెఱుంగ నింక నిట్టిమాటలాడితేనిఁ బ్రాణంబులు కొఱ యొల్ల వని పలికి వెండియు. 46

కర్ణుఁడు శల్యుని పైఁ గోపించి యతని దురాచారంబు లుగ్గడించుట.

సీ. విను పాపదేశ సంజనితుండ వగు నీకు
దుర్బుద్ధి గాక సద్బుద్ధి కలదె?

క్షత్రియాధమ! నీచ! కలదు లోకంబున
నా బాల గోపాలమైన వాక్య
మతి కుటిలుండు సుగతుఁడు గాఁ డేమిటఁ
జెలికిఁ గీడొనరించుఁ జెట్ట వలుకు
దుష్టాత్మకుఁడుఁ గడుఁ గష్టుఁడు మద్రకుం
డనునంత వట్టుఁ బ్రకత్యక్షమయ్యె.

ఆ. వావి లేక యెల్ల వనితలుఁ బురుషులుఁ
గలయమీకు నెగ్గుగాక యుండు
మున్నుగల్లు పిదపఁ జన్నుఁబాలై పెరుఁ
గుదురు సెప్ప నేల గుణము లింక. 47

క. పలువురకుఁ బుట్టి నిచ్చలుఁ
గలు ద్రావుచుఁ బెరిఁగి యెట్లు గఱతురు శీలం
బులు నుచితము లగు భాషణ
ములు, నీ విమ్మాట లుడిగి పొదపొద మనికిన్. 48

చ. మఱియొకఁ డేను జెప్పెద, నమానుష విక్రమలీల నల్లడం
బఱపియుఁ జంపియున్ రిపునృపాలక సైన్యము రూ పడంచి మై
దొఱఁగుట యొప్పదే? తనువు దూఁటులుగాఁ బెఱవారి గెల్పుకో
లుఱ దొకొ! నాదు పెం పుడుకు నోపుదురే నిను బోఁటు లెమ్మెయిన్. 49

వ. కినియించి గదం దలవగుల వ్రేటువడక యూరక తేరువోని మ్మనవుడు మద్రపతి
యతిని నవలోకించి. 50

ఆ. హితము సెప్పఁదగనె యే నీకు? నదియును
గాక నీ రథంబు గడపుచుండి
కౌరవాధినాథ కార్యార్థి నగు నాకు
నున్నరూపు సెప్పకుండ నగునె. 51

ఉ. సారథి దక్షుఁడై రథికసారము రథ్యబలంబు నాయుధో
దారత మానమున్ రణవిధంబు నిమిత్త శుభాశుభత్వ ని
ర్ధారణమున్ మదిం గని హితం బెఱిఁగించుట నీతి; గాన నీ
వీరసమెత్తి నోఁబలికి తేనియుఁజెప్పుదు సూతనందనా. 52

వ. ఏ నేమి తప్పు సేసిన గదం దలవగుల వ్రేసెదవు? నీ విట్లంటివి గదా యని
హితోపదేశంబు సేయ మాన నేర్తునే? యిది యొక దృష్టాంతంబు వివరించెద
వినుము; విని నీవు నా చెప్పినట్ల చేసితేనియు మేలు సేయకుండినం గడు మే
లని యిట్లనియె. 53

సీ. అంబుధిలో నొక్క యలఘుతర ద్వీప
మున ధర్మవర్తి నాఁ జను నరేంద్రు
పురమున నొక వైశ్యవరుఁ డధ్వరాది స
త్కర్మరుఁడును శాంతిదాంతియుతుఁడుఁ
గరుణాపరుఁడు దాననిరతుండు ధన ధాన్య
శోభియు బహుపుత్ర లాభ విలసి
తుండు నై వర్తించుచుండఁగ నిలు సేరె
నొక కాకి; యతని పుత్రకులు దాని

తే. కెంగిళులు వెట్టి కొనియాడ నెలమిఁ బెరిఁగి
క్రొవ్వి కడుమీఱి యెట్టి పక్షులును దన్నుఁ
బోల వనియెడు దుర్మాసమునఁ దృణీక
రించి యది పెక్కు భంగులఁ గ్రీడ సలుపు. 54

వ. ఇట్లు విహరించుచుండ నొక్కనాఁడు గొన్ని హంసంబులు పక్షబలంబున
సుపర్ణుతో సరిసేయం దగునట్టివి సముద్రంబు చేరువఁ జనం గని యా
కోమటికొడుకు లక్కాకంబునకు వానిం జూపి యిట్లనిరి. 55

క. 'పులుఁగులలో నీ వెక్కుడు;
విలసద్గతి నంచ లిట్లు వినువీథిఁ గరం

బెలమిం జనియెడు వీనిం
గలసి పఱచి గెలువవలదె గతుల బహులతన్.

వ. అని తారతమ్య జ్ఞానహీను లగు నయ్యల్పబుద్ధులు సెప్పిన నుచ్ఛిష్ట దర్పితం బగు నదియును మౌర్ఖ్యంబునం దానంతటి దాన నని తలంచి వాని దెసకుం జని మనంబున వీనిలో మేటి యెయ్యదియో యనుచుం జేరి తన చూడ్కికి వచ్చిన యంచం బురుడించి పఱతము రమ్మని పిలిచిన నయ్యంచలన్నియు నిలిచి పెలుచ నవ్వి యవ్వాయసంబున కిట్లనియె. 57

క. 'మానససరసి వసింతు మ
హీనబలము జవముఁ బక్షు లెల్లను బొగడం
గా నెందుఁ దిరుగుదుము; ద
వ్వైనను ఖేదంబు లేదు హంసల మగుటన్. 58

వ. ఇట్టి మాయందును. 59

క. బలశాలి యైన హంసముఁ
బిలిచితి పురుడించి పాఱ బేలతనమునన్
గలవే యింతకు మును హం
సలతోఁ బురుడించు వాయసంబులు జగతిన్. 60

సీ. అనుటయుఁ గాక మిట్లను హంసములతోడ
గతులు నూటొక్కటి గలవు వాన
నొక్కటొక్కట శతయోజన వ్యాప్తి నే
మెఱయుదుఁ బొడవుగా మీఁది కెగసి
చనుట యచ్చటనుండి చక్క నేలకుఁ జోదు
వట్టి డిగ్గుట దూర పాతభంగి
సంగతి పరువడి చాలులీలా గతి
వక్రయానము వలయక్రమంబు

ఆ. లోనుగాఁగ నెట్టు లైనను మీకోరి
నట్ల పఱచి మేటి యంచ యైన
దాని నిపుడ గెలుతుఁ దక్కటి యంచలు
భయము వొందఁ గాకి పదువు వొంగు. 61

కాకము హంసముతో సముద్రముమీఁదఁ బఱచి భంగపడుట

వ. అనుటయు విని ము న్నాహూతం బైన హంసం బక్కాకంబు నాలోకించి. 62

ఆ. నూఱుగతుల నీవు వాఱు దే నన్నియు
నెఱుఁగఁ బలుఁగు లెల్ల నెట్లు వాఱు
నదరి యాకసమున నిడుబాట పట్ల పా
ఱుదము రమ్ము జలధి చదల' ననిన. 68

వ. అయ్యెడం గూడిన కాకంబు లపహసించి శతప్రకారగతి యగు దీనితో నేకయాన పర్యవసానహీన సముత్సాహ దోహలి వగు నీ వెట్లు మచ్చరించెదవు; పఱచి భంగపడియెదవు గాక' యనుటయు నమ్మరాళం భాగమిం బాసి పఱవఁ దొడంగినం దోన యవ్వాయసంబునుం బఱచె నిట్లు రెండును మున్నీటిపై మిన్ను దఱిసి పాఱునట్టియెడ. 64

క. రాయంచ మందగతిఁ జను
వాయస మతితీవ్రభంగి వలను మెఱసి లీ
లాయితము లొప్ప బహుగమ
నాయాసము నొంది పఱచు నగ్గలిక మెయిన్. 65

ఆ. ఎలమిఁ గడచి పోవుఁ బిలుచుఁ గ్రమ్మఱి వచ్చి
ముక్కు ముక్కు మీఁద మోపుఁ జుట్టు
నేచి తిరుగు నీఁక లీఁకలతో రాయుఁ
నోరయుఁ జిత్రగతుల మురియు నవ్వు. 66

వ. ఇవ్విధంబునం గాకం బనేక ప్రకార ప్రసరణ చతురంబై సంచరించుటం జూచి ముదితంబు లైన వాయసంబు లధిక స్వరంబుల మెఱయుచు హంసంబుల

గేలికొని నవ్వుచుఁ దరువులపయిం ద్రుళ్లి త్రుళ్లి యాడుచు 'మరాళంబు
పరాభవంబుఁ బొందెడుఁ జూడుం' డని పెద్ద యెలుంగునం బలుకుచుండఁ
దదీయ కలకలం బాలించి హంసంబు భరితోత్సాహం బై. 67

క. పొడవునకు నెగసి యెప్పటి
పడమటి దెస నిగిడి పెలుచఁ బఱచినఁ గూడం
గడు రయమునఁ జని యంచం
గడవంగా కీలకఱచి కాకము పాఱున్. 68

వ. పాఱిపాఱి డయ్యుటయు నయ్యంచ యుదంచిత త్వరితగమన కళా వైదగ్ధ్యంబు
మెఱయం బఱచిన బీఱవడి కాకం బాకులాంతరంగంబును వికలాంగంబును
నై యిట్లని వితర్కించు. 69

క. 'నేరక తొడరితిఁ గాల్కొన
భూరుహములు లతలు గిరులుఁ బొద లేమియు లే;
వారయ బహుసత్త్వ మయము
వారిధి డిగి సోఁకినపుడ వలయుం బొలియన్.' 70

వ. అనుచు దీన మానసం బయి భయంబునం గలంగి డస్సి సొగసి యవశత
నంతకంతకు డిగుచున్న యక్కాకిం గనుంగొని కలహంసం బిట్లనియె. 71

ఆ. 'నీ వనేకగతులు నే ర్తిది యే గతిఁ
జనుట చెపుమ వాయసంబ! యేను
గడవ నరిగి పిలువఁగా నేల తడసెద?
వెఱక లేటి కిట్టు లెడల విడువ. 72

వ. అనియె నట్టియెడ. 73

క. తలకొని జలములు పక్షం
బులు దుండము దోఁక సోఁక బొరిఁబొరి నెగయన్
బలమఱి మెయి దిగఁబడఁగా
సొలసి యెగయలేక వాయసుఁడు వెగడొందెన్. 74

వ. ఇట్లు మున్నీటి నీటి పయింబడి యగ్గలం బగు దురవస్థకు బెగ్గలంబు నొందు
కాకంబు నాలోకించి పలుక నగుం గాక పలికినట్ల యెవ్వరికిఁ జేయఁ దీరుఁ
బని తీరెంగదా యనిన రాయంచకు నక్కాకం బిట్లనియె. 75

క. 'ఎంగిళులు గుడిచి క్రొవ్వునఁ
బొంగిన మెయితోడ గర్వమునఁ దిరుగుచు నా
కుం గలదె యెందు నెదురు? వి
హంగమ పతి నైన గెలుతు' నని మును దలఁతున్. 76

క. నాకొలఁది యిప్పుడెఱిఁగితి
నీ కరుణాలోకనంబు నిగిడించి శర
ణ్యా! కావు నన్ను; మగుడం
గాకులలోఁ గలుపఁ దగవు గాదే నీకున్. 77

వ. అని యిత్తెఱంగున. 78

క. ఆకులతఁ బొంది పలుకుచుఁ
గా కా యని చంచుఁ దెఱచి కడు నఱచుచు నీ
రాకరమున మునిఁగెదు న
క్కాకిం గని హంస పరమకారుణ్యమునన్. 79

క. వెరవునఁ దత్తనువుం దన
చరణంబుల నిఱికి యెత్తి చా వుడిపి బల
స్ఫురణంబు మెఱయ వీఁపున
ధరియించుచు వచ్చెఁ బక్షితతులు నుతింపన్. 80

వ. ఇవ్విధంబునం దెచ్చి యెప్పటి నెలవున డించి రాయంచ యక్కాకి దెప్పిఱిన
దానితో నచ్చటి కాకులు విన నింక నిట్టియ వినయంబు లెన్నండును జేయకు'
మని పలికి నిజ సహచరంబు లగు మరాళంబులుం దానును వలయు
చోటికిం జనియె: నీవు నా కోమటి కొడుకుల యెంగిలి కూటం బెరిఁగిన
యక్కాకంబు చందంబునఁ గురుకుమారుల యెంగిళులు గుడిచి క్రొవ్వి

యెక్కుడువారల ధిక్కరించెదవు; నీకొలఁది యెఱుంగవు దీనం జేటు వాటిల్లుఁ
గాన తేటపడ నెఱింగించెద నాకర్ణింపుము. 81

చ. 'విరటుని గోపుల మరల వెల్చి మదంబున నీదు తమ్మునిం
బొరిగొనఁ బార్థుఁ దాఁక కెటుపోయితి నాఁ డల ఘోషయాత్రలోఁ
గురుపతి డించి క్రీడి కృపకుం దగుపాత్రము సేసి యెక్కడన్
సురిఁగితి చెప్పుమా నిజము సూతతనూభవ నాకు నేర్పడన్, 82

వ. అని వెండియు, 83

చ. 'పనివడి జామదగ్న్యుఁడు సభన్ వినిపింపఁడె మీకు నెల్ల న
ర్జును భుజవైభవంబు మధుసూదును పెంపును నాఁడ ద్రోణ శాం
తనవులుఁ జెప్పరే బహువిధంబుల వారల గెల్వరామి మున్
వినమె? యెఱింగియున్ మఱియు వీఱిఁడి మాటలు వేయు నేటికిన్. 84

క. ఒంటి మెయిఁ దాఁక నాము
క్కంటికి వశమగునె కృష్ణ గాండీవుల ని
ట్లంట యుడిగి తగు రథికుల
జంటగొని రణమ్ము సలుపు శత్రులు దలఁకన్. 85

తే. గొంతికొడుకును దేవకికొడుకు మనము
గనియెదము దినకర నిశాకరులుఁ బోలె
వెలుఁగ నయ్యెడ ఖద్యోత విలసితంబు
తోడి దగుఁగాక నీ పెంపు దోఁపఁగలదె. 86

వ. అనిన విని కర్ణుండు గమలనాభుని పెంపును బార్థు బలిమియు నెఱుంగక
యే నేల వారిఁ దొడరెద? నీ వెట్లు చెప్పినను దొడరుదుఁ దొడరి వారొండె
నేనొండె నగుదు నింతియ నీవు వెడమాట లాడక యుడుగు' మని పలికి
యచ్చటి మహీపతులు విన నమ్మద్రపతి కిట్లనియె. 87

I. ప్రాచీన సాహిత్యం

3. సావిత్రి సత్యవంతుని వివాహం-ఎర్రన

(ఆంధ్రమహాభారతం-ఆరణ్య పర్వము-సప్తమాశ్వాసము 196వ పద్యం నుండి 275వ పద్యం వరకు)

కవి పరిచయం:

ఎఱ్ఱాప్రెగ్గడ కవిత్రయములో మూడవ వాడు. ఇతడు క్రీ.శ. 1328 నుండి 1349 వరకు అద్దంకిని రాజధానిగా చేసికొని కృష్ణా, గోదావరీ మధ్య భాగము నేలిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి. తల్లిదండ్రులు ప్రోతమాంబ, సూరనార్యుడు. ఎఱ్ఱన నియోగి బ్రాహ్మణుడైన శివ భక్తుడు. పాకనాటి సీమలోని గుడ్లూరు నివాస స్థలము. వృద్ధాప్యమున చదలవాడలో కొంతకాలముండెను, ఇంటి పేరు కూడా చదల వాడే అయింది.

ఎఱ్ఱన శ్రీమదాంధ్రమహాభారతము అరణ్య పర్వమున కొంత భాగమును పూరించి మహాకవి పదవీ నొందెను. నన్నయ తిక్కన్నలతోపాటు కవిత్రయములో ఒకడై నిల్చెను. శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడని బిరుదులు వహించెను. నృసింహపురాణము, రామాయణము, హరివంశములను రచించెను. సూక్తి వైచిత్రి ఎఱ్ఱన రచనలో కన్పిస్తుంది.

సావిత్రి సత్యవంతుని వివాహమను పాఠ్యాంశము ఎఱ్ఱన కవికృతమైన శ్రీమదాంధ్ర మహాభారతం అరణ్యపర్వములోని సప్తమాశ్వాసము నుండి గ్రహింపబడినది. ఈ పతివ్రత కథను ధర్మరాజునకు మార్కండేయ మహర్షి చెప్పెను.

పూర్వ కథాంశము:

మద్రదేశమునకు రాజైన అశ్వపతి సంతానమునకై పదునెనిమిది యేండ్లు సావిత్రీ దేవికి పూజ చేసెను. అంత అశ్వపతికి ఆ సావిత్రీదేవి ప్రత్యక్షమై వరమడుగుమనగా ఒక పుత్రు నిమ్మనికోరెను. కానీ దేవి "నీకు పుత్రికయే జన్మించును. ఒక సందర్భమున నేను నీ కోరికను బ్రహ్మ దేవునకు తెలుపగానతడు నీకు కన్యనే నిర్దేశించెను. ఆమె కారణంగా నీకు పుత్రశత లాభము కల్గునని" చెప్పి ఆ దేవి అంతర్ధానమయ్యెను. అశ్వపతి భార్య మాళవి. ఆమెకు సావిత్రియను బాలిక జన్మించి క్రమముగా పెద్దదయ్యెను. ఆమెకనుకూలుడగు భర్త ఎవరోనని తండ్రి విచారించుచుండెను.

సావిత్రి సాళ్వపతియైన ద్యుమత్సేనుని కొడుకు అగు సత్యవంతుని గుణ, రూప సంపదలను గురించి విని అతనియందు తన మనసును లగ్నమొనర్చెను. సిగ్గుచే ఈ విషయము తండ్రికి చెప్పకుండెను. ఇట్లుండ ఒకనాడు అశ్వపతి వద్దకు నారదుడు వచ్చియున్న సమయాన,

అచ్చటకు సావిత్రి వచ్చెను. నారదుడామెను చూచి తగిన వరునికిచ్చి వివాహము చేయుమని ఆమె తండ్రికి చెప్పెను. అపుడశ్వపతి కుమార్తెతో నీకు తగిన వరుని నేను గాంచనైతిని. నీవే ఒకనివరింపుమనగా – ఆమె సిగ్గును వదలి సత్యవంతునిపై తనకు గల ప్రేమను వెల్లడించెను. ఆమె సాళ్వపతి ఇప్పుడు అంధుడై, రాజ్యభ్రష్టుడై వనవాసము నుండెనని తెల్పెను. అంత అశ్వపతి సత్యవంతుని వివరములు తెల్పుమని నారదుని కోరెను. నారదుడు సత్యవంతుని వివిధ గుణకీర్తన చేసెను. కాని అతడు నేటికి సరిగా ఒక సంవత్సరమునకు మృతి నొందునని చెప్పెను. నీ కుమార్తె పుణ్యవశమున సత్యవంతుడు పూర్ణాయుష్మంతుడగునని, వారిరువురికి వివాహము చేయుమని చెప్పివెళ్ళెను.

ప్రస్తుత పాఠ్యభాగము ఎర్రన రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ఆరణ్య పర్వంలోని సప్తమాశ్వాసం నుండి గ్రహింపబడిన "సావిత్రి సత్యవంతుని వివాహం" లోనిది.

సావిత్రి సత్యవంతుని వివాహం బగుట

వ. అనుటయు నయ్యంధనృపతి తత్సంబంధంబునకు సంతసిల్లి నిజాశ్రమవాసులైన మునులం గూర్చుకొని శుభలగ్నంబున సత్యవంతునకు సావిత్రిం బరిణయంబు సేసె; నయ్యశ్వపతియునుం గూఁతునకు నల్లునకు వివిధాంబరాభరణాది వస్తువిశేషంబు లొసంగి నిజపురంబున కరిగెఁ; బదంపడి. 196

తే. పడఁతి రమణీయభూషణాంబరవిలాస
ముజ్జగించి వనాంతరయోగ్యలీల
వల్కలాజినవసనయై వదల కధిక
భక్తి భర్తృ శుశ్రూషణపరత నుండె. 197

క. ఆ మెలఁత సేయు సవినయ
సామకథల మృదుగభీరసంభావనలన్
మామయు నత్తయు సంతో
షామృతమునఁ దేలి రంతరంగములఁ దగన్. 198

వ. సావిత్రియుఁ దనమగని యాయుఃప్రమాణంబు నారదముని చెప్పిన దినంబు మొదలుగా ననుదినంబును లెక్కయిడికొనుచుండె; నిట్లు వర్తిల్లుచుండ నాలుగుదివసంబులు గొఱంతగా నొక్కసంవత్సరంబు గడచిన. 199

క. నాలవుదినంబు పతిమృతి
కాలం బని మది నెఱింగి కడునిష్ఠమెయిం
జాల భరంబుగఁ బూనెను
బాల త్రిరాత్రోపవాసపరమవ్రతమున్. 200

వ. దానికి విస్మయంబంది ద్యుమత్సేనుండు గోడలిం బిలిచి, 'తల్లీ! యిట్లేల దుస్తరం బగు వ్రతంబు దొడంగి?' తనిన నమ్మద్రరాజతనయ వినయంబుతో నిట్లనియె. 201

క. 'మీరు మదీయం బగు వ్రత
భారమునకు వగవవలదు; పరమశుభంబుల్
గోరి యొనరింపఁ బూనితిఁ;
గారణమును మీకు నెఱుఁగఁగా నగుఁ బిదపన్.' 202

వ. అనిన నతం 'డట్లైన మేలు గాక' యనియె; నంతఁ జతుర్థదివసంబున. 203

సీ. కదురేపకడయ మేల్కని యింతి నిజభర్తృ
మరణదినం బని మానసమునఁ
దద్దయు శోకసంతాపంబు గదురంగ
దినముఖోచితవిధుల్ దీర్చి భక్తిఁ
బతికి సమంచితపావనపరిచర్య
యప్పుడు కదువేడ్క నాచరించి
యత్తకు మామకు నచటివృద్ధులకును
వేర్వేఱ ప్రణమిల్లి వేడ్క వారు

తే. తనకు సౌభాగ్యభాగ్య వర్ధనము గాఁగ
నిచ్చు దీవన మదిలో గ్రహించి యున్నఁ
బ్రొద్దు జా మెక్కుటయుఁ బూవుఁబోఁడిఁ బిలిచి
మామ యిట్లని పలికె సన్మాన మెసఁగ. 204

క. 'కదునుగ్రం బగు వ్రత మిది
దొడఁగితి; దివసత్రయంబుతో నది సెల్లెం;
బదతిరో! యెంతయు డస్సితి;
దడయక పారణ యొనర్పఁదగదే యింకన్.' 205

వ. అనిన సావిత్రి యతని కిట్లనియె. 206

ఆ. 'అధిప! ప్రొద్దుగ్రుంకునంతకు నేఁడును
గుడువఁదగదు నాకుఁ; గోరి యిట్లు
గాఁగ వ్రతముఁ బూనుకాలంబునన యేను
నిశ్చయించుకొనిన నియమ మిదియ. 207

వ. అనియె; నప్పుడు సత్యవంతుండు సమిత్కుశఫలాహరణార్థంబు వనంబునకుం గదలినం జూచి సావిత్రి యతనిఁ జేరంజని 'వనంబున కేనును నీతోడఁ జనుదెంతుఁ; దోడ్కొనిపోవలయు' ననిన నతండు 'నీవు త్రిరాత్రోపవాసంబునం జేసి యెంతయు డస్సినదానవు; రానోప' వనిన నత్తన్వి వాని కిట్లనియె. 208

మ.'ఉపవాసశ్రమ మించుకేనియును నాయుల్లంబునం దోఁప దీ
విపినంబుజ్జ్వలపుష్పపల్లవఫలావిర్భూత నానాలతా
గపరీతం బన విందుఁ; జూడఁగ మదిం గౌతూహలంబయ్యె; న
న్నుపరోధింపకు మింతవట్టు చన వీ యుక్తుండ వెబ్బంగులన్.' 209

వ. అనిన నతం 'డట్ల కాక చనుదె' మ్మనుటయు సావిత్రి కచనుదె' మ్మనుటయు సావిత్రి చయ్యనంజని భార్యాసహితుండయి యున్నతనమామకుం బ్రణమిల్లి 'మీకొడుకు వనంబునకు నగ్నిహోత్రార్థంబు సమిధలు దేర నరిగెడు; నాకును నతనితోడన చని వనంబు సూడ వేడుక యయ్యెడు; మీరు నా కివ్వరంబు గృపసేయవలయు' ననిన వారును 'నిమ్మగువ యెన్నండును నెయ్యదియును నడుగ; దిత్తెఱంగు దీనికింబ్రియంబై యున్నది; మాకు నివారింపనేల?' యని తలంచి యనుమతించుటయు, నయ్యిరువురయదుగులం బడి వీడ్కొని. 210

సత్యవంతుఁడు సావిత్రీసహితుండై వనంబునకుం బోవుట

క. చిత్తంబునఁ బైకొనియెదు
నుత్తలము నడంచి ముఖపయోరుహమునఁ ద
ళ్కొత్తెడు వెడనవ్వునఁ బ్రియు
చిత్తం బిగురొత్తఁ జనియెఁ జెలువ యడవికిన్. 211

వ. ఇట్లాదంపతులు మందగమనంబున నరిగి పరిసరారణ్యంబు దఱియం జొచ్చి; రప్పుడు. 212

సీ. కమనీయ కమలినీ కల్లోలవీథులఁ
గదలు రాయంచలగతుల యొప్పు,
బహుపుష్పపల్లవప్రకర చిత్రితములై
తనరారు తరులతాతతుల సొంపు,
మకరందరసపానమదవిలోలంబులై
క్రాలెడి యెలదేఁటి గముల యులివుఁ,
బరిపక్వమంజుల ఫలరసోద్ధతములై
పలుకు రాచిలుకల పటురవంబుఁ,

ఆ. బ్రియుఁడు వేఱు వేఱ ప్రీతిమైఁ జూపుచుఁ
జెప్పుచును జనంగఁ జిగురుబోఁడి
గనుచు వినుచు నిర్వికారసల్లాప మిం
పాఠ నతనితెఱఁగు నరయుచుండె. 213

వ. తదనంతరంబ యారాజర్షినందనుండు మధురంబు లగు ఫలంబులు గోయుచు
గరిడియ నిండించి, యొక్కయెడఁ బరశుపాతంబునఁ గాష్ఠదళనంబు
సేయందొడంగి శ్రమంపడి యొల్లంబోయి గొడ్డలి పుడమిపై వైచి, నిరంతర
నిశ్వాసవేగ విషణ్ణవదనుం డగుచు సావిత్రిం గనుంగొని. 214

చ. ఒడలు వశంబు గాదు, భ్రమ నొందినయట్లు మనంబు దూలెడిం,
గడఁగి శిరంబు శూలవిశిఖప్రకరంబున నొంచినట్టి ద
య్యెడు, నిలువంగ నోప; నొకయించుకసేపు శ్రమంబు దీఱ నీ
యెడ శయనింతు' నావుడు సితేక్షణ మెత్తని సంభ్రమంబుతోన్. 215

క. తనయంకతలము ప్రియుశిర,
మున కుపధానముగఁ జేయ భూపతనయుఁ డొ
య్యన వ్రాలి సోలి నిశ్చే
తనుఁడైనట్లుండెఁ; గొంతతడవున కెదురన్. 216

మ. కనియెం గోమలి నీలమేఘవిలసత్కాలాంజనాకారు, ఘో
రనిశాతోత్కటదండ్రు, నుజ్జ్వలచలద్రక్తాక్షుఁ, బ్రత్యగ్ర కాం
చనవర్ణాంబరు, నంత్యకాలదహనజ్వాలాప్రచండున్, జగ
జ్జనసంత్రాసను, నొక్కదివ్యుఁ, బటుపాశప్రౌఢహస్తోద్ధతున్. 217

వ. అప్పురుషుండును నధికసంరంభంబున సత్యవంతుం గదిసిన నయ్యింతి
యెంతయు భయంబునం బ్రియునిశిరం బొయ్యన దిగువం జేర్చి నిల్చి
కృతాంజలియై 'యయ్యా! నీ వెవ్వ? రియ్యెడకు నెయ్యది సేయం దలంచి
విజయంచేసి?' తనిన నతం డిట్లనియె. 218

సీ. 'కాలుండఁ జువ్వె యేఁ గమలాక్షి! నను నీవు
మహిత పాతివ్రత్యమహిమఁ జేసి
కానంగఁ జాలితి; కానరా దన్యుల;
కిదె నీదుభర్తకు నిపుడు కాల
మగుటయు వీఁడు మహాపుణ్యనిధి గాన
యితరులఁ బనుపక యేన వీనిఁ
గ్రచ్చఱఁ గొనిపోవఁగాఁ జనుదెంచితి'
నని యుగ్రభంగి నయ్యంతకుండు

ఆ. ధరణినాథతనయుతనువునఁ బ్రాదేశ
పరిమితాత్ముఁ డగుచుఁ బ్రజ్వరిల్లు
జీవు వెడలఁ దిగిచి, చెచ్చెర నతిదీర్ఘ
భయదపాశనికరబద్ధుఁ జేసి. 219

మ. కొని వేగంబున దక్షిణాభిముఖుఁడై ఘోరంపుమార్గంబునం
జనఁగాఁ జొచ్చె; ననంతరంబ మదిలో సావిత్రి శోకంబు పై
కొనఁ బ్రాణేశ్వరుదేహ మొక్కయెడ సంగుప్తంబు గావించి యా
తనిపజ్జం దగఁ దాను నేఁగెఁ బదపద్మంబుల్ పొరిం దొట్రిలన్. 220

ఆ. దానిఁ జూచి దండధరుఁడు 'నీ విట్లేల
వచ్చెదవు లతాంగి! వలదు నిలువు
మింక; నీ కగమ్య మిటమీఁది తెరువెల్ల'
ననిన నతని కిట్టు లనియెఁ బొలఁతి. 221

క. 'పతు లెందుఁ జనిన నచటికి
సతులుం జనవలదె? నీప్రసాదమునను మ
త్పతిభక్తికతమునను సం
స్తుతగుణ! నా కరుగరానిచోటుం గలదే? 222

వ. సకలమార్గంబులయందును ధర్మమార్గంబు ప్రధానం; బట్టి ధర్మంబునకు నాధారంబు సజ్జనుల యని వినంబడు; సజ్జనసందర్శనంబెప్పుడు వృథగాదు గావున సజ్జనశేఖరుండ వనంజను నీదైన సందర్శనంబునంబరమశుభంబు నొందక యేను రిత్తజనంబులతెఱంగున నూఱక యెట్లు మగుడుదు?' ననిన దాని ప్రగల్భవచనంబులకు నద్భుతం బంది ధర్మం డిట్లనియె. 223

ఆ. 'తనులతాంగి! భవదుదారవాగ్భంగికి
మెచ్చు వచ్చె నాత్మ; నిచ్చువాఁడ
వేఁడు మొక్కవరము విభునిజీవితమొక్క
టియును దక్క నేది యయిన నొండు.' 224

సావిత్రి యమునివలన నభీష్టవరంబులు వడయుట

చ. అనవుడు మద్రరాజసుత ప్రాంజలియై సమవర్తితోడ ని
ట్లను 'రిపుకోటిచే నపజయంబును బొంది వనాంతరంబునం
దనవరతవ్రతాభిరతుఁ డైన మహాత్ముఁడు సాళ్వభూవిభుం
డనఘుఁడు లబ్ధచక్షుఁ డగు నట్టులుగాఁ గరుణింపవే మదిన్.' 225

క. నావుడు 'నట్టుల యయ్యెడు;
నీ విట రావలవ దుడుగు నెమ్మి' నని వెసం
బోవఁ దొడంగెను బితృపతి;
యా వెలఁదియు నంత నిలువ కరిగెఁ బిఱుందన్. 226

వ. ఇట్లు సనిచని మఱియు నిట్లనియె. 227

చ. 'ఎడపక వాఙ్మనఃక్రియల నేరికి హింస యొనర్పఁబూన; రె
య్యెడలను దీనులం గరుణ యేర్పడఁ బ్రోవఁగఁజూతు; రిచ్చుచోఁ
గడమ వడంగ నీ కెదిరి కాంక్షితముల్ దుదిముట్టఁ దీర్తు; రె
క్కుడు మదిఁ గూర్తు రాశ్రితులకున్; విను మిన్నియు నార్యధర్మముల్. 228

క. నీ వెఱుఁగనియది యెయ్యది
దేవోత్తమ! ధర్మగతులతెఱఁ గెల్ల భవ
ద్భావాధీన మగుటఁ గా
దే వెలసితి వీవు ధర్మదేవత వనఁ గాన్. 229

క. సమబుద్ధితోడఁ దత్త
త్సముచిత కర్మఫల మఖిలజంతుతతులకున్
సమకూర్చుట నీ కయ్యెను
సమవర్తి యనంగఁ బేరు జగదభినుతమై. 230

క. యముఁ డండ్రు నిన్ను నార్యులు
యమియింపుదు భూతతతుల నట్లగుటఁ దగన్;
శమనుండ వైతి కల్మష
శమనంబునఁ జేసి నీవు జలజాప్తసుతా!' 231

వ. అనినం బ్రేతపతి యాపుణ్యసతి కిట్లనియె. 232

క. 'తృషితుఁ డగు వాని శీతల
తుషారతోయములు మోదితునిఁ జేయుగతిన్
హృషితాత్ముఁ జేసె ననుఁ గ
ల్మషహరణము లైన నీ సమంజసఫణితుల్. 233

వ. కావున సత్యవంతునిప్రాణంబు దక్కందక్కినకోర్కియెయ్యది యైనం జెప్పుము; సఫలంబు సేసెద' ననిన సావిత్రి 'దేవా! వైరులచేత నపహృతం బైన రాజ్యం

బెప్పటియట్ల ద్యుమత్సేనుం బ్రాపించు నట్లుగా ననుగ్రహింపవే' యని వేడుటయు,
వైవస్వతుం 'డట్ల యగు' నని పలికి యి ట్లనియె. 234

ఆ. 'వలదు నిలువు మింక; వదలక నీభక్తి
మగని కెక్కెఁ; దుర్గమంపుఁ ద్రోవ యిది;
కృతంబు లయ్యె నెల్లయు; నీ విట
వచ్చు సెలవు లేదు వనజనయన!' 235

వ. అనిన నమ్మహాభాగ యతని కిట్లనియె. 236

క. 'ధర్మాత్ములు దమ సలిపెడు
ధర్మక్రియ దప్ప రెట్టి దశలందును మో
హోర్ములఁ దాపముఁ బుట్టవు
ధార్మికహృదయములఁ బ్రథమధర్మాధ్యక్షా! 237

క. కావునఁ బతియనుగమనం
బేవిధమున విడువఁదగునె? యెట్లయినను మో
హావేశముఁ బొందక ధ
ర్మావస్థితి సలుప వలదె యవహితబుద్ధిన్.' 238

తే. అనిన నంతకుఁడిట్లను 'సతివ! నీవు
ప్రకటధర్మవిశేష తత్పరవు గాన
యింక నొక వర మిత్తుఁ; బ్రాణేశు బ్రతుకు
వలదు గాని యొం డడుగుము వలయుదాని.' 239

వ. అనుటయు నక్కాంత గృతాంజలియై 'మాతండ్రిమద్రేశ్వరుండ పుత్రకుం;
డతనికిఁబుత్త్రశతలాభంబు గావలయు' నని యభ్యర్థించిన నట్ల కా నిచ్చితి
నని పల్కిధర్మరాజు 'నీవు గడుదూరంబు వచ్చి డస్సి; తింక మగుడుట లెస్స'
యని పలికిన నప్పతివ్రత యిట్లనియె. 240

తే. 'నాకు దప్పి యెక్కడిది? మనంబు భర్తృ
చరణపంకజాసక్తమై కరము భక్తి
నలరుచున్నది; సతులకు నన్య మెట్టి
దియును ధర్మమె భర్తృసంశ్రయము కాక! 241

వ. మఱియు నొక్క విన్నపంబు సేసెద. 242

ఆ. ఆత్మధర్మనిరతు లైన పుణ్యాత్ములు
దుర్లభులు సమస్తదురితములును
శాంతిఁ బొందు వారి సంసర్గమునఁదీర్ఘ
భూతమతులు వారు భూతలమున. 243

ఉ. వారల పేర్మిఁ గాదె శశివారిజమిత్రులు నిర్వికారసం
చారత నుల్లసిల్లెదరు, సర్వపయోనిధులున్ నిరాకులా
కారతఁ గ్రాలెడుం, గులనగంబులు నిశ్చలరూఢిఁ జాల నొ
ప్పారెడు భూతధాత్రి నిఖిలైకధురీణతఁ బేర్మిఁ బొందెడున్'. 244

వ. అని పలికి మఱియు నిట్లనియె. 245

తే. ఏడుమాట లాడినయంత నెట్టివారు
నార్యజనులకుఁ జుట్టంబు లగుదు రనినఁ
జిరసమాలాపసంసిద్ధిఁ జేసి నీకు
నేను జుట్టమ నని చెప్ప నేల వేఱ? 246

వ. కావున మిత్రమనోరథం బవశ్యకర్తవ్యంబుగాఁ జిత్తగింపు' మనిన నమ్మహాను
భావుం డబ్బామినిదెసం గనుంగొని 'నీకుం బ్రసన్నుండ నైతి నీ కిష్టంబైన
వరం బొక్కటి యిచ్చెద; నడుగు' మనిన నమ్మానిని యిట్లనియె. 247

క. 'మది సత్యవంతుజీవిత
మది యిమ్ముగఁ దొలఁగఁ బెట్టి యన్యంబుల ని
చ్చెద నని పలుకుదు మును నీ;
వది యిప్పుడు లేద; యింక నడిగెదఁ బ్రీతిన్. 248

చ. పతివిరహంబు దుస్సహము; భర్తృవినాకృత యైన కాంత దూ
షిత యగు సర్వమంగళవిశేషములందును గాన మత్ప్రియుం
దతులితకీర్తిశాలి సుగుణాఢ్యుఁడు సాళ్వసుతుండు లబ్ధజీ
వితుఁడుగ నిమ్ము ధర్మపదవీపరిరక్షణ! పుణ్యవీక్షణా! 249

వ. అనిన 'నట్లచేయుదు' నని యాక్షణంబ కృతాంతుండు సత్యవంతు నపగత
పాశుంజేసి యాసుందరి కిట్లనియె. 250

చ. 'కొను మిదె నీమనఃప్రియునిఁ గోమలి! వీఁడు చతుశ్శతాబ్దముల్
మను నిటమీఁదఁ; బుత్రులఁ గ్రమంబున నూర్వురఁ గాంచుఁ; గీర్తివ
ర్ధనుఁ డగు; సంతతాధ్వరవితానములం బరితుష్టి సేయు న
య్యనిమిషకోటి కెల్లను; నిజాన్వయమౌళివిభూషణం బగున్.' 251

వ. అని యాదేశించి యంతర్హితుండయ్యె; నక్కాంతయుఁ గ్రమ్మఱి చని యెప్పటియట్ల
జీవితేశ్వరు తల తొడలపై నిడుకొని కూర్చున్నయెడం గొండొకవడికి
లబ్ధచేతనుండై సత్యవంతుండు దెలిసి నిజవల్లభం జూచి యిట్లనియె. 252

క. 'కడుఁ దడవు నిద్ర వోయితిఁ;
బడఁతీ! ననుఁ దెలుపవలదె; బలియుఁ డొకరుఁ డె
క్కుడు జవమునఁ బట్టి బలం
బెడలఁగ ననుఁ దిగిచె; నాతఁ డెవ్వడు సెపుమా! 253

చ. అది కల గాదు, నిక్కువమ యైనటు లున్నది; నాకు నెంతయున్
మది వెఱపుట్టె' నావుడును మానిని యిట్లను 'నీకు నంతయున్
ముదమున రేపు సెప్పెదఁ; దమోమయమై యిదె శర్వరీముఖం
బొదవెఁ; విలంబనం బిచట నొప్పదు లెమ్ము నరేంద్రనందనా!' 254

మ. అదె నక్తంచరు లిందు నందును మహోగ్రాకారులై క్రందుగా
మెదలం జొచ్చిరి, ఘోరఫేరవరుతుల్ మిన్నందెఁ దీవ్రంబులై,
పదశబ్దంబులు మీఱిఁ జూడు కలయంబాఱం దొడంగెం బెనుం
గదుపుల్ గట్టి మృగంబు; లెంతయు భయోత్కంపంబు నా కయ్యెడున్. 255

క. విను! నీవు దడయుటకు మీ
జననియు జనకుండుఁ గరము సంతాపభరం
బునఁ బొందుదు రింతకుఁ; గ్ర
న్నన వారికి సంతసం బొనర్పవె యధిపా! 256

వ. అని పలికి తదీయవిషాదచేష్టితంబు లుపలక్షించి వెండియు. 257

చ. 'తమమును బెల్లుగాఁ బరఁగె, దవ్వు నిజాశ్రమభూమియున్, మదిన్
శ్రమమును బాయ దిప్పు డనుచందమ యైనఁ జనంగ నేల? యిం
పమరఁగ నింతప్రొద్దు సుగుణాకర! యిచ్చట నిల్చి రేపు వో
దమె? తెలుఁ గెద్ది?' నావుడును దన్వికి సాళ్వతనూజుఁ డిట్లనున్. 258

క. 'మానె శిరోవేదన, నా
మేనికిఁ దగ లావు వచ్చె, మెల్లన జరుగం
గా నేర్తుఁ, దల్లిదండ్రులఁ
గానక యే నెట్లు నిలుతుఁ గాననభూమిన్? 259

క. ఇంతకు మున్నెన్నఁడు నే
నింత తడవు వారిఁ బాసి యెందుఁ దడయ; నేఁ
డింతవడి మసలుటకు వా
రెంత వడిరొ! యేమి యైరొ! యెట్లున్నారో! 260

ఆ. సంధ్యప్రొద్దు నన్ను జనని యెన్నఁడు నిల్లు
వెడలనీదు; నేఁడు విపినభూమి
మధ్యరాత్రివేళ మసలుట కాయమ
యెట్టిపాటు పడెనొ, యే నెఱుంగ. 261

సీ. కౌఁగిట ననుఁ జిక్కఁ గదియించి శిరము మూ,
ర్కొంచును బాష్పముల్ గురియుచుండఁ
బట్టి 'మాయొడలులఁ బ్రాణంబులును నెల్ల,
యర్థముల్ నీవ; మాయన్న! నీవు

దెప్పగా సంసారతీరంబు సేరెద
మని తలంచెదము సు మ్మన్న! యన్న!
కన్నులు లేని మాకన్నులుఁ గాళులు
నీవ కదన్న! మా నిఖిలవంశ
ఆ. మును సముద్ధరించు మోపు నీ యదియ క
దన్న!' యనుచు నిట్టు లగ్గలంపుఁ
బ్రేమ ననుదినంబుఁ బ్రేముడింతురు వృద్ధు
లక్కటకట! యేమి యైరొ నేఁడు? 262

ఆ. అడవి కేఁగుదెంచి యడరంగ ఫలమూల
తతులు గొనుచు నేను దడయ కపుడ
పోవఁగాన నైతి; దైవోపహతి నింత
చిక్కువడితి; నేమి సేయువాఁడ! 263

క. నా యున్నచో టెఱుంగక
యా యాశ్రమవాసులైన యందఱ నతిదుః
ఖాయత్తుఁ డగుచు నడుగును
మాయయ్య దలంకి మాటిమాటికి నింకన్. 264

క. నావార్త వినక యింతకు
నావృద్ధులు భిన్నహృదయులై ప్రాణంబుల్
పోవిడుతురు గా కచటికిఁ
బోవం బనిగలదె యేనుఁ బుచ్చెద నసువుల్. 265

సత్యవంతుఁడు సావిత్రితోడ మరలి తనయాశ్రమంబునకు వచ్చుట

వ. అని బహుప్రకారంబులం బలవించి కన్నీరు నించిన, నక్కాంత దుఃఖాక్రాంత యగుచు నతని నాశ్వాసించి, నవమృణాళమృదులంబు లగుభుజంబులం గౌఁగిలించి యెగయ నెత్తిన, మెత్తన లేచి యతండు ధూళిధూసరితం బైన శరీరంబు దుడిచికొని గమనంబున కుత్సహించిన. 266

క. ఫలభారము దుర్భర మని
వెలఁది యచట నొక్కవృక్షవిటపంబున ని
మ్ముల గరడియ దగిలిచి యు
జ్జ్వల పరశువుఁ గొనుచు మృదులసంభ్రమలీలన్. 267

వ. జీవితేశ్వరువామబాహువు నిజవామభుజంబుపయి నిడికొని దక్షిణహస్తంబున నతని గ్రుచ్చి కౌఁగిలించి మందగమనంబున నాశ్రమదేశంబునకు మగిడె; నంత నక్కడ. 268

ఉ. కన్నులు వచ్చి యెల్లెడలుఁ గల్గొని వృద్ధనరేంద్రుఁ డాత్మకుం
గన్నులుఁ బోలె నైన తన గాదిలిపుత్రుఁడు గాననంబులో
నెన్నఁడు లేని యింత తడ వేటికిఁ జిక్కెనొ యంచు నార్తితోఁ
గన్నులు లేనియ ట్లతఁడుఁ గానక యేడ్చె సతీసమేతుఁ డై. 269

తరలము
కొడుకు నిందును నందు రోయుచుఁ గోరి ప్రేమభరంబునం
గొడుకుసద్గుణకోటి యెల్లను గోటిభంగుల నోలి ను
గ్గడన సేయుచు సత్యవంతునిఁ గానరే మునులార! యే
యడవిలోపల నంచు హాసుత! యంచు ధైర్యము డించుచున్. 270

వ. ఉన్నంతఁ, దదాశ్రమవాసులైన మునులందఱు నతనిం బొదివికొని తదీయ నయనలాభంబునకు విస్మయం బందుచు నుచితవాక్యంబుల నతని నాశ్వాసించు చుండిరి; తదనంతరంబ యొక్క ముహూర్తంబునకు సావిత్రీసహితుండై చిత్రాశ్వుండు సనుదెంచిన నావృద్ధదంపతు లత్యంతహర్షంబున నతనిం గౌఁగిలించుకొని మూర్ధాఘ్రాణంబు సేసిరి; మునులు గరంబు సంతసిల్లి; రప్పు డారాజర్షి ముఖ్యుండు పుత్రునిం జూచి 'యయ్యా! యి ట్లేల వనంబున మసలి?' తని యడిగిన నతండు దాను జని పండ్లు గోయుటయును గాష్ఠదళనంబు సేయునెడం దల యేరు గదిరి నిలువనోపక విశ్రమించుటయుఁ దన్నొక పురుషుండు గలలోన నిగ్రహించుటయుం జెప్పునెడ సావిత్రి మామ కిట్లనియె. 271

సీ. 'ఈ రాజసుతునకు నిద్దినంబున మర
ణం బని మును చెప్పె నారదుండు;
మునినాథువచనం బమోఘంబు గావున
నేమఱ కేను నేఁ డితనితోడ
నడవికి నేఁగితి; నచట నీతఁడు సుప్తుఁ
డైయున్నయెడ వచ్చె నంతకుండు;
వచ్చి యివ్విభుని జీవముఁ గొనిపోవఁగ
వెనుకన చని యేను వివిధభంగి
ఆ. సత్యధర్మఫణితి సంస్తుతించుటయుఁ గృ
పార్ద్రచిత్తుఁ డగుచు నజ్జముండు
నాకు నెమ్మి నొసఁగె నాలుగువరములం
దొకట నితఁడు జీవయుక్తుఁ డయ్యె. 272

వ. మఱియు నొక్కవరంబు భవదీయనయనోన్మేషణకారణం బయ్యెఁ; దక్కిన వరద్వయంబున మీకు వైరి హృతరాజ్యసంప్రాప్తియు, మదీయజనకునకుఁ బుత్రశతలబ్ధియు నగు' నని చెప్పిన నయ్యిద్ధఱుఁ బరమానంద కందళితశీతల శిశిరహృదయులై కోడలి కిట్లనిరి. 273

క. 'ఆపత్సముద్రమగ్నం
బై పోయెడు నస్మదన్వయము పెంపెసఁగం
దేప యయి కడవఁ బెట్టితి;
నీ పుణ్యచరిత్ర కీర్తనీయము తల్లీ!' 274

వ. అని యభినందించి; రప్పు డయ్యిందువదనను మునివరు లందఱుఁ బ్రశంసావచనంబుల నుపలాలించి, వారల దీవించి నిజగృహంబులకుం జని; రంతం గతిపయదినంబులకు. 275

సీ. ఆ సాళ్వభూవిభునాప్తమంత్రులు మూల
భృత్యులుఁ బౌరులుఁ బృథివిఁ గలుగు

పెద్దలుఁ గూడి సంప్రీతి నాతని పాలి
కేతెంచి వినయసమేతు లగుచు
'నవనీశ! నీశత్రుఁ డాత్మీయమిత్రభే
దనమునఁ జేసి బాంధవసహాయ
సహితుఁ డై మృతిఁబొందె; సకలజనంబులు
నేకచిత్తంబున నిపుడు నిన్నుఁ
ఆ. బ్రకటరాజ్యపదవిఁ బట్టంబు గట్టంగ
వచ్చినారు; నిఖిలవసుధయందు
విస్తరిల్లె నీదువిజయఘోషము; భద్ర
గజము నెక్కి వేగ కదలు మింక. 276

క. ప్రాకటతపోబలంబున
నాకలితవిలోచనుండ వై యున్న నినున్
లోకేశ! చూడఁగంటిమి;
మా కన్నులు చల్లనయ్యె మాభాగ్యమునన్.' 277

వ. అనినం బ్రహృష్టహృదయుండై ద్యుమత్సేనుండు నాక్షణంబ తదాశ్రమవాసు లయిన మునుల నామంత్రణంబు సేసి, కొడుకుం దానును గజారూఢుఁడై బహుళచతురంగసేనాసంకులగమనంబునం బురంబునకుఁ జని సకల మహీరాజ్యంబును గైకొని, చిత్రాశ్వునకుం బ్రథితయౌవరాజ్యపట్టం బొసంగి పరమైశ్వర్యధుర్యం డయ్యె; నిత్తెఱంగున. 278

క. తన మగని నత్తమామల
జననీజనకులను దన్ను సకలంబును దా
ఘనముగ సముద్ధరించెను
జనవర! సావిత్రిధర్మచరితము కంటే! 279

తే. ఆ పతివ్రత యట్ల యీ యాజ్ఞసేని
పరమకల్యాణకర్మసంభావనీయ
యధిప! మిమ్మును మీయఖిలాన్వయంబు
నుద్ధరించు మహాభాగ్యయుక్తిఁ జేసి. 280

క. అని చెప్పి పాండుతనయుల
ననఘుల వీడ్కొని మునీంద్రుఁ డనుపమతేజో
ఘనుఁ డగు మార్కండేయుఁడు?
దన యాశ్రమమునకు నరిగెఁ దద్దయు నెమ్మిన్. 281

II. ఆధునిక కవిత్వం

1. శ్మశాన వాటి, శిశువు-గుర్రం జాషువా

కవి పరిచయం:

ఆధునికాంధ్ర కవులలో విలక్షణమైన కవి గుర్రం జాషువ. నవీన భావాలను ప్రాచీన ఛందస్సులో బంధించిన జాషువ గుంటూరు జిల్లా వినుకొండలో 28-9-1895న జన్మించారు. 24-7-1971 గుంటూరులో కీర్తిశేషులయ్యారు. ప్రాథమికోపాధ్యాయునిగా జీవితం ప్రారంభించి, తెలుగు పండితునిగా పని చేశారు. కొంతకాలం ఆకాశవాణిలో ప్రొడ్యూసర్‌గా కూడా విధులు నిర్వహించారు.

జాషువ గబ్బిలం, ముంతాజ్ మహల్, ఫిరదౌసి, స్వప్నకథ, నా కథ, క్రీస్తుచరిత్ర, బాపూజీ, నేతాజీ, ముసాఫరులు, కొత్తలోకం, ఏడుభాగాల ఖండ కావ్యాలు రచించారు. వీరి రచనల్లో అస్పృశ్యతా నివారణ, సంఘసంస్కరణ, దేశభక్తి ప్రధాన వస్తువులు. సాంఘిక దురాచారాలపై పోరాడడానికి కలాన్ని ఆయుధంగా చేసి రచనలు చేసిన అభ్యుదయ కవి గుర్రం జాషువ.

గుర్రం జాషువకు కవికోకిల, కవితా విశారద, మధురశ్రీనాథ, నవయుగ కవిచక్రవర్తి వంటి అనేక బిరుదులు కలవు. కళాప్రపూర్ణ, పద్మభూషణ్ వంటి ప్రభుత్వ సత్కారాలు; గండపెండేరం, గజారోహణం వంటి ప్రజల సత్కారాలు జాషువ కవిత్వానికి అలంకారాలయ్యాయి. ఆంధ్రదేశం యావత్తూ జాషువ కవిత్వానికి నీరాజనాలు సమర్పించింది. కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి కూడా వీరికి లభించింది. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా కూడా జాషువ పని చేశారు.

(1) శ్మశాన వాటి

ఎన్నో యేండ్లు గతించిపోయినవి గానీ, యీ శ్మశానస్థలిన్
గన్నుల్ మోడ్చిన 'మందభాగ్యు డొకఁడైనన్ లేచిరాఁ, డక్కటా
యెన్నా ళ్ళీచలనంబు లేని శయనం? బేతల్లు లల్లాడిరో!
కన్నీటంబడి క్రాఁగిపోయినవి నిక్కంబిందు పాషాణముల్!

ఆకాశంబును కాఱుమబ్బుగము లాహారించె; దయ్యాలతో
ఘూకంబుల్ చెరలాడసాఁగినవి; వ్యాఘోషించే నల్దిక్కులన్
గాకోలంబులు; గుండె ఝల్లుమనుచున్నంగాని యిక్కాటియం
దా కల్లాడిన జాడ లే; దిచట సౌఖ్యం బెంత క్రీడించునో!

ఇచ్చోట; నేసత్కవీంద్రుని కమ్మని
 కలము, నిప్పులలోనఁ గలుగి పోయె
యిచ్చోట; నేభూము లేలు రాజన్యుని
 యధికారముద్రిక లంతరించె !
యిచ్చోట ! నే లేత యిల్లాలి నల్లపూ
 సలసౌరు, గంగలోఁ గలసిపోయె
యిచ్చోట; నెట్టిపే రెన్నికం' గనుఁగొన్న
 చిత్రలేఖకుని కుంచియ, నశించె !
ఇది పిశాచులతో నిటాలేక్షణుండు
గజ్జె గదలించి యాడు రంగస్థలంబు;
ఇది మరణదూత తీక్ష్ణమౌ దృష్టు లొలయ
నవనిఁ బాలించు భస్మసింహాసనంబు.

ముదురుతమస్సులో మునిఁగిపోయిన క్రొత్తసమాధమీఁదు బై
బొదలు మిణుంగురుంబురువు పోలిక వెల్గుచునున్న దివ్వె, ఆ

ముద ముడివోయినన్ సమసిపోవుట లేదది దీప మందుమా?
హృదయముసుమ్మి, నిల్పి చనియె న్గతపుత్రక, యే యభాగ్యయో!

కవుల కలాలు, గాయకుల కమ్మని కంఠము లీ శ్మశానపుం
గవనులఁ ద్రొక్కి చూచెడి; నొకానొకనాఁ దల కాళిదాస భా
రవుల శరీరముల్ ప్రకృతిరంగమునం దిపు డెంతలేసి రే
ణువులయి మృత్తికం కలిసెనో కద ! కుమ్మరివాని సారెపై!

ఆలోకించిన గుండియ ల్గరఁగు; నాయా పిల్లగోరీలలో
నే లేబుగ్గల సౌరు రూపఱియెనో ! యేముద్దు నిద్రించెనో!
యే లీలావతి గర్భగోళమున వహ్నిజ్వాల జీవించునో ?
యీలోకంబున వృద్ధిగాఁదగిన యేయే విద్య లల్లాడునో ?

ఇట నస్పృశ్యత సంచరించుటకు దావేలేదు; విశ్వంభరా
నటనంబున్ గబళించి గర్భమున విన్యస్తంబు గావించి, యు
త్కటపుం బెబ్బులితోడ మేకఁ నొకప్రక్కన్ జేర్చి జోకొట్టి యూ
అటఁ గల్పించు నభేద భావమును, ధర్మం బిందుఁ గారాడెడిన్.

వాకొనరాని గొప్ప ధనవంతుని నిద్దపుఁ బాలఱాతి గో
రీకడఁ బారవేయబడి ప్రేలికలం బోరతాడు ప్రేత మే
యాకటి చిచ్చునన్ గుమిలి, యార్చి, గతించిన పేదవాని దౌ
నోకద! వానికై వగవఁ డొక్కఁడు; దాఁచదు కాటినేలయున్.

(2) శిశువు

బొటవ్రేల ముల్లోకములు చూచి లోలోన
నానందపడు నోరులేని యోగి
తల్లిదండ్రుల తనూవల్లరీద్వయికి వ
న్నియcబెట్టు తొమ్మిది నెలలపంట
అమృతంబు విష మను వ్యత్యాస మెఱుcగ కా
స్వాదింపc జను వెట్టిబాగులాcడు
అనుభవించుకొలంది నినుమడించుచు మరం
దము జాలుహేఱు చైతన్యఫలము
భాష రాదు; వట్టి పాలుమాత్రమె త్రాగు;
నిద్రవోవు; లేచి నిలువలేడు;
ఎవ రెరుంగ రితని దేదేశమోకాని;
మొన్నమొన్న నిలకు మొలిచినాcడు.

గాన మాలింపక కన్ను మూయని రాజు
అంబ కౌcగిటి పంజరంబు చిలుక
కొదమకండలు దేరుకొను పిల్లవస్తాదు
యుయ్యేల దిగని భాగ్యోన్నతుండు
ఊఊలు నేర్చిన యొక వింత చదువరి
సతిని ముట్టనినాటి సాంబమూర్తి
ప్రసవాబ్ధి తరియించి వచ్చిన పరదేశి
తనయింటి క్రొత్త పెత్తనపుదారి
ఏమిపనిమీcద భూమికి నేగినాcడొ
నుడువ నేర్చిన పిమ్మట నడుగువలయు;
నేండ్లు గడచిన ముందు ముందేమొకాని
యిప్పటికి మాత్ర మేపాప మెఱుగుc డితడు.

నవమాసములు భోజనము నీర మెఱుcగక
పయనించు పురిటింటి బాటసారి
చిక్కుచీcకటిc జిమ్ము జేనెcడు పొట్టలో
నిద్రించి లేచిన నిర్గుణుండు
నునుc జెక్కిళుల బోసినోటి నవ్వులలోన
ముద్దులు చిత్రించు మోహనుండు
అక్షయంబైన మాతృక్షీర మధుధార
లన్నంబుగాc దెచ్చుకొన్న యతిథి

బట్టc గట్టడు; బిడియాను బట్టువడుదు
ధారుణీ పాఠశాలలో జేరినాcడు;
వారమాయెనో! లేదొ? మా ప్రకృతికాంత
కఱపియున్నది వీని కాకలియు నిద్ర.

ఊయేలతొట్టి యే ముపదేశ మిచ్చునో?
కొసరి యొంటరిగ నూకొట్టుకొనును;
అంబతో తన కెంత సంబంధ మున్నదో?
యేడ్చి యూడిగముc జేయించుకొనును;
పరమేశ్వరం డేమి సరసంబు లాడునో?
బిట్టుగాc గేకిస ల్గొట్టుకొనును;
మూన్నాళ్ళలోన నెప్పుడు నేర్చుకొనియెనో?
పొమ్మన్నచో జిన్నబుచ్చుకొనును;

ముక్కుపచ్చ లారిపోయి ప్రాయమువచ్చి
చదువు, సంధ్య నేర్చి బ్రదుకునపుడు
"నాదు పసిడికొండ నారత్న" మని తల్లి
పలుకు పలుకు లితcడు నిలుపుకొనునె?

తనచేతి గిలకపండునకు ముచ్చట సెప్పు
బలుకలే దనుచుఁ గోపంబు సేయు
పొరుగింటి యిల్లాలి సరసఁ జేఁదరఁ జెంది
పరు లన్న భేదభావమును జూపు
మకరందమునకు సమ్మతిఁ జూపి నోరూరి
దరిఁజేరి, రుచుల భేదములు తెలియు
ప్రతిశబ్ద మీను నుగ్రధ్వాన మాలించి
కంపించి తల్లినిఁ గౌఁగలించు

దాయ లార్గురు నొకరు నిద్దరును దప్ప
చేరుకొన్నారు లీతని చిత్తవీథి;
జగతి నీతని జాతకచక్ర మందుఁ
బొంచియుందున దపయశంబో? యశంబొ?

వేదుల సత్యనారాయణ శాస్త్రి

కవి పరిచయం:

వేదుల సత్యనారాయణ శాస్త్రి తల్లిదండ్రులు గురమ్మ, కృష్ణయలు. వీరు తూర్పుగోదావరి జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం గ్రామంలో వికారి సంవత్సర పాల్గుణ బహుళ షష్ఠ బుధవారం (1900 మార్చి 22) రోజున జన్మించారు.

వీరు ఆంధ్ర విశ్వకళాపరిషత్తు నిర్వహించే ఉభయ భాషా ప్రవీణ పరీక్షలో ఉత్తీర్ణులై ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. శాస్త్రిగారు సంస్కృతాంధ్రంలలో చక్కని సాహిత్య సంపత్తి కలవారు. గురుకులవాసముచేసి గొట్టుపుళ్ల శ్రీనివాసాచార్యులు గారివద్ద కావ్యనాటకాలంకారములు పఠించిరి. చిలుకూరి సోమనాధశాస్త్రి సన్నిధానం వ్యాకరణాధ్యయనం సాగించాడు. చల్లా వేంకట నరసయ్య దగ్గర స్మార్తం కూడా పాఠం చేసాడు. ఇతని కవితా గురువులు కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి. విద్వత్పట్టభద్రులైన శాస్త్రి కాకినాడ, పెద్దాపురం, పేరూరు హైస్కూళ్లలో ఇరువది నాలుగేండ్లుగా ఆంధ్రోపాధ్యాయ పదవి నిర్వహించాడు. పెక్కురు జమీందారులు ఇతనని గౌరవించి వార్షిక బహుమానం ఇచ్చారు. శాస్త్రిగారు తన 'దీపావళి' ఖండకావ్య సంపుటిని ప్రముఖ పరిపాలనా దక్షులు, పారిశ్రామికవేత్త లోక్‌సభ సభ్యులు నూతక్కి రామశేషయ్య గారికి అంకితమిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి వీరికి విశిష్ట సభ్యత్వం ప్రదానం చేసింది. వీరి గురువు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి ఆశీర్వచనాలతో సామర్లకోట సభలో మహాకవి గౌరవం పొందారు. గౌతమి కోకిల, శతావధాని వీరు పొందిన ఇతర గౌరవాలు.

1976 జనవరి 7 తేదీన వీరు పరమపదించారు.

1. కాంక్ష

ఈ సుమజన్మ మెట్లో ఘటియిల్లెను నా కొకనాటిపాటిదై
వాసనలీను సోయగము వాయని తీయని పోడుముల్ క్షణం
బో, సగమో, విచారపడఁబో నయినన్ విడివడ్డ నాయెదన్
మోసులువారు నూతన మనోరథ మామని వేడిపొంగులన్.

పేదల రక్తమాంసములఁ బెంపు వహించి దయాసుధారసా
స్వాదదరిద్రులైన ధనవంతుల పెద్దరికమ్ముకై మతో
న్మాదము పెంచు దేవునికి మారుగ నిల్చిన రాతిబొమ్మలం
దూదరవోవు పాడుబ్రదు కొక్క నిమేషము, సైప నాయెదన్.

తేనెలకోసమై కొదమతేటులదాటు లొనర్చు నృత్య గీ
తానునయమ్ము గాని, మలయానిలు కౌఁగిటఁ బుల్కరించు సౌ
ఖ్యానుభవమ్ము గాని, తరుణారుణరాగ కదుష్ణచుంబన
శ్రీనవకమ్ము గాని పరితృప్తి యొసంగవు నా కొ కింతయున్.

నాకుఁ దలంపు లేదు లలనాజనతాకబరీభరైకభూ
షాకలనన్, సతీమృదుభుజాంతరతల్పకుచోపగూహ బి
బ్బోకమునన్, వధూసితకపోలగళద్రవణావతంస హే
వాకమునన్, విలాసినుల పాపట చెందిర కావిపూతలన్

కానుకనై ధరాధిపుల కాళ్ళకడం బొరలాడి వాడిపో
లేను, ధరాపరాగపటలీమలిన మ్మగు ద్వారతోరణా
స్థానమునం దురింబడఁగఁ జాలను, దోసిటిపేరి ఘోరకా
నరకమ్మునం దుసురు రాల్పగ లేను నిమేషరక్తికై.

నీచపు దాస్యవృత్తి మన నేరని శూరత మాతృదేశసే
వాచరణమ్మునం దసువు లర్పణఁజేసిన వారి పార్థివ
శ్రీ చెలువారు చోటఁ, దదసృగ్రుచులన్ వికసించి, వాసనల్
వీచుచు, రాలిపోవగ వలెం దదుదాత్తసమాధిమృత్తికన్.

2. ఆరాధన

1

ఆమె నవనీతహృదయ, నా యంతరంగ
శాంతిదేవత, ఆశాపథాంతరాళ
పారిజాతమ్ము, ప్రేమజీవన విభాత
కైశికీ గీతి, నా తపః కల్పవల్లి!
ఆమె జగదీశమకుటాగ్రసీమ నుండి
యుర్విపై జారిన సుధామయూఖ రేఖ!
ఆమె మూడు కాలాల కళ్యాణమునకు
అవతరించిన యొక పవిత్రానుభావ,
మామె నా జన్మ జన్మ పుణ్యములు పండి
ప్రాప్తమైన పద్మాసీన భాగ్యలక్ష్మి
ఆమె పదసన్నిధాన దివ్యస్థలాన
భక్తి నమ్రుఁడనై నిలంబడిన యపుడు,
తలఁపునకు వచ్చు నా పేదతనము నాకు!

2

'చెలియ! ఏ దేవి మంగళాశీ స్సుమములు
పరిమళించినవో మన శిరములందు
ఒక తపస్సిద్ధివోలే నేటికి లభించే
ఇరువురి మనోరథమ్ముల కేక ఫలము!'

అనిన! తారళ్య విస్తారితాక్షి యగుచు,
'స్వామి, మన తోటలో నీ వసంతవేళ
పూచిన సుమమ్ము లా దేవి పూజ కొరకె!'
అనుచు, నా చేయి తన చేత నదుముకొన్న
యామె పద సన్నిధాన దివ్యస్థలాన
నాక కల్లోలినీ పదన్యాసమునకు
దర వినతమైన హరజటా భరమువోలె,
నతుఁడనయ్యు, మహామహోన్నతి వహింతు!

3

మాతృదేవతా కల్యాణమందిరమ్ము
ద్వారమున అడ్డుపెట్టు పూజారి లేడు
బంధములు లేవు లేదు నిర్బంధ మెపుడు
నేల నాలుగు చెరగుల నిఖిల శృంఖ
లా విమోచనోత్సవ సమూల్లాస మలమె
ఇంక భయమేల? సంశయమేల? మనకు
రమ్ము ప్రేయస్మీ శుభ ముహూర్తమ్ము దాట
కుండ నుభయ జీవిత కాంక్ష లొకటి జేసి
నాల్గు చేతుల మ్రొక్కుకొందము సవిత్రి
శ్రీ చరణముల, కాశయ సిద్ధి కోస
మనిన, ఆనంద విస్తారితాయతాక్షి
యగుచు కేల్దోయి నా గళమందు పూల
మాలగాఁజేసి యుత్సాహ మగ్నయైన
ఆమె పద సన్నిధాన దివ్యస్థలాన
పదియు నాల్గేండ్లపాటి యౌవన సుషుప్తి
తేలి పోయిన యూర్మిళా దేవి మ్రోల
ప్రణయ వినమితుఁడైన లక్ష్మణుఁడువోలె
ధన్యహృదయ రాజ్యాధిపత్యము వహింతు.

4

పాల కడలిని శేషతల్పమ్ము మీద
యోగ నిద్రలోనుండి యధోక్షజుండు
మేలుకొని విప్రయోగభారాలసుఁడయి
కార్తిక జ్యోత్స్నలోఁ దన కడకు వచ్చు
కాలమని, హర్షసంభ్రమాందోళిత యగు
శ్రీ తులసి చెంత వేదికా సీన యగుచు
"నన్ను పాలింప నా ప్రాణనాథ! నడచి
వచ్చితే" యను త్యాగయ్య వారి కృతిని
మ్రోగునది తంత్రియో గళమ్మో ఎరుంగ
రాని యట్టుల శ్రావ్య స్వరమ్ముతోడ
వీణపై తన్మయత నాలపించు చున్న
ఆమె పద సన్నిధాన దివ్యస్థలాన
అద్భుతానంద పారవశ్యమ్ముతోడ
పాట వినుచును నే నిలంబడిన యపుడు
శారదా కరుణా కటాక్షమ్ము గన్న
చిర దరిద్రుని ప్రజావిశేష మట్లు
సభ్యతాపూర్ణ సౌమనస్యమ్ము గాంత

(1974 ఆగష్టులో ప్రచురించిన 'పావళి' అను ఖండకావ్య సంపుటి నుండి)

శివసాగర్
(నరుడో భాస్కరుడా, నా చెల్లీ! చెంద్రమ్మ)

కవి పరిచయం:

శివసాగర్ తన కుటుంబ జీవితాన్ని వదిలి పూర్తి స్థాయి విప్లవ కార్యకర్తగా మారిపోయాడు. నాటికి ఆయనకు భార్య ఇద్దరు కొడుకులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొడుకులు సిద్ధార్థ, ప్రసన్నరావు, శ్రీదేవి,అనుపమలు ఆయన సంతానం. తర్వాత కాలంలో ఆయన కొడుకులు కుమార్తెలు కొంతకాలం సాయుధ రాజకీయాలలో ఉన్నారు. ఆ తర్వాత సాధారణ జీవితంలో ఉన్నారు. డెబ్బయ్యో దశకంలో తన ఉద్యమ సహచరి శివపార్వతితో కలిసి ఉన్నాడు. తర్వాత కొంతకాలానికి వారు విడిపోయారు. దాదాపు మూడు దశాబ్దాలు అజ్ఞాత జీవితంలో రెండు దశాబ్దాలు ప్రజా జీవితంలో ఉన్న శివసాగర్ దళిత విప్లవ కవిగా తెలుగు నాట సుప్రసిద్ధులు. విప్లవ కవిత్వానికి చిరునామాగా మారిన ఆయన రాసిన కవిత్వం 1968 నుండి 1972 వరకు రాసిన 'గెరిల్లా' విప్లవ గీతాలు, 1972 నుండి 73 మధ్యలో రాసిన 'జనం ఊపిరితో' అవి కలిపి 'పది వసంతాలు' 'ఉద్యమ నెల బాలుడు' 1983 గా ఒక సంకలనం ఆనాటి విప్లవ సాహిత్యంలో ఒక జనఘోష, సాగర హెూరు. 1990 సెప్టెంబర్‌లో విరసం సిటీ యూనిట్ 'నెలవంక' మాత్రమే ఆనాటికి శివసాగర్ అచ్చులో ఉన్నాడు. ఆయన కవిత్వాన్ని 1931–2012 శివసాగర్ కవిత్వం పేరుతో ప్రచురించారు.

శివసాగర్ తండ్రి సుప్రసన్నరావు కొంత కాలం మిలటరీలో పనిచేసాడు (రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నాడు). తర్వాత బడిపంతులుగా కూడా పని చేశాడు. కృష్ణా జిల్లా జి.కొండూరు మండలం కందులపాడులోని తన పెద్ద కుమారుడు సిద్ధార్థ ఇంట్లో16.4.2012 న శివసాగర్ మంగళవారం తుదిశ్వాస విడిచారు.

సత్యమూర్తి కంకిపాడు మండలం పునాదిపాడులో, ఆ తర్వాత వరంగల్ జిల్లా ఖాజీపేటలోని సెయింట్ గాబ్రియేల్ పాఠశాలలో, ఫాతిమా పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా చేరారు. అక్కడే కొండపల్లి సీతారామయ్య హిందీ ఉపాధ్యాయులుగా ఉన్నారు.

గుంటూరు కేంద్రంగా రాష్ట్ర యువజన సమాఖ్యను ఏర్పాటు చేయడంతోపాటు 'యువజన' అనే పత్రికకు సంపాదకునిగా ఉన్నారు.

కులాధిపత్యం నిర్మూలనకు విప్లవ పార్టీలు పోరాడాలని పార్టీలో ఎజెండా చర్చకు పెట్టారు. అనంతర కాలంలో ఆయనను పీపుల్స్‌వార్ బహిష్కరించింది.

గుంటూరు జిల్లా మంగళగిరిలో ఉన్న చార్వాక ఆశ్రమం, దళిత మహాసభ వ్యవస్థాపకులు కత్తి పద్మారావు స్థాపించిన లుంబినీ వనంలో ఉంటూ కొంతకాలం అంబేద్కర్‌ను అధ్యయనం చేశారు.

దళిత ఉద్యమాన్ని ఏకీకృతం చేయాలనే లక్ష్యంతో 'సామాజిక విప్లవ సమాఖ్య'ను ఏర్పాటు చేశారు. 'ఎదురీత', 'నలుపు' పేరుతో వచ్చిన పత్రికల్లో ఆయనకు భాగస్వామ్యం ఉంది.

చుండూరు ఊచకోత తర్వాత దళిత ఉద్యమ శ్రేణులతో కలిసి గ్రామంలోనే ఉండి ఉద్యమానికి ప్రేరణ ఇచ్చారు.

1. నరుడో! భాస్కరుడా!

(భాస్కరుడు సర్వనామంకాదు, కాలేదు. నా దేశంలో వర్తమానాకాశంలో ఉదయిస్తోన్న నూతన మానవునికి మహెూజ్వల సంకేతం భాస్కరుడు. భాస్కరుల్ని మింగిన రాహువులు నిజాన్ని దాస్తారు. ప్రజలు, భాస్కరుని బాటనే పయనిస్తారు. భాస్కరుడు ఆచంద్ర తారార్కం అజరామరం.)

నర్రెంగ సెట్టుకింద నరుడో! భాస్కరుడా!
కన్నెర్ర సేస్తివయ్య నరుడో! భాస్కరుడా!
కన్నెర్ర సేసి నీవు నరుడో! భాస్కరుడా!
కదనాన దూకితివా నరుడో! భాస్కరుడా!

బర్రెంక సెట్టుకింద నరుడో! భాస్కరుడా!
బందూకు పట్టివయ్య నరుడో! భాస్కరుడా!
బందూకు సేతబట్టి నరుడో! భాస్కరుడా!
బంధాలు తెంచ్తివయ్య నరుడో! భాస్కరుడా!

గొట్టంకి సెట్టుకింద నరుడో! భాస్కరుడా!
గొద్దళ్ళు నూర్తివయ్య నరుడో! భాస్కరుడా!
గొద్దళ్ళు నూరి నీవు నరుడో! భాస్కరుడా!
గుద్దెలుగు కొడ్తివయ్య నరుడో! భాస్కరుడా!

విప్పపూ సెట్టుకింద నరుడో! భాస్కరుడా!
విల్లు సారించితివా నరుడో! భాస్కరుడా!
విల్లంబు సారించి నరుడో! భాస్కరుడా!
విజయమే అన్నావో నరుడో! భాస్కరుడా!

నీదు శౌర్యం సూసి నరుడో! భాస్కరుడా!
కళ్ళల్లో జిల్లేళ్ళు నరుడో! భాస్కరుడా!
కళ్ళల్లో జిల్లేళ్ళతో నరుడో! భాస్కరుడా!
నీ శిరసు తీస్తిరయ్య నరుడో! భాస్కరుడా!

శింగేరి గట్టుకింద నరుడో! భాస్కరుడా!
నీ శిరసు తీస్తిరయ్య నరుడో! భాస్కరుడా!
నీ శిరసు తీసివారు నరుడో! భాస్కరుడా!
సిందులే వేస్తిరయ్యా నరుడో! భాస్కరుడా!

సిందీన నెత్తురంత నరుడో! భాస్కరుడా!
సీసాల కెత్తిరయ్యా నరుడో! భాస్కరుడా!
సీసాల్లో ఏమిటన్న నరుడో! భాస్కరుడా!
సారాని సెప్పిరయ్యా నరుడో! భాస్కరుడా!

కారీన నెత్తురంత నరుడో! భాస్కరుడా!
కడవల్ల కెత్తిరయ్యా నరుడో! భాస్కరుడా!
కడవల్లో ఏమిటన్న నరుడో! భాస్కరుడా!
కల్లాని సెప్పిరయ్యా నరుడో! భాస్కరుడా!

పారీన నెత్తురంత నరుడో! భాస్కరుడా!
పీసాల కెత్తిరయ్యా నరుడో! భాస్కరుడా!
పీసాల ఏమిటన్న నరుడో! భాస్కరుడా!
పాలాని సెప్పిరయ్యా నరుడో! భాస్కరుడా!

సేరీన నెత్తురంత నరుడో! భాస్కరుడా!
పేరిళ్ళ కెత్తిరయ్య నరుడో! భాస్కరుడా!
పేరిళ్ళ ఏమిటన్న నరుడో! భాస్కరుడా!
పెరుగాని సెప్పిరయ్యా నరుడో! భాస్కరుడా!

నినుసంపి మముసంప నరుడో! భాస్కరుడా!
మాటేసి కాటే య నరుడో! భాస్కరుడా!
మాటేసి కాటేయ నరుడో! భాస్కరుడా!
కుట్రలే పన్నారో నరుడో! భాస్కరుడా!

నీవు సూపినబాట నరుడో! భాస్కరుడా!
మాదొద్ద బాటయ్య నరుడో! భాస్కరుడా!
నీ బాటనే మేము నరుడో! భాస్కరుడా!
బందూకు పడ్తాము నరుడో! భాస్కరుడా!

బర్రెంక సెట్టుకింద నరుడో! భాస్కరుడా!
బందూకు పట్టాము నరుడో! భాస్కరుడా!
బందూకు సేతబట్టి నరుడో! భాస్కరుడా!
బంధాలు తెంచాము నరుడో! భాస్కరుడా!

(పీర్ల పండుగ నాడు 'ధూల'ఆడుతూ యువకులు పాడే ఒక సుదీర్ఘ తెలంగాణా జానపదగీతం ఈ గీతానికి స్పందన, ధూలె ఒక సామూహిక నృత్య విశేషం.)

2. నాచెల్లీ! చెంద్రమ్మా!

చెల్లేలా! చెల్లేలా! ఆహా! చెల్లేలా!
ఓహెూ! చెల్లేలా! ఓహెూహెూ! చెల్లేలా!
నా చెల్లే చెంద్రమ్మా! ఓ ! పల్లే చెంద్రమ్మా!
రేపల్లే చెంద్రమ్మా!

కొండకు ఆవల కారడవి ఉన్నాది
కొండకు ఈవల ఏరొకటి ఉన్నాది
ఏరుకు పక్కాన పల్లొకటి ఉన్నాది
ఆ పల్లెలో ఉన్నాది చెల్లీ చెంద్రమ్మా!

అల్లీ పువ్వు వంటి చెల్లీ నా చెంద్రమ్మా
మొగిలిపువ్వువంటి మరిదీరామొగిలన్న
చూడ చక్కనిజోడు! బెమ్మా దేవునితోడు!
మంచి గోరింతాకు! చిగురు చింతాకు!

ఆ పల్లెలో వెలిశాడు వింత కాసిరెడ్డి
కాసిరెడ్డికి కలవు నూర్ల ఎకరాలు
కాసిరెడ్డికి కలవు బార్ల మేడల్లు
కాసిరెడ్డికి కలవు వేనూర్ల గోవుల్లు

కోరమీసము వాడు! కోడెనాగు వాడు!
రాగిమీసము వాడు! రాకాసి వాడు!
బట్టేబాజి వాడు! బట్టతల వాడు!
గొగ్గిపళ్ళ వాడు! గుడ్డేలుగూ వాడు!

వాడు ఉసిరిక నీడల్లో పసిరికపామై
చెంద్రీ మొగిలిల బతుకు పాడు చేశాడ!
వాడు అంకారి బింకారి ఇంకారి తేలై
పల్లె పల్లెనంతా పోట్లుపొడిచాడ!

ఏమి చెప్పుదు గోడు! ఏమి చెప్పుదు కీడు!
ఆలమందలు గాయ ఆవగింజ ఇచ్చు
నూతుల్లు తవ్వంగ నువ్వుగింజ ఇచ్చు
కాల్వలు తవ్వంగ కాసెగడ్డి ఇచ్చు

దుక్కుల్లు దున్నంగ దుబ్బుగడ్డి ఇచ్చు
పంట పండించంగ పరిగ పంచిఇచ్చు
పెట్టుపోతులు లేవు! కత్తికోతలు వేలు!
వెట్టిచాకిరి కీడు! మట్టి కలిపిన కూడు! "

చెల్లేలా! చెల్లేలా! ఆహా! చెల్లేలా!
ఓహెూ! చెల్లేలా ! ఓహెూహెూ! చెల్లేలా!
నా చెల్లే చెంద్రమ్మా ! ఓ పల్లే చెంద్రమ్మా!
రేపల్లే చెంద్రమ్మా!

ఏకాదశీనాడు రాకాసివాడు
పిల్లగాలి మీద పికిలి కూసిందని!
జొన్నకంకి మీద చిలుక వాలిందని!
మొక్క పెరడులోన కుక్క మొరిగిందని

వంక వంకలు పెట్టి, ముప్పు తిప్పలు పెట్టి
మొగిలిని గుంజకుకట్టి కొరడా చేతబట్టి
దెబ్బమీద దెబ్బ విసిరాడు
వాడు కాసిరెడ్డి కాదు రాకాసిరెడ్డి

దెబ్బ దెబ్బకు మొగిలి బొబ్బరించాడ
మొగలి మేనంత నెత్తుర్లు కాల్వ కట్టిందా!
దెబ్బ దెబ్బకు మొగిలి బొబ్బరించాడ
పల్లె పల్లెంత ఆ పొద్దు తల్లడిల్లింద!

అడుగులూ తడబడుతు గూడు చేరెమొగలి
నెత్తుర్లూ కారంగ గూడుచేరె మొగలి
నెత్తుర్లూ కక్కుతూ గూడుచేరె మొగలి
చావు వెంటరాగ గూడుచేరె మొగలి

చెంద్రీ చెయిలోన చెయివేసి శెలవు అన్నాడు
చెంద్రీ వొడిలోన తలవుంచి తనువు చాలించాడు
చెంద్రీ కన్నుల్లో కనులుంచి కన్ను మూశాడు
చుక్క పొద్దువేళ చుక్కల్లో గలిశాడు.

నా చెల్లీ శోకమ్ము ఏరులై పారిందా!
నా చెల్లీ శోకమ్ము వరదలై పొంగిందా!
నా చెల్లీ శోకమ్ము సంద్రమై లేచిందా!
నా చెల్లీ శోకమ్ము ఆకసము తాకిందా!

వగచి వగచి వగచి వొరిగిపోయింది.
కనలి కనలి కనలి కుమిలిపోయింది.
మల్లె జిల్లేడాయె! తల్లడిల్లిన బతుకు!
వల్లకాదు మనసు! వల్ల మాలిన దినుసు!

చెల్లేలా! చెల్లేలా! ఓహెూ! చెల్లేలా!
ఆహా! చెల్లేలా! ఓహెూహెూ! చెల్లేలా!
నా చెల్లే చెంద్రమ్మా! ఓ పల్లే చెంద్రమ్మా !
రేపల్లే చెంద్రమ్మా!

ఎంతకాలము ఏడ్పు! ఎంతని నిట్టూర్పు!
వగచి వగచి వగచి పగబట్టి లేచింది!
కనలి కనలి కనలి కసిపట్టి లేచింది!
నీలి కన్నుల్లోన నిప్పులు రాల్చింది!
నీలి కన్నుల నుండి కార్చిచ్చు లేచింది!

చెంద్రీ గుండె భుగ భుగలాడ బాసచేసింది
"ఓరీ! కాసిరెడ్డి! ఇల్లల్లో బత్తెము తీరె!
ఓరీ! కాసిరెడ్డి! నీకు భువిలో నూకలు చెల్లె!
ఓరీ! కాసిరెడ్డీ! నీ బిడ్డలకు నువులేవు
ఓరీ! కాసిరెడ్డీ! నా ఉసురు నీ ఉరితాడు!

ఆదివారము నాడు గోదారినాడు
పొద్దు గుంకినవేళ, సద్దుమణిగినవేళ
పొలమో, స్థలమో చూచి తిరిగివచ్చే దొరకు
దారిలో చెంద్రమ్మా తారసిల్లింది
పొలిమేరల్లో చెంద్రమ్మా తారసిల్లింది

చిట పట చిట పట చినుకులు చిట్లింగ
కాసిరెడ్డి ఒళ్ళు చిటపట లాడె
వుల వుల వుల వుల చినుకులు చిందంగ
కాసిరెడ్డి వొళ్లు పులకరించంగ
జిల్లు జల్లుమని వర్షమ్మూ కురియంగ
కాసిరెడ్డి వొళ్లు జలదిరించంగ

అంత వింత రెడ్డి వగలు పోయాడ!
కందిరీగ నడుము వంటి నడుముదానా!
వానజోరు హెచ్చె! గాలిహెూరు హెచ్చె!

పసుల కొట్టమువద్ద మసలు కొందమురావె!
నీ మొగుడు పోతేపాయె! నీవు దక్కవాయె!

జారు కొప్పుదానా! జాగిలీ నడుముదానా!
వానజోరు హెచ్చె! గాలిహోరు హెచ్చె!
నా ఆశ కాపుకాసి నా ఊపు వస్తివిగాదె!
రవ రవ్వ గాలిసిరె రవ్వలేల మనకు?"

"ఓ దొరా! ఓ దొరా! వగలమారీ దొరా!
నేనా ఆశ కావుకాసే నీ దాపు నేను వస్తి" అంటూ
ఎత్తిన కత్తి కుత్తుకలో దిగగుచ్చె
చెంద్రి కత్తి ఎత్తి వొత్తి పొత్తి కడుపులో గుచ్చె

ఊరికి పులికాని గొడ్డలికి పులికాదు
దోపిడికి దొరకాని కత్తికి దొరకాదు
కత్తిపోటుకు రెడ్డి నెత్తురు చిమ్మంగ,
కత్తివేటుకు రెడ్డి నెత్తుర్లో దొర్లంగ
చిందీన నెత్తుర్లు చేతుల్లో తీసికొని
నుదుట బొట్టు పెట్టుకుందా చెంద్రమ్మ

బొట్టు పెట్టుకొనీ చెల్లీ చెంద్రమ్మా
చిటికలో చీకటిలో కలిసిపోయింద
చీమ చిటుకనగ చీకటిలో కరిగిపోయింది.

కారు మబ్బులొచ్చె, కటిక చీకటి కమ్మె
తెప్పమీద తెప్ప, తెప్పతోటి చినుకు
మినుకు నక్షత్రాల మిల మిలలు దిగిమింగె

చీకట్లో చెంద్రమ్మా ఏరు చేరంగ
జాలారి జంగయ్య తెప్పకట్టంగ
మెరుపు మెరియంగ- ఉరుము ఉరమంగ
వాన కురియంగ, ఏరు పారంగ
చీకటిపై, చినుకులపై తెప్పతేలంగ
చీకటితో చినుకులతో పోరు సేయంగ
పోరు సేయంగ ఏరు దాటంగ.....

ఆవలి గట్టుమీద జాలారి జంగయ్య
'చెంద్రమ్మ తల్లి' కి దండాలు పలుకు
"నా చేతైన సాయమిదె చెంద్రమ్మ తల్లీ!
వెళ్ళిరావే తల్లీ! మళ్ళీ రావమ్మా!
నా బిడ్డకు నీ పేరు పెట్టుకుంటాను
వేయేండ్లు చల్లంగ వర్థిల్లుతల్లీ!
వెళ్ళిరావే తల్లీ! మళ్ళీ రావమ్మా!
అడవిలో అన్నలకు దండాలు సెప్పు
వెళ్ళిరావే తల్లి! మళ్ళీ రావమ్మా!"

భళ్ళు భళ్ళుమని తెల్ల వారింది
ఎందుకో ఆ పొద్దూపల్లె నవ్వింది
గాలి వీచింది, గరిక పూచింది
కోడె దూడ మెడలో గంట మోగింది
సారె తిరిగింది, కదురు కదిలింది
రావిచెట్టు కింద కొలిమి మండింది
ఏటి పాట కొండ సిగను చేరింది
అడవిలో అన్నల్ల చెల్లి చేరింది.

చెల్లేలా! చెల్లేలా! ఆహా! చెల్లేలా!
ఓహెూ! చెల్లేలా! ఓహెూహెూ! చెల్లేలా!
నా చెల్లే చెంద్రమ్మా! ఓ! పల్లే చెంద్రమ్మా!
రేపల్లె చంద్రమ్మా!

వాడవాడల నున్న కోడెనాగుల పీడ
విరగడయ్యే విధము విశదమ్ము చేసిన
నా చెల్లి చెంద్రిమాట కలకాలముండు
నా చెల్లి చెంద్రిమాట చిరకాలముండు

(అంకితం: చీకటిలో చినుకుల్లో
ఏరు దాటేందుకు
నారి మీటేందుకు
సాహసిస్తున్న నా చెల్లెళ్ళకు)

మే 1971

(1983 జనవరిలో ప్రచురింపబడిన 'ఉద్యమం నెల బాలుడు' అనే – కవితా సంపుటి నుండి)

జయప్రభ

1. చూపులు

రచయిత పరిచయం:

జయప్రభ మహారాష్ట్రలోని నాగపూర్ నగరంలో 1957, జూలై 29న జన్మించారు. ఈమె విద్యాభ్యాసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో జరిగింది. ఈమె తెలుగు సాహిత్యంలో ఎం.ఏ. చదివారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలుగు నాటకంపై పరిశోధన చేసి పిహెచ్.డి. సంపాదించారు. ఈమె ప్రస్తుతం సికిందరాబాదులో నివసిస్తున్నారు . తెలుగులో వచ్చిన మొదటి స్త్రీవాద కరపత్రికగా 1989లో హైద్రాబాదు నుండి వెలువడిన 'లోహిత' అనే పత్రికకు కొండవీటి సత్యవతితో కలిసి సంపాదకత్వం వహించారు. ఈమె కవిత్వాన్ని మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు Unforeseen Affection and Other Love Poems అనే పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు.

జయప్రభ ప్రముఖ రచయిత్రి. స్త్రీవాద రచయిత్రిగా సుప్రసిద్ధురాలు. ఈమె వ్రాసిన "చూపులు", "పైటని తగలెయ్యాలి" అనే కవితలు సాహిత్య ప్రపంచంలో ప్రకంపనలను సృష్టించాయి. ఇవి పలు భాషలలోకి అనువదించబడ్డాయి.

చెప్పక తప్పని మాట:

వామనుడి మూడోపాదం మీది భయంతో, బాధతో, ఆవేశంతో రూపుదిద్దుకున్న పుస్తకం ఇది.

అప్పుడే పుట్టిన పసిదాన్ని ఆ తల్లిచేతనే చంపించేసే కల్లార్ పురుషుల దురాగతం, ఆ హత్యల మూలంగా సంవత్సరానికి 6000 మంది పసికందులైన ఆడపిల్లలు పురిటిలోనే అతిభయంకరమైన చావుకి గురి కావటం నన్ను భయపెట్టాయి, కన్నీళ్ళు తెప్పించాయి. కేవలం ఇదొక సంఘటనగా మాత్రమే నాకు కన్పించలేదు. ఈ సంఘటనలు ఇలా జరుగుతూనే ఉన్నాయి. మరొకపక్క సతీసహగమనాలు, దాన్ని సమర్థిస్తూ ఉత్సవాలు, చితిలో సజీవదహనం చేసి తిరిగి వాళ్ళకి గుళ్ళూ

గోపురాలు–ఇవన్నీ ఈనాటి చరిత్రలో భాగంగా మన కళ్ళముందు జరుగుతున్న విషయాలే.

పైగా ఈ విషయం మీద పూరీ శంకరాచార్యుల వంటి కాడిస్టులు పదేపదే సతిని సమర్థిస్తూ వ్యాఖ్యానాలు కూడా చేస్తున్నా అలాంటివాళ్ళు శిక్షించబడటం లేదు సరికదా సన్మానాలని కూడా పొందుతున్నారు.

కాన్పూర్ కలసికట్టుగా ప్రాణం తీసుకున్న ముగ్గురక్క చెల్లెళ్ళ ఆత్మహత్య వెనక వరకట్నాల విష వలయాన్ని ఎవరూ పట్టించుకోని స్థితిలో ఉన్నారు.

ఆసలివన్నీ ఈ సమాజంలోనూ, దైనందిన జీవితంలోనూ అతి మామూలు విషయాలే అన్నంత ఉదాసీనంగా గడిచిపోతున్నాయి రోజులు. ఇలా ఎందుకు జరుగుతోందో అన్నది గనక గమనిస్తే ఇప్పటికీ ఇక్కడి వ్యవస్థలో బలంగా పాతుకునిపోయిన ఆటవిక సంస్కృతీ సంప్రదాయాలు, పురుషస్వామ్యం అన్నవి కారణాలుగా స్పష్టంగా తెలుస్తాయి.

అందుకనే ఈ సంఘంలో ఆడదానికొక నీతి, మగవాడికొక నీతి స్వేచ్ఛగా సాగిపోతున్నాయి.

ఈ రెండు నాలుకల విధానం వల్ల నాకు కలిగిన కోపమే నా కవిత్వానికి ప్రేరణ. ఈ పుస్తకాన్ని రాసి తీరాలి కాబట్టి రాశాను. ఈ కవిత్వాన్ని చెప్పక తప్పని పరిస్థితుల్లో చెప్పేను.

ముఖ్యంగా ఆడగొంతుక కవిత్వంలో సైతం స్పష్టంగానూ, ప్రత్యేకంగానూ విన్పించి తీరాలన్న పట్టుదల ఈ పుస్తకానికి నాంది.

ఎందుకంటే అన్ని రంగాల్లో లాగానే కవిత్వంలోనూ ఇప్పటిదాకా పురుషాధిక్యతే రాజ్యం చేసింది, చేస్తోంది కూడా.

అందుకే మన సాహిత్యంలో ఇప్పటికీ కవులున్నంతగా కవయిత్రులు లేరు. గడచిన కాలంలో కవిత్వం రాసిన కొద్దిమంది ఆడవాళ్ళ రచనల్లోనూ మగవాళ్ళ భావచ్ఛాయల్లోంచి ఎదిగిన కవిత్వమే కన్పిస్తుంది తప్ప వాళ్ళ సొంత గొంతుక విన్పించదు.

ఇప్పటిదాకా జీవితంలో ఆడదానికి సంబంధించిన అన్ని అంశాల మీదా మగవాళ్ళు మాత్రమే కవిత్వం రాసారు. ప్రేమ గురించి కానివ్వండి, స్త్రీ పురుష

కలయిక గురించి కానివ్వండి వీటిమీద అసలు ఆడదాని ప్రతిస్పందన ఎలా ఉంటుందో ఎవరికీ తెలీదు. ఎందుకంటే ఈ భావాలన్నింటి గురించి ఎక్కువగా మగవాళ్ళే రాయటం వల్ల అవి పాక్షికంగానే మిగిలిపోయాయి. ఆలోచిస్తే మాత్రం నిజాయితీగా లేవు. అవి అందంగా ఉన్నాయేమో గాని, ఆడవాళ్ళ వైపు నుంచి. తమ జీవితాల్లోని మానసిక, శారీరక సంక్లిష్టత గురించి పురుష ప్రభావం పడని ఆలోచనలతో ఆడవాళ్ళు ముందుకి రావాల్సిన అవసరం ఈనాడు ఎంతో ఉంది.

అందుకనే చెబుతున్నాను ఈ కవిత్వాన్ని నేను ఒక కవిగా మాత్రమే రాయలేదు. ఆడదానిగా రాసేను.

జీవితంలోని, సమాజంలోని సవాలక్ష సమస్యలకి ఆడదానిగా నేనెలా ప్రతి స్పందించానో ఈ కవిత్వంలో పలికే ప్రయత్నం చేసాను.

వివిధ సందర్భాలలో ఆడదాని మనోభావాలు ఎలా ఉంటాయో చెప్పటానికే అన్ని రకాల అనుభూతులనీ ఆలపించేను. ఆ ప్రయత్నంలో ప్రేమ గురించి రాసేను. స్పర్శ గురించీ రాసేను. అన్యాయం గురించి రాసేను. తిరుగుబాటు గురించీ రాసేను.

ప్రత్యేకంగా 'ఆడదానిగా రాసేను' అని చెప్పటంలో కవిత్వంలోనూ, జీవితం లోనూ, ఆడవాళ్ళని వేరుగానూ, మగవాళ్ళని వేరుగానూ విడదీసి చూడటం నా ఉద్దేశ్యం కాదు. ఎవరిమీద ఎవరి ఆధిక్యతా ఉండకూడదని నా అభిప్రాయం.

అయితే కవిత్వరంగాన ఇప్పటికీ పురుషాధిక్యతే ఉన్నది. అది పోవాలనే నా ఆశ. పోవాలంటే ఆడవాళ్ళు స్వేచ్ఛగా తమ భావాలని ఆలపించే స్థితి రావటం ఒక్కటే పరిష్కారం అని నేననుకుంటున్నాను. అందుకోసం ఆడదానిగా రాస్తున్న కవిత్వం ఇది అని మళ్ళీ చెబుతున్నాను.

ఫ్యూడల్ భావాలతోటి, ఆ భావజాలం అందించిన పదాలతోటి ఈనాటి సాహిత్యం కూడా ఇంకా తమని గుర్తిస్తూ ఉండటాన్ని ఆడవాళ్ళు ఎదుర్కోవాలి. లేకపోతే వాళ్ళు మరికొన్ని శతాబ్దాలు ఇంకా బానిసలుగానే మగ్గిపోయే ప్రమాదం ఉంది.

అందుకనే ఈ పుస్తకంలో ఆడవాళ్ళు సందిగ్ధతలోంచి స్పష్టతలోకి, అణచివేత నుంచి స్వేచ్ఛలోకి రావాలని నా కవిత్వం ద్వారా ప్రయత్నం చేసాను.

అలాగని కేవలం ఆడవాళ్ళ జీవితగతుల గురించి మాత్రమే మాట్లాడలేదు.

ఈ సమాజంలోని బాధ్యత కలిగిన ఒక వ్యక్తిగా, కవిగా నాకు అన్యాయంగా తోచిన ప్రతిదాన్నీ ఎదిరించాను. ఈ పుస్తకంలోని చాలా ఇతర ఖండికలు ఆ పోరాటంలో భాగాలే.

మనం ఎవరినుద్దేశించి రాస్తున్నామో, ఆ ఆలోచనలు వాళ్ళకి అందాలని, కవిత్వం అందుకొక వాహిక కావాలని నా అభిప్రాయం. మనం ఏం రాసినా అది అందంగానూ, కవిత్వంగానూ అన్పించటంతోపాటు, స్పష్టంగానూ పదునుగానూ కూడా ఉండాలి. అప్పుడే అది మంచి పద్యం అవుతుందని నా నమ్మకం. ఆ నమ్మకంతో రాసిన కవిత్వమే ఈ పుస్తకంలో ఉంది.

ఉదాహరణకి ఇందులోని "చూపులు" అన్న కవితని విని ఎంతో మంది అమ్మాయిలు వాళ్ళు చెప్పుకోలేని బాధని నేను రాసేసన్నారు. ఆది చదువుకుంటూ ఉంటే వాళ్ళ గురించే రాసినట్లన్పించిందని, చెప్పేరు. ఈ కవితని నా దగ్గర్నించి అడిగి రాసుకుని ఎంతోమంది అమ్మాయిలు పట్టుకెళ్ళేరు.

ఇందాకటి నా నామ్మకానికి కారణం ఇలాంటి సంఘటనలే. ఆ ఉత్సాహంతో నా సొంత గొంతుకని విన్పించే ప్రయత్నం చేసాను ఈ కవిత్వంలో. ఈ కవిత్వానికి ప్రేరణ కలిగించిన జనమే దీని ఫలితాన్ని కూడా నిర్ణయిస్తారని నాకు తెలుసు. ఆ భరోసాతోనే ఈ పుస్తకాన్ని మీ ముందుంచుతున్నాను.

– జయప్రభ

1. చూపులు

రెండు కళ్ళ నుంచి
చూపులు
సూదుల్లా వచ్చి
మాంసపు ముద్దలపై
విచ్చలవిడిగా తిరుగుతూ ఉంటాయి.

చూపులెప్పుడూ ముఖంలోకి చూడవు
మాట ఎప్పుడూ మనసునుంచి పుట్టదు

కనిపించినపుడల్లా
కంపరం పుట్టేలా
వంటి మీద
చూపులు చెదల్లా పాకుతూ ఉంటాయి

ఆ కళ్ళల్లో
లక్ష వర్గాలున్నాయి
కానీ చూపులకి మాత్రం వర్గవిభేదాలు లేవు.

ఆ చూపుల్లో ఎప్పుడూ
ఒక్కటే సంకేతం ఉంటుంది
చొంగకార్చే కుక్కలాంటి ఆకలుంటుంది
వికృతమైన భల్లూకపు పట్టులాంటిదేదో
విడవక కలల్లో సైతం వెంటాడుతుంది
చిక్కని ఈ అడివిలో
వెలుగుకీ చీకటికీ
తేడానే ఉండదు
చూపులనుంచి దాటుకోవటానికి
స్థలమనేదే ఉండదు
రోడ్డు మీద
బస్సులోను, క్లాసులోనూ
వేసే ప్రతి అడుగు వెనకా
శరీరంలోని ఏదో ఒక భాగాన్ని
గాయం చేస్తూ
విషపు చూపులు గుచ్చుకుంటూనే ఉంటాయి
ఒక్కోసారి
సుదూర ఆకాశంలోకి, శూన్యంలోకి

మాయమై పోవాలన్పిస్తుంది.
కానీ
పలాయనం పరిష్కారం కాదని
విషపు చూపులనెదుర్కొనే
ముళ్ళలాంటి తీక్షణతని
కళ్ళకి నేర్పటం మొదలెట్టాను
ఇప్పుడు ఆ కళ్ళని వెంటాడటానికి
కళ్ళతోనే యుద్ధం చేస్తాను
సూటిగా రెండు క్షణాలు
కళ్ళలోకి చూడలేని పిరికి చూపులు
పాతాళం లోకి పారిపోతాయి
అప్పుడనుకుంటాను
కళ్ళకే కాదు
ఈ దేశం లోని ఆడదానికి
వళ్ళంతా ముళ్ళుండే రోజు
ఎప్పుడొస్తుందా అని !

2. పైటని తగలెయ్యాలి!

పైట కొంగును చూస్తే
నా కెందుకో
పాతివ్రత్యం గుర్తొస్తుంది!
భుజాల నించి కిందికి వేలాడే
గుది బండలా
అదెప్పుడూ నా స్వేచ్ఛని హరిస్తూనే ఉంటుంది !

నన్ను
నిటారుగా నిలవనివ్వక
పైట
నా గుండెలపై తన అంచుల చేతులాన్చి
నన్ను వంగదీయాలని చూస్తుంది
నాకు అలవాటు లేని
సిగ్గుని మప్పుతుంది
ఏదో కంగారుని పిట్టలా
నా చుట్టూ తిప్పుతుంది.
నువ్వు ఆడదానివంటూ
హిప్నటైజ్ చేస్తుంది
నేనూ మనిషినన్న భావాన్ని
నా చేత మరిపిస్తుంది.
నా చేతులతో
రెండు భుజాలనీ చుట్టి
ఈవిడ మహా పతివ్రత సుమా
అంటూ రెపరెపలాడుతుంది.
కాదంటూ అరవాలనుకుంటాను

కానీ గొంతు పెగలదు
దాని ముందు నేనెప్పుడూ
ఓడిపోతూనే ఉన్నట్లుంటుంది

పైట
ఊబిలా నన్ను గుంజేస్తూ ఉంటుంది
పైట సుడిగాలిలా నన్ను తోసేస్తూ ఉంటుంది
నామీద
తరాల నుంచీ మోపిన
అపనింద పైట !

నన్ను అబలని చేసిన
పితృస్వామ్యపు అదృశ్య హస్తం పైట!

దోపిడీ సంస్కృతి
నా వ్యక్తిత్వాన్ని శవంగా చేసి
దానిపైన కప్పిన తెల్లదుప్పటీ పైట !

నేను నడిచే శవాన్ని కాకుండా ఉండాలంటే
ముందుగా పైటని తగలెయ్యాలి
పైటని తగలెయ్యాలి!

(1988 మేలో ప్రచురింపబడిన 'వామనుడి మూడోపాదం'
అనే కవితా సంపుటి నుండి)

3. అమ్మమ్మ స్వగతం

అమ్మడూ!
అప్పుడు మా ఆలోచనలు
కారణాలు వెతుక్కునే దాకా ఎదగలేదు
ఒసే అని పిలుస్తే
ఓయ్ అని పరుగెత్తు కెళ్ళే మా కాళ్ళు
ఒక్క తోవకే అలవాటు పడ్డాయి.

పొయ్యి దగ్గర కూచుని
పొగలుకక్కే తడికర్రల నెగదోస్తూ
గుడ్లనీరు గుడ్ల కుక్కుకుంటూ
మడి కట్టుకుని మూడుపూటలా
వండి వార్చిన శరీరాలు
రాత్రి పడుకోవటానికి తప్ప
మరెందుకూ ఉపయోగపడవని అన్పించినప్పుడు
ఆధ్యాత్మ రామాయణం పాడుకోవటమే
హాయిగా అన్పించేది.

రాత్రి పిసికిన పాదాలకే
కళ్ళు తెరిచిన దగ్గర్నుంచీ దండాలు పెట్టినప్పుడు
కారణాల గురించి ఆలోచించనీయకుండా
ఆరోజు మాఘపాదివారమో
కార్తీక సోమవారమో
శ్రావణ మంగళవారమో
మార్గశిర లక్ష్మీవారమో

వరలక్ష్మి శుక్కురారమో
మా నెత్తిన వచ్చిపడేవి

అత్తగారి అదిలింపులతో
వంచిన తల ఎత్తకుండా
అణకువగల కోడలిగా
నటించి నటించీ నా నడుం వంగిపోయిందే!
మా తండ్రి వయసున్న ఆయన
నాకు మొగుడెలా అయ్యాడో.. ఎందుకయ్యాడో
నాకెవరూ చెప్పలేదు.
పుణ్యం కొద్దీ పురుషుడంటే
నా పుణ్యం అంతే అనుకుని
నోములు తద్దినాలతో దినాలు గడిపేశాను.
ప్రతి ఏడాదీ కనలేక
బతుకంటే రోత పుడితే
ఈ పురిటిలోనన్నా ఛస్తే బాగుణ్ణనుకున్న క్షణాలెన్నో
ఎలా చెప్పనే?

ఆకలికి పేగులంబుకు పోతున్నా
ఏ సాయంత్రానికో తప్ప
ముద్ద మింగలేని బతుకు
పగవాడికి కూడా వద్దుమొర్రో అని
నూతిగట్టుకి అటుగా కూర్చుని పెరట్లో
ఏడ్చుకున్న క్షణాలే నాకు స్నేహితులై ఓదార్చేయి.

ఎప్పుడు ముట్టొస్తుందా
మూడురోజులు పని తప్పుతుందా అని
ఉబలాటపడే నా కలల్లో
ఎప్పుడూ ఎడతెగని రక్తస్రావాలేనే!

అమ్మడూ!
ఎనభైయేళ్ళ నా బతుకులో
నా దిగులు తీరింది రెండుసార్లు రెండే రెండు సార్లు
ఒకటి మా అత్తగారు పోయినప్పుడూ
రెండు మా ఆయన పోయినప్పుడూ
పైపైకి ఎంతగా ఏడ్చినా
లోలోపల ఎంత హాయిగా నిట్టూర్చానో
తెల్లారగట్టే లేచి తలారా స్నానాలు తప్పినందుకూ
గింజుకుంటూ రాత్రి వొళ్ళప్పగించటాలు తప్పినందుకూ
తీరా నాకు స్వేచ్ఛ దొరికే నాటికి
మూడొంతుల నా జీవితం గడిచిపోయింది.
అటుచూడు
మన తెలకలప్పిగాడి గుడ్డెద్దు
ప్రతిరోజూ లేచి చచ్చేదాకా కాడిమోస్తూ తిరిగినట్టు
మేమూ అలాగే బతికేం

అమ్మడూ!
ఈ రోజు నువ్వొచ్చి
అమ్మమ్మా నీ జీవితాన్ని విప్పు అంటూ అడిగితే
ఇవి తప్ప చెప్పే అనుభవాలు ఏవీ లేవని
బతుకంతా వృథా అయిపోయిందని ఎలా చెప్పనే

కానీ
ఈ క్షణం నాకు ధైర్యంగా ఉంది
ఈ క్షణం నాకు తృప్తిగా ఉంది.
నిజంగా
ఈ క్షణం నాకు నిన్ను చూస్తుంటే ఎంతో స్వేచ్ఛగానూ ఉంది

తీరని
నాకలలు మీలో పండనీ
నా ఆశలన్నీ మీతో పెరగనీ
నోరు మూసుకుని బతికిన నాకు
జీవితం ఏదీ ఇవ్వలేదు
మీరు నాలా కానందుకు
నే వెయ్యని ప్రశ్నలెన్నో
మీ గొంతులో మోగుతున్నందుకు
నాకు ధైర్యంగా ఉంది! గర్వంగా ఉంది!!

ఇప్పుడిక నాకే బెంగా లేదు
ఈ వయసులో మీతో కలిసి నడవలేకపోయినా
స్వేచ్ఛగా
మీతో గొంతుకలుపుతాను
అమ్మాయిలూ! ముందుకు పదండి! ముందుకు పదండి!!

(–1993 జనవరిలో ప్రచురింపబడిన 'యశోధరా ఈవగపెందుకే!'
అనే కవితా సంపుటి నుండి)

వ్యాకరణము

సంధులు

సంధి అంటే కలయిక అని అర్థం. వ్యాకరణంలో సంధి అంటే రెండు పదాల కలయిక అని అర్థం. సంధిగత పదాల్లో కనీసం రెండు పదాలు ఉండాలి. అందులో మొదటి పదాన్ని పూర్వ పదమని, రెండవ పదాన్ని పరపదమని అంటారు.

సంధులు – పారిభాషిక పదాలు

1. నిత్యము : చెప్పిన వ్యాకరణ కార్యము తప్పక జరిగినచో దానిని నిత్యము అంటారు.
   ఉదా : రాముడు + అతడు = రాముడతడు.

2. నిషేధము : చెప్పిన వ్యాకరణ కార్యము జరుగకున్నచో అది నిషేధము అగును.
   ఉదా : వెల + ఆలు = వెలయాలు

3. వైకల్పికము
(లేక) విభాష : చెప్పిన వ్యాకరణం జరుగుట మరియు జరుగకుండుట ఉన్నచో అది వైకల్పికము. ఇందులో వ్యాకరణ కార్యము జరిగిన రూపము, జరుగని రూపము ఉండును.
   ఉదా : పుట్టిన + ఇల్లు – పుట్టినిల్లు – పుట్టినయిల్లు

4. బహుళము : చెప్పిన వ్యాకరణ కార్యము కొన్నిచోట్ల నిత్యంగా, కొన్నిచోట్ల నిషేధంగా, కొన్నిచోట్ల విభాషగా మరికొన్ని చోట్ల అన్యవిధంగా జరిగినచో అది బహుళము.

ఉదా : (నిత్యం) రామ + అయ్య = రామయ్య
(నిషేధం) దూత + ఇతడు = దూతయితడు
(వైకల్పికం) మేన + అల్లుడు = మేనల్లుడు, మేనయల్లుడు
(అన్యవిధము) ఒక + ఒక = ఒకానొక

5. లోపము : వ్యాకరణ కార్యమునసుసరించి ఒక అక్షరము లోపించినచో అది లోపము

ఉదా : భయము + పడు = భయపడు

6. ద్విత్వము లేక ద్విరుక్తము : ఒకే హల్లు రెండుసార్లు వచ్చినచో దాన్ని ద్విత్వము లేక ద్విరుక్తము అంటారు.

ఉదా : క్క, గ్గ, మ్మ, య్య, స్స.

7. సంయుక్తము : ఒక హల్లుకు మరొక హల్లు ఒత్తుగా ఉన్నచో అది సంయుక్తము. అనగా వేర్వేరు హల్లుల కలయిక సంయుక్తము.

ఉదా : విద్య (ద్య – సంయుక్తము) లక్ష్మి (క్ష్మి – సంయుక్తము)

8. ఆదేశము : ఒక అక్షరాన్ని తొలగించి దాని స్థానంలో మరొక అక్షరం వచ్చినచో దాన్ని ఆదేశం అంటారు.

ఉదా : కాయ + కూర = కాయగూరలు (గకారం ఆదేశం).

9. ఆగమము : ఒక అక్షరం ప్రక్క మిత్రునివలె వచ్చి మరొక అక్షరం చేరినచో అది ఆగమము అగును.

ఉదా : నీ+రూపము = నీదు రూపము (దు–ఆగమము)

10. ఏకాదేశము : రెండు అక్షరాలు లోపించి, ఆ రెండక్షరాల స్థానంలో ఒకే అక్షరం వచ్చినచో అది ఏకాదేశము.

ఉదా : కవి + ఇంద్రుడు = కవ్ + ఇ + ఇ + ంద్రుడు = కవీంద్రుడు (ఇ + ఇ స్థానంలో ఈ)

11. సంశ్లేషము : సంశ్లేషమనగా మీది హల్లుతో కూడి ఉండుట.

ఉదా : పూచెన్ + గలువలు = పూచెన్గలువలు.

12. ఆమ్రేడితము : ద్విరుక్తము యొక్క పరరూపము ఆమ్రేడితము. అనగా ఒకే పదాన్ని రెండుసార్లు పలికినచో అందు రెండవ పదం ఆమ్రేడితం

ఉదా : అక్కడ + అక్కడ (గీతగీసిన పదము ఆమ్రేడితము)

13. బిందువు– అనుస్వారము : దీనినే 'సున్న' అంటారు. ఇది పూర్ణబిందువు (నిండుసున్న), ఖండ బిందువు (అరసున్న) అని రెండు విధాలు.

ఉదా : పూర్ణ బిందువు : గంప, దండ
ఖండ బిందువు : అఁట, వెలఁది.

14. అచ్చులు : వర్ణమాలలోని 'అ' నుండి 'ఔ' వరకు ఉన్న 16 అక్షరములు అచ్చులు. వీనికే స్వరములు అనిపేరు. అవి– అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఒ, ఒ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ.

15. హల్లులు : వర్ణమాలలో 'క' నుండి 'హ' వరకు గల 37 అక్షరములు హల్లులు.

16. హ్రస్వములు : ఒక మాత్ర కాలములో ఉచ్చరించబడే అచ్చులు, ఆ అచ్చులతో కూడిన హల్లులు అనగా అ, ఇ, ఉ, ఋ, ఎ, ఒ అనే అచ్చులు. ఆ అచ్చులతో కూడిన హల్లులు హ్రస్వములు.

17. దీర్ఘములు : రెండు మాత్రల కాలములో ఉచ్చరింపబడే ఆ, ఈ, ఊ, ౠ, ఇ, ఏ, ఐ, ఓ, ఔ అనే అచ్చులు, ఆ అచ్చులతో కూడిన హల్లులు దీర్ఘములు అగును.

18. తత్సమములు : సంస్కృత, ప్రాకృత పదాలతో సమానమైన పదాలను తత్సమములు అందురు.

ఉదా : రాముడు, అగ్ని

19. తద్భవము : సంస్కృత ప్రాకృత పదముల నుండి పుట్టిన పదములను తద్భవములు అందురు.

ఉదా : ఆకసము, పయనము

20. దేశ్యములు : త్రిలింగ దేశములో వ్యవహారములో ఉన్న పదాలను దేశ్యములు అందురు.

ఉదా : ఊరు, పేరు, ఇల్లు, ముల్లు.

21. త్రికము : ఆ, ఈ, ఏ అను సర్వ నామములను త్రికము అందురు.

22. పరుషములు : కఠినముగా పలుకబడు హల్లులు పరుషములు. ఇవి ఐదు.

ఉదా : క, చ, ట, త, ప.

23. సరళములు : సరళములు అనగా తేలికగా పలుకబడు హల్లులు ఇవి ఐదు.

ఉదా : గ, జ, డ, ద, బ.

24. స్థిరములు : పరుష సరళములు కాక మిగిలిన 25 హల్లులు స్థిరములు.

25. వర్గయుక్కులు : ఐదు వర్గములలోని సరి సంఖ్యలో గల 10 అక్షరములు వర్గయుక్కులు. అవి

ఉదా : ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ.

సంస్కృత సంధులు

సంస్కృత పదములకు, సంస్కృత పదములకు మధ్య కలుగు సంధులను సంస్కృత సంధులు అందురు. సంస్కృత సంధులలో అచ్చులు, అచ్చులు కలిసి సంధి ఏర్పడినచో వాటిని "అచ్ సంధులు" అని, హల్లులు, హల్లులు కలిసి సంధి జరిగినచో వానిని "హల్సంధులు" అని అందురు.

పాఠ్యప్రణాళికలో సంస్కృత సంధులలో కేవలము నాలుగు అచ్ సంధులు మాత్రమే చేర్చబడినవి. అవి. 1. సవర్ణ దీర్ఘ సంధి, 2. గుణ సంధి, 3. వృద్ధి సంధి, 4. యణాదేశ సంధి.

1. సవర్ణదీర్ఘ సంధి : సవర్ణమనగా ఒకే అక్షరమని అర్థము. అ, ఇ, ఉ, ఋలకు సవర్ణములు పరమైనచో వాని దీర్ఘములు ఏకాదేశమగును.

ఉదా : దేవ + ఆలయము = దేవాలయము (అ + ఆ = ఆ)
కవి + ఇంద్రుడు = కవీంద్రుడు (ఇ + ఇ = ఈ)
గురు + ఉపదేశము = గురూపదేశము (ఉ + ఉ = ఊ)
మాతృ+ఋణము = మాతౄణము (ఋ+ఋ = ౠ)

2. గుణసంధి : అకారమునకు ఇ, ఉ, ఋలు పరములైనచో క్రమముగా ఏ, ఓ, అర్లు ఏకాదేశమగును.
అ + ఇ = ఏ
అ + ఉ = ఓ
అ + ఋ = అర్

ఉదా : రాజ + ఇంద్రుడు = రాజేంద్రుడు
మానవ + ఉత్తముడు = మానవోత్తముడు
దేవ + ఋషి = దేవర్షి

3. వృద్ధిసంధి : అకారమునకు ఏ, ఐలు పరములైనపుడు ఐకారము, ఓ, ఔలు పరములగునపుడు ఔకారము ఏకాదేశమగును.
అ + ఏ – ఐ = ఐ
అ + ఓ – ఔ = ఐ

ఉదా
ఏక + ఏక = ఏకైక
దివ్య + ఓషధి = దివ్యౌషధి
దేశ + ఔన్నత్యము = దేశౌన్నత్యము

4. యణాదేశసంధి : ఇ, ఉ, ఋ అను అక్షరములకు అసమానమైన అచ్చు పరమైనచో క్రమముగా య్, వ్, ర్‌లు ఆదేశమగును.

ఉదా : అతి + అంతము = అత్యంతము (ఇ + అ = య్)
అణు + అస్త్రము = అణ్వస్త్రము (ఉ + అ = వ్)
పితృ + ఆజ్ఞ = పిత్రాజ్ఞ (ఋ + అ = ర్)

తెలుగు సంధులు

సంస్కృతములోని సంధికి, తెలుగులోని సంధికి కొంచెము భేదమున్నది. తెలుగులోని సంధికి సూత్రము ఇది.

సూత్రము : పూర్వపరస్వరంబులకు పరస్వరంబు ఏకాదేశంబగుట సంధియనంబడు. తెలుగులో పూర్వపదము చివర, పరపదము మొదట అచ్చు ఉండాలి. ఆ రెండు అచ్చులకు బదులుగా పరపదము మొదట ఉన్న అచ్చు ఏకాదేశముగా వచ్చినచో అది సంధి.

ఉదా : రాముడు + అతడు = రాముడ్ + ఉ + అ + తడు
రాముడ్ + అ + తడు = రాముడతడు

5.గసడదవాదేశ సంధి : సూత్రం-1. ప్రథమమీది పరుషములకు గ-స-డ-ద-వలు బహుళముగానగు.

ఉదా : వాడు + కొట్టె = వాడుగొట్టె, వాడుకొట్టె
అపుడు + చనియె = అపుడు సనియె, అపుడు చనియె
వారు + పోరు = వారు వోరు, వారు పోరు

సూత్రం-2. ద్వంద్వంబున పదంబుపై పరుషములకు గ-స-డ-ద-వ-లు అగు.

ఉదా : కూర + కాయ = కూరగాయలు
తల్లి + తండ్రి = తల్లిదండ్రులు
ఊరు + పల్లె = ఊరువల్లెలు.

6.రుగాగమ సంధి : 1. కర్మధారయమునందు పేదాది శబ్దములకు ఆలు శబ్దము పరంబగునపుడు రుగాగమంబగు.
(పేద, బీద, జవ, కొమ, బాలింత, మనుమ, ముద్ద, గొడ్డు మొదలైనవి పేదాదులు)

ఉదా : పేద + ఆలు - పేద + రు + ఆలు = పేదరాలు
బీద + ఆలు-బీద + రు + ఆలు = బీదరాలు
మనుమ+ఆలు-మనుమ+రు +ఆలు = మనుమరాలు

సూత్రం- 2. కర్మధారయమునందు తత్సమ శబ్దములకు ఆలు శబ్దము పరంబగునపుడు అత్వంబునకు ఉత్వంబును రుగాగమంబునగు.

ఉదా : ధీర + ఆలు - ధీరు + రు + ఆలు = ధీరురాలు
గుణవంత + ఆలు - గుణవంతు + రు + ఆలు = గుణవంతురాలు.

7.ద్విరుక్తటకార సంధి: కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దంబుల ఱ-డలకు అచ్చు పరంబగునపుడు ద్విరుక్తటకారంబగు.
వివరణ : ద్విరుక్తటకారమనగా ట్టి. కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దములలోని ఱ, డలకు అచ్చుపరంగా వస్తే ఱ, డలకు బదులుగా ట్ట్ ఆదేశంగా వస్తుంది.

ఉదా : కుఱు + ఉసురు = కుట్టు + ఉసురు = కుట్టుసురు
చిఱు + ఎలుక = చిట్టు + ఎలుక = చిట్టెలుక
కడు + ఎదురు = కట్టు + ఎదురు = కట్టెదురు
నడు + ఇల్లు = నట్టు + ఇల్లు = నట్టిల్లు
నిడు + ఊర్పు = నిట్టు + ఊర్పు = నిట్టూర్పు.